ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం
fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

22-2-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 22 పేజీలు: 16 వెల: 8.00

సుంకాలను 15%కి పెంచిన ట్రంప్ 2లో

పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిలు 5లో

# వారిని రోడ్డుపై నిలబెడతాం

## కల్తీ నెయ్యి నిందితులపై కఠిన చర్యలు తప్పవు

## అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్‌పై నిందలు

## ప్రజలు రాష్ట్రాన్ని కాపాడుకోవాలి


## వినుకొండ స్వర్ణాంధ్ర సభలో సిఎం చంద్రబాబు



శనివారం వినుకొండ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సభలో ప్రమాణం చేయిస్తున్న సిఎం చంద్రబాబు

**గుంటూరు,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ సంస్థపై వైసీపీ నిందలు వేస్తోందని మండిపడ్డారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో నిందితుల్ని నడి రోడ్డుపై నిలబెడతామని ఆయన హెచ్చరించారు. 2024లో అధికారంలోకి వచ్చాక ప్రక్షాళన ప్రారంభించామని అన్నారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు పంపిస్తే కల్తీ జరిగినట్లు నివేదిక అందించిందని.. అది అసలు నెయ్యి కాదని తేలిందని స్పష్టం చేశారు. రసాయనాలతో నెయ్యి తయారు చేసి ప్రసాదంలో వినియోగించినట్టు ప్రత్యేక దర్యాప్తు బృందం సెట్ తన నివేదికలో కూడా పేర్కొందని స్పష్టం చేశారు. గత పాలకులు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అత్యంత నాసిరకంగా తయారు చేయించారని..2024 కంటే ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన వారంతా ఈ అంశాన్ని గుర్తించారని అన్నారు. శ్రీవారి ప్రసాద పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని అలాంటి ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని వ్యాఖ్యానించారు. వారు కొనుగోలు చేసిన నెయ్యిని పరీక్షి స్తే జంతువుల కొవ్వు కలిసినట్టు ల్యాబ్ నివేదిక వచ్చిందన్నారు. దీనిపై సెట్ ఏర్పాటు చేస్తే సరఫరా చేసింది నెయ్యే కాదని తేలిందన్నారు. ఆ తప్పును బయటపెడుతుంటే దానిని ఇత రులపై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. వివేకా హత్య ఘటనలో నాటకాల రాయుడు రోజుకో వేషం వేశాడని ఆక్షేపించారు. చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేలా నాటకాలు రక్తి కట్టించారన్నారు.

**తప్పించుకోవడానికి హెరిటేజ్‌పై నిందలు:** గత పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని, అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్ పై నిందారోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. కల్తీ నెయ్యితో ప్రసాదాన్ని కల్తీ చేసిన వ్యక్తులు ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చిందని.. నిందితుల్ని చట్టం ముందు నిలబెడతామని సీఎం స్పష్టం చేశారు. మసీదు, చర్చి, దేవాలయం ఏదైనా వాటి పవిత్రత కాపాడాలని ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన చేపట్టామని అన్నారు. శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి ఫొటోలను చెప్పులతో తీసుకెళ్లారని, సభలో >>2


శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన బ్రెజిల్ అధ్యక్షుడు డిసిల్వా

## భారత్, బ్రెజిల్ మధ్య

# వ్యూహాత్మక భాగస్వామ్యం

## 20 బిలియన్ డాలర్ల వాణిజ్యం లక్ష్యం

### బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వాతో ప్రధాని మోడీ చర్చలు

### గ్లోబల్‌సౌత్ బలోపేతం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** భారతదేశం-బ్రెజిల్ సంబంధాలలో కొత్త అధ్యాయం మొదలైంది. భారత్ -బ్రెజిల్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం కుదిరింది. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు కొత్త ఊపునిచ్చే కీలక అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా >>2



# మార్చి నెలాఖరుకు అన్ని పంచాయతీల్లో 100% చెత్త సేకరణ

### జపాన్ తరహాలో అలవాట్లు మార్చుకోవాలి

**వినుకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతామని... ప్రతి ఒక్కరికి ఆనందం పంచేలా కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలకు ఆదాయం పెంచే మార్గాన్ని నేర్పించి వారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

**పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషన్ వేరు:** వినుకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషనే వేరుగా ఉంటుంది. ఇటీవల కోటప్పకొండలో శివరాత్రి ఉత్సాహంగా జరిగింది. భక్తులతో దద్దరిల్లింది. కోటప్పకొండ తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి ప్రభలు అంటే కోటప్పకొండ ప్రభలే గుర్తుకు వస్తాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా బాగా జరుగుతున్నాయి. నేను గతంలో ముఖ్యమంత్రిగా పచ్చదనం-పరిశుభ్రత,నీరు-మీరు, ఆకస్మిక తనిఖీలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాను. స్వచ్ఛాంధ్ర అంటే రోడ్లు ఊడ్చే కార్యక్రమం కాదు. స్వచ్ఛత మన జీవన విధానంలో భాగం కావాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. **పరిసరాల శుభ్రత.. మన బాధ్యత:** 'రాష్ట్రంలోని ప్రతి మండలానికో స్వచ్ఛ రథం >>2

## విమాన ప్రయాణికుల భద్రతకు

# ఎఐ కమాండ్ కంట్రోల్ సెంటర్

### విమానరంగ విస్తృతికి అత్యాధునిక సేవలు

### తిరుమలలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**తిరుమల,పిబ్రవరి21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరువ ులలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకునేందుకు అమలు చేస్తున్న ఎఐ అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు బావుందని కేంద్రవిమాన యానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభినందించారు. ఇదే విధానం త్వరలోనే దేశ వ్యాప్తంగా సివిల్ ఏవియేషన్ రంగం లోనూ ఎఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ విధానం వద్ద విమా నరంగం సేవలు మరింత విస్తృతం చేయడమతో బాటు ప్రయాణీకుల భద్రత, విమానసేవలు మెరుగుపడుతాయన్నారు. దేశంలో రోజురోజుకూ ఏవియేషన్ సేవలు పెరుగుతున్నాయని, అందుకు తగ్గట్లు భద్రత కూడా ప్రధానమని కేంద్రమంత్రి తెలిపారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా 2025కి 165కి పెరిగాయని రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. రాబోయే 20 సంవత్సరాల్లో ఏటా పదిశాతం వృద్ధి చెంది ఈ రంగం మరింత ఊపం దుకుంటుందని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. మారుతున్న కాలానికి తోడు పెరుగుతున్న భక్తుల రద్దీని గమనిస్తూ టిటిడి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఎఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుచేసుకోవడం అద్భుతమన్నారు. త్వరలోనే ఈ సాంకేతికత మోడల్‌పై పూర్తి అధ్యయనంచేసి సివిల్ ఏవియేషన్ రంగంలో కూడా ఇటువంటి అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో సివిల్ ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో టిటిడిలో మరింత సాంకే తికత అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, త్వరితగతిన >>2



## లిక్కర్ స్కాం కేసు

# వాసుదేవరెడ్డి అరెస్టు

### గుంటూరు జైలుకు తరలింపు

**విజయవాడ, ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. అక్టోబర్ 2019 నుంచి మార్చి 2024 మధ్య కాలంలో జరిగిన సుమారు రూ. 3,570.87 కోట్ల లిక్కర్ స్కామ్‌లో ప్రధాన కుట్రదారుల్లో ఒకరైన ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డిని (ఏ2) దర్యాప్తు అధికారులు అరెస్టు చేశారు. వాసు దేవ రెడ్డికి గతంలోనే ముందస్తు బెయిల్ పిటిషన్ ఇచ్చేందుకు ఏసీబీ కోర్టు నిరాకరించిన వేళ సిట్ అధికారులు ఆయన్ను అరెస్టు >>2

# కర్నూలు కాంగ్రెస్ కార్యాలయంపై దాడి

### ఫ్లెక్సీలు చించివేత

### రాహుల్‌కి వ్యతిరేకంగా నినాదాలు, హెచ్చరికలు



కర్నూలు కాంగ్రెస్ కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తల నిరసన

**కర్నూలు,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పై భారతీయ జనతా పార్టీ యువమోర్చా శ్రేణులు దాడి చేశారు. కేవలం నిరసన రీతిలో కోడిగుడ్లు, టమోటాలు విసిరారు. కార్యాలయ గేటును కొద్దిగా ధ్వంసం చేశారు. అదేవిధంగా పిసిసి చీఫ్ షర్మిల ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలను కూడా చెంచివేశారు. దీంతో సుమారు రెండు గంటల పాటు హైడ్రామా నడిచింది.

తాజాగా ఢిల్లీలో ఏఐ సమ్మిట్‌లో చోటు చేసుకున్న బిజెపి వర్సెస్ కాంగ్రెస్ నిరసనల పరిణామాలు కర్నూలు జిల్లాల్లో ప్రభావం చూపించాయి. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన నిరసన పైన బీజేపీ సహా పలు పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు చొక్కాలు లేకుండా సదస్సు జరుగుతున్న ప్రాంతంలో చేసిన నిరసన ఆ తరువాత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల వ్యవహారం కలకంగా మారింది. ఈ అంశం పైన బీజేపీ నేతలు సీరియస్‌గా స్పందించారు. యూత్ కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలు ఉద్రిక్తతకు దారి తీసాయి. దీంతో బీజేపీ యువమోర్చా శ్రేణులు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాలపైదాడులకు దిగాయి. కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కోడిగుడ్లు, టమోటాలతో కాంగ్రెస్ పార్టీ ఆఫీసుపై రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, అనుచరులు దాడిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసుగేటు ధ్వంసం చేసి ఫ్లెక్సీల >>2




మార్కెట్ రాబడులతో లైఫ్ కవర్ బెనిఫిట్స్‌ని పొందండి

నాన్-పార్, లింక్డ్, లైఫ్, ఇండివిజువల్, సేవింగ్స్ ప్లాన్
- ₹2,500/- అతితక్కువ నెలవారీ ప్రీమియంతో ప్రారంభించండి
- రెండు ఫండ్స్ నుంచి ఎంచుకోవచ్చు: నిఫ్టీ 50 (ఫ్లెక్సీ స్మార్ట్ గ్రోత్ ఫండ్) లేదా నిఫ్టీ 100 (ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్) యొక్క ఎంపికచేసిన స్టాక్స్‌లో 100% వరకు పెట్టుబడిపెట్టడం జరుగుతుంది
- గ్యారంటీడ్ అడిషన్‌లతో*

*నియమ నిబంధనలు వర్తిస్తాయి

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/P/2024-25/22/TEL

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి | మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టడం. మొత్తాలను రిఫండ్ చేయడం లాంటి పనులు వేటినీ చేయరు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.

మారుతుండే లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌లు సంప్రదాయ బీమా ప్రోడక్ట్‌ల కంటే భిన్నంగా ఉంటాయి మరియు నష్టాంశాలకు లోబడి ఉంటాయి.
లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో చెల్లించిన ప్రీమియం కింద అందించబడే యాన్యుటి, క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌తో ముడిపడివున్న పెట్టుబడి రిస్కులకు లోబడి ఉంటుంది. ఫండ్ పనితీరు మరియు క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌ని ప్రభావితం చేస్తున్న అంశాలపై ఆధారపడి యూనిట్ల ఎన్ఎవిలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు మరియు ఇన్‌ష్యూర్డ్ (అతను/ఆమె) తన నిర్ణయాలకు తానే బాధ్యత వహించవలసి ఉంటుంది.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది జీవిత బీమా కంపెనీ పేరు మాత్రమే మరియు ఇండెక్స్ ప్లస్ అనేది లింక్డ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్టు పేరు మాత్రమే మరియు కాంట్రాక్టు నాణ్యతను, దాని వృద్ధి అవకాశాలను లేదా రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.
ఈ కాంట్రాక్టు కింద అందించబడుతున్నవివిధ ఫండ్‌లు ఆయా ఫండ్‌ల పేర్లు మాత్రమే మరియు ఈ ప్లాన్‌ల నాణ్యతను, వాటి వృద్ధి అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.

22-2Pg2exHNWMJQE.qxd:22-2Pg2exHNWMJQE.qxd 1/1/02 6:06 AM Page 1



# భారత్, బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

>> డసిల్వా మధ్య ద్వైపాక్షి క చర్చలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో ప్రధాని మోడీ శనివారం ఢిల్లీలో హైదరాబాద్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఇరువురి నేతల మధ్య కీలక ద్వైపాక్షి క చర్చలు జరిగాయి. భవిష్యత్ కోసం డిజిటల్ పార్ట్‌నర్‌షిప్, రేర్‌ఎర్త్ అండ్ క్రిటికల్ మినరల్స్, స్టీల్ సరఫరా గొలుసులో మైనింగ్ రంగాల్లో పరస్పర సహ కారా నికి సంబంధించి మూడు ఒప్పందాలపై వారిద్దరు సంతకాలు చేశారు. అనం తరం ఇరువురు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధ్యక్షుడు లూలా, ఆయన ప్రతినిధి బృందాన్ని భారతదేశానికి స్వాగతిస్తూ, ప్రధానమంత్రి మోడీ మాట్లాడుతూ, "అధ్యక్షులు లూలా, ఆయన బృందాన్ని భారతదేశానికి స్వాగతించడానికి సంతోషిస్తున్నా. భారత్- బ్రెజిల్ సంబంధాలు చాలా కాలంగా ఆయన దార్శనికత, స్ఫూర్తిదాయక నాయ కత్వం ద్వారా ప్రయోజనం పొందాయి" అని అన్నారు. గత కొన్ని సంవ త్సరాలుగా ఇద్దరు నాయకులు అనేకసార్లు సమావేశమయ్యారు. ప్రతిసారీ బ్రెజిల్ అధ్యక్షులు లూలాకు భారతదేశం పట్ల ఉన్న లోతైన స్నేహం, నమ్మకం స్పష్టంగా అనుభూతి చెందిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అధ్యక్షులు లూలా పర్యటన చారిత్రాత్మక ఎఐ ఇంపాక్ట్ సమ్మి ట్‌కు శక్తినిచ్చింది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని ప్రధాని మోడీ అన్నారు. లాటిన్ అమెరికాలో భారతదేశానికి బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని ప్రధాన మంత్రి మోడీ పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ద్వైపాక్షి క వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు మించి తీసుకెళ్లడానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి. "మా వాణిజ్యం కేవలం ఒక సంఖ్య కాదు, ఇది పరస్పర విశ్వాసానికి ప్రతిబింబం. అధ్యక్షులు లూలాతో పాటు వచ్చిన పెద్ద వ్యాపార ప్రతినిధి బృందం ఈ నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది" అని ప్రధాని మోడీ అన్నారు. అంతర్జాతీయ వేదికపై భారత్, బ్రెజిల్ దేశాలు కలిసి పనిచేస్తే 'గ్లోబల్ సౌత్' స్వరం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలలో సహకారం భారత్- బ్రెజిల్‌లకు మాత్రమే కాకుండా, మొత్తం దక్షి ణాది ప్రపంచానికి ముఖ్య మైనదని ప్రధానమంత్రి మోడీ అన్నారు. ఎఐ, డిజిటల్ టెక్నాలజీ, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో భాగస్వామ్యాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కొత్త దిశానిర్దేశంచేయగలవని ఆయన అన్నారు. అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రెండు దేశాలు కలిసి పోరాడుతాయని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

**ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు ప్రాతినిధ్యం కల్పించాలి: బ్రెజిల్ అధ్యక్షుడు**

ఐక్యరాజ్యసమితిలో, ముఖ్యంగా యుఎన్ భద్రతా మండలి (యుఎన్ ఎస్‌సి)లో తక్షణ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వా పిలుపుని చ్చారు, భారత్, బ్రెజిల్ రెండింటినీ శాశ్వత భద్రతా మండలి సభ్యులుగా అవకాశం కల్పిం చాలని కోరారు. "20 సంవత్సరాలకు పైగా, బ్రెజిల్, భారతదేశం, జపాన్, జర్మనీలు బి4 అనే సమూహాన్ని ఏర్పాటు చేశాయి, ఇక్కడ తాము యుఎన్ భద్రతా మండలి పెరుగుదలను సమర్థిస్తున్నాము, ఇది ఇప్పటివరకు జరగలేదు, కానీ యుఎన్‌కు మరింత ప్రాతినిధ్యం అవసరం కాబట్టి ఖచ్చి తంగా త్వరలో జరుగుతుంది. నేడు ప్రపం చవ్యాప్తంగా మనం చూస్తున్న సంఘర్షణలలో జోక్యం చేసుకోవడానికి యుఎన్‌కు శక్తి, బలం ఉండాలి. దీన్ని చేయని సంస్థ మనుగడ సాగించదు" అని బ్రెజిల్ అధ్యక్షుడు పేర్కొన్నారు. "కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా మరిన్ని దేశాలతోపాటు బ్రెజిల్, భార తదేశం శాశ్వత భద్రతా మండలిలో సభ్యులుగా ఉండటంతో యుఎన్ మరింత ప్రాతినిధ్యం వహించడానికి తాము పోరాడుతూనే ఉంటాము, శాశ్వత, శాశ్వతం కాని సభ్యుల వర్గాలను పెంచడం అనేది అనేక సవాళ్ల మధ్య ప్రపంచ పాలనకు చట్టబద్ధత, సామర్థ్యాన్ని అందించడానికి ఒక ముఖ్యమైన షరతు" అని ఆయన జోడించారు.



శనివారం న్యూఢిల్లీలో బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వాతో రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# 'సూపర్ సిక్స్' సూపర్ హిట్

## వినుకొండలో స్వచ్ఛరథాలను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**వినుకొండ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల హామీని రాష్ట్రంలో అమలు చేసి సూపర్ హిట్ చేసి చూపించామని సీఎం చంద్రబాబునాయుడు అన్నా రు. శనివారం పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్ర బాబు పాల్గొన్నారు. స్థానిక నర్స రావుపేట రోడ్డులోని ఎన్ఎస్‌పి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. అనంతరం ప్రజా వేదికపై నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసం గించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన గాలి,నీరు,ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్టే వీధు లను,రోడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రజలందరిపై ఉం దన్నారు. గత పాలకులు రాష్ట్రంలో విధ్వంసాన్ని సృష్టించారని ఆంధ్ర ప్రదేశ్‌పై ఉన్న నమ్మకాన్ని పోగొట్టారన్నారు. ప్రభుత్వ ఆస్తులు,కార్యాల యాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు చేశారని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీ పునర్నిర్మాణం మొదలు పెట్టా మన్నారు.పేద ప్రజల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో పెను మార్పులు తెచ్చేందుకు సిద్దంగా ఉందన్నారు. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నా మన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్ల లున్నా అందరికీ ఆర్థిక సాయం అందించామని చెప్పారు. స్త్రీశక్తి పథకం ద్వా రా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు ఇస్తున్నా మన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తు న్నామని చెప్పారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చామన్నారు. అన్ని నియోజ కవర్గాల్లోనూ అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు.



శనివారం వినుకొండలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

# వాసుదేవరెడ్డి అరెస్టు

>> చేశారు. విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా ఈ నెల 27 వరకు రిమాండ్ విధించింది. మద్యం కేసులో వాసుదేవరెడ్డితోపాటు ఎక్సైజ్ శాఖ మాజీ ప్రత్యేకాధికారి దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ది కీలక పాత్రని, వారి కేంద్రంగానే కుంభకోణం జరిగిందని విజయవాడ ఏసీబీ కోర్టు గతంలో స్పష్టం చేసింది. మొత్తం కుంభకోణం శరీరం అయితే వారిద్దరూ తలలాంటి వారిని తెలిపింది. తల తీసేస్తే, శరీరం కుప్పకూలుతుందని వాసుదేవరెడ్డికి బెయిల్ పిటిషన్ తిరస్కరణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ముడుపులిచ్చిన కంపెనీలకే మద్యం ఆర్డర్లు కట్టబెట్టడంలో వాసుదేవరెడ్డి కీలక పాత్ర పోషించారు. గతంలోనే ఆయన ఇల్లు, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు చేశారు. ఎప్పుడైనా అరెస్టు చేస్తారనే అనుమానంతో వాసుదేవరెడ్డి బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి, విజయవాడలోని ఏసీబీ కోర్టుతోపాటు హైకోర్టు కూడా వాసుదేవరెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించాయి. జగన్ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపుల సొమ్ము వసూలు చేసి భారీ కుంభకోణానికి తెరలేపిన సంగతి తెలిసిందే. అందుకు వైఎస్సార్సీపీ ముఠా అనేక మార్గాలు అనుసరించినట్లు గతంలో ఈడీ గుర్తించింది. ఏపీఎస్‌బీసీఎల్ నుంచి డిస్టిలరీల ఖాతాల్లోకి సొమ్ము జమకాగానే ఆయా సంస్థల యజమానులు అందులో 12శాతాన్ని నగదు రూపంలోకి మార్చి వైఎస్సార్సీపీ ముఠాకు అందజేసే వారు. దీని కోసం డిస్టిలరీల యజమానులు బంగారు దుకాణాలు, డొల్ల కంపెనీలు, ప్యాకేజింగ్ సంస్థల ఖాతాల్లోకి నిధులు మళ్లించి వైట్ నుంచి బ్లాక్‌లోకి మార్చినట్లుగా ఈడీ గుర్తించింది. అప్పట్లో ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డికి పూర్తిస్థాయిలో సహకరించారని సిట్ ఆరోపిస్తోంది. వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేసి విజయవాడ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా.. ఫిబ్రవరి 27 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ క్రమంలో అతడిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.వాసుదేవరెడ్డి రిమాండ్ రిపోర్టులో.. సిట్ పలు కీలక విషయాలను ప్రస్తావించింది. ఈ కేసులో వాసుదేవ రెడ్డిదే కీలకపాత్ర అని నిర్ధారించింది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## రాగల 48 గంటల్లో రాయలసీమ జిల్లాల్లో వానలు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.దీని ప్రభావంతో రాగల 48గంటల పాటు రాయలసీమ జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉంది.హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంపై విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే 48 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆతర్వాత పశ్చిమవాయువ్య దిశగా కదిలే అవ కాశం ఉందందని పేర్కొంది. దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములతో కూడిన వర్షం పడే టప్పుడు ప్రజలు చెట్ల క్రింద ఉండరాదని, అప్ర మత్తంగా ఉండాలని సూచించింది.

# కర్నూలు కాంగ్రెస్ కార్యాలయంపై దాడి

>> ను చింపేశారు. దాడుల నేపథ్యంలో కాం గ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద భారీగా పోలీసులు మో హరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకుడు అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి తీవ్ర స్థాయిలో దుయపట్టారు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే క్రమంలో తమ పార్టీ ఉండగా దాన్ని అడ్డుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ఇది చాలా దు ర్మార్గపు చర్య అన్నారు. దేశ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అదే క్రమంలో ఢిల్లీలో ఏఐ సమ్మిట్ లో యూత్ కాం గ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలి యజేయడం ఏమాత్రం సహించరానిది అన్నారు. ఇది ప్రపంచ దేశాల ముందు భారత్ పరువు తీయడమేనని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే తమ సహించమని దాడులు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఈ దాడి పూర్తిగా నీతిమాలిన చర్య అన్నారు. తమ కార్యాలయం పై దాడి చేయ డమే కాక తమ నేత రాహుల్ గాంధీని పరుష పదజాలంతో విమర్శించడం కేవలం బిజెపి గుండెలకే చెల్లిందన్నారు. ఇప్పటివరకు ఒక పార్టీ కార్యాలయం పై మరో పార్టీ దాడి చేసుకున్న దాఖలాలు కర్నూలు జిల్లా చరిత్రలో లేవన్నారు. అలాంటిది నీతిమాలిన రాజకీయాలు చేస్తూ తనపై దాడి చేశారన్నారు. ఇప్పటికైనా వారు బుద్ధి తెచ్చుకొని సరైన రాజకీయాలు చేయాలని దేశ అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈ దాడుల పైన పీసీసీ చీఫ్ షర్మిల స్పం దించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ యువమోర్చా దాడిని ఏఐసిసి సభ్యుడు లక్ష్మీ నరసింహ యాదవ్ తీవ్రంగా ఖండిం చారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపట్టా లని,కార్యాలయాలపై దాడులు సరికావని ఆయన అన్నారు. తన ఫోటోను ఉపయోగించి రాహుల్ గాంధీ ధర్నాతో సంబంధం ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాకో ర్టులో బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నానని షర్మిల పేర్కొన్నారు.

# వారిని రోడ్డుపై నిలబెడతాం



శనివారం వినుకొండ ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు



దివ్యాంగురాలితో సిఎం చంద్రబాబు

>> రాజకీయం చేసి అనంతరం వేంకటేశ్వరస్వామి ఫొటోలను అక్కడే పడేశారని వ్యాఖ్యానించారు. వారికెందుకు ఇంత అహంకారం అని సీఎం ప్రశ్నించారు. **వైసీపీ వారివి చెత్త రాజకీయాలు:** రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం ఆరోపించారు. పరామర్శలకు అని వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారని అన్నారు. బూతులు తిట్టిన వాళ్లను.. రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు కారు కింద పడిన వారిని మాత్రం పరామర్శించరని సీఎం విమర్శించారు. వైసీపీ నేతల బూతు వ్యాఖ్యలపైనా సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. గతంలో అసెంబ్లీలో తన సతీమణిపై దుర్భాషలాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని...అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా ఆ పార్టీ బూతులు మాట్లాడటం మానలేదని అన్నారు. వారితో తిట్టించు కోవడానికే రాజకీయం చేస్తున్నామా? అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆబోతుల మాదిరిగా తయారై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని.. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలూ కలిసి రావాలని సీఎం వ్యాఖ్యానించారు. చెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లో వచ్చినప్పుడే రాజకీయాల ప్రక్షాళన జరుగు తుందన్నారు. ఎన్నికల ముందు ఉన్నపళంగా అరెస్టు చేస్తున్నట్టు చెప్పి తనను జైల్లో వేశారని అక్కడి నుంచి బయటకు రారని తనకు చాలా మంది చెప్పారని అన్నారు. అయినా కేవలం ప్రజల కోసం రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నానని సీఎం వ్యాఖ్యానించారు. గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయి మయం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మత్తు సేవించి ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కఠినంగా శిక్షి స్తుందనే భయంతో మదనపల్లి అత్యాచార కేసులో మృగాడు ప్రాణాలు తీసుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకే తన తొలి ప్రాధాన్యమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు.

# ఎఐ కమాండ్ కంట్రోల్ సెంటర్

>> స్వామివారి దర్శనం కల్పించడం వంటివి అద్భుతమని ఆయన కితాబిచ్చారు. టిటిడి కల్పిస్తున్న అత్యుత్తమ సౌకర్యాలు, సేవలపై, నాణ్యతపై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. శనివారం ఉదయం మాజీ ఎంపి గల్లా జయదేవ్,ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాంతో కలసి రామ్మోహన్ నాయుడు శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అ ర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తం భానికి నమస్కరించిన కేంద్రమంత్రి ఆలయం లోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ: హోంమంత్రి అనిత



సౌత్ జోన్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న అనిత

**విజయవాడ,ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్డీఏ కూటమి క్రీడలకు పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ప్రజల రాజధాని, దానిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. జాతీయ పోలీసు క్రీడలకు రాజధాని అమరావతి రెండవసారి వేదికయ్యింది. గత సంవత్సరం అక్టోబరు మాసంలో 2వ అఖిల భారత వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ఇప్పుడు మరోసారి అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టి20 క్రికెట్ పోటీలకు వేదికయ్యింది. 2వ అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ 2025- 26 పోటీలు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ 6వ బెటాలియన్ గ్రౌండ్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. అఖిల భారత పోలీస్ క్రీడా నియంత్రణ మండలి (న్యూఢిల్లీ) ఆధర్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టీ20 క్రికెట్ పోటీలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత, విశిష్ట అతిథిగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. 6 రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు కేరళ, కర్ణాటక, మరియు చత్తీస్ గఢ్) రెండు కేంద్రపాలిత ప్రాంతాలు (పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్) మరియు 2 కేంద్ర సాయుధ బలగాలకు చెందిన 10 టీంలు ఈ టీ20 క్రికెట్ టోర్నమెంటులో పాల్గొంటున్నాయి. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

# మార్చి నెలాఖరుకు అన్ని పంచాయతీల్లో 100 % చెత్త సేకరణ

>>ఏర్పాటు చేస్తున్నాం. వారానికోసారి రథాలు గ్రామానికి వస్తాయి. ఇళ్లలో పనికి రాని వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసర వస్తువులు ఇస్తారు. అన్నింటికంటే మనకు ముఖ్యమైనది ఆరోగ్యం. ఆరోగ్యం బాగుండాలంటే మంచి పరిసరాలు, శుభ్రమైన కార్యాలయాలు, గ్రామాలు ఉండాలి. నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రంలో 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. వర్షాలకు ఆ చెత్త భూమిలో ఇంకి తద్వారా భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి వచ్చింది. నాటికి 97 శాతం మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నారు. వచ్చే నెల కల్లా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 100 శాతం ఇంటింటికీ చెత్త సేకరిస్తాం. రాష్ట్రంలో 4,14,004 కుటుంబాలు హోం కంపోస్టింగ్ చేస్తున్నారు. 4,19,288 టెర్రస్‌గార్డెన్లు ఉన్నాయి. రాజమండ్రి, కర్నూలు, కడప, నెల్లూ రులో రూ.1,254 కోట్లతో పిపిపి విధానంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటను మార్చి 15కల్లా వినియోగంలోకి తీసుకువస్తాం"అని సీఎం చంద్రబాబు తెలిపారు. **ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి:**"రాష్ట్రంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధించాం. ప్లాస్టిక్ వల్ల ప్రజలు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసి చెత్త నుంచి సంపద సృష్టించటం, విద్యుత్ ఉత్పత్తి లాంటివి చేస్తున్నాం. చెత్త సేకరణ కోసం ట్రై సైకిళ్లు, ఈఆటోలు, వివిధ యంత్రాలను వినియోగిస్తున్నాం.

విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రి సహా మరో 5 ప్లాంట్లు త్వరలోనే ఏర్పాటు చేసి చెత్త నుంచి విద్యుత్ తయారు చేసేందుకు చర్యలు చేపడతాం. చెత్త, వ్యర్థాల నిర్వహణలో మన ఆలోచనా తీరు మారాలి. మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి సంక్రమిత వ్యాధులు తడి వ్యర్థాల కారణంగానే వస్తున్నాయి. జపాన్‌లో రోడ్లపై చిన్న కాగితం ముక్క కూడా కనిపించదు. అక్కడి పౌరుల తరహాలో మనమూ కొన్ని అలవాట్లను మార్చుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు.

# సుంకాలను 15%కి పెంచిన ట్రంప్

## అమెరికా సుప్రీం తీర్పును లెక్కచేయనన్న అధ్యక్షుడు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు చెల్లవని సాక్షాత్తూ అమెరికా సర్వోన్నత న్యాయస్థానంఆదేశించినా ట్రంప్ మాత్రం అప్పటికప్పుడు పెంచిన పది శాతం సుంకాలను హటాత్తుగా 15శాతానికి పెంచారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు వెలువడిన ఒక్కరోజులోనే ట్రంప్ మరో కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వును తెచ్చి సుంకాలను పదిశాతా నికిపెంచామన్నారు. 150 రోజులు అంటే ఐదునెలలపాటు ఈ సుంకాలు అమలులో ఉంటాయని, తక్షణమే అమలుకు వస్తాయనికూడా ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లోప్రకటించారు. వీటిపై చర్చ కొనసాగుతున్న తరుణంలోనే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలపైనా 15శాతానికి సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ మరోప్రకటన చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సోషల్‌మీడియా ట్రూత్ వేదికగా ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు కూడా చేసారు. ముందురోజు విడుదలయిన టార్రిఫ్ వ్యతిరేక ఉత్తర్వులను పూర్తిగా సమగ్రంగా సమీక్షించామని, ఇలాంటి హాస్యాస్పద, పేలవంగా రాసి జారీచేసిన అమెరికా వ్యతిరేక నిర్ణయాన్ని ఆమోదించలేమని, ఎన్నో నెలల సుదీర్ఘ తర్జనబర్జనల తర్వాత విధించిన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు వ్యతిరేక తీర్పు ఇచ్చిందని అన్నారు. అమెరికా అధ్యక్షుడుగా తక్షణమే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలపైనా పదిశాతం సుంకాలు అమలుచేస్తున్నామని ప్రకటిస్తూ న్యాయబద్ధంగా ఈ నిర్ణయాన్ని సమీక్షించిన తర్వాత 15శాతం సుంకాలు వసూలుకు నిర్ణయించినట్లుప్రకటించారు. కొన్ని నెలలపాటు అమలు తర్వాత ఈసుంకాలపై పునఃసమీక్ష జరుగుతుందని మాగాకు అనుగుణంగా అమెరికానుమరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు పునఃసమీక్ష కూడా అవసరమని అన్నారు.

# ఎఐపై డిక్లరేషన్‌కు 88 దేశాల మద్దతు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ ప్రతిపాదించిన న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు అనూహ్య మద్దతు లభించింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్ ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది.

## 24న ప్రత్యేక హౌస్ కమిటీ, 27న పిటీషన్ల కమిటీ సమావేశాలు

**విజయవాడ, ఫిబ్రవరి 21, పభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రెండు ముఖ్యమైన కమిటీ సమావేశాలు ఈ నెలలో జరుగనున్నట్లు శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హౌస్ కమిటీ సమావేశం ఈ నెల 24 వ తేదీ మంగళవారం జరగనుందని తెలిపారు. శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశం ఈ నెల 27 వ తేదీ శుక్రవారం న శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత అసెంబ్లీ భవన సముదాయంలోని కమిటీ హాల్లో జరగనుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

22-02-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
పంచమి ఉ.11.09
అశ్వని సా.5.53
వర్జ్యం : రా.2.57-4.27
దు.సా.4.36-6.13
శుభసమయం:ఉ.6.30-7.30,సా.6.00-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:**సమాధానం లేని, పరిష్కారం కాని విషయాలలో నిబ్బరతతో వ్యవహరించి ప్రతిష్ఠను కాపాడుకుంటారు.

**వృషభం:** ముక్కుసూటితనం కన్నా లౌక్యంగా వ్యవహరించడం వలన గొప్ప గొప్ప కార్య క్రమాలను సులువుగా సాధించవచ్చని గుర్తిస్తారు.

**మిథునం:**ఆర్థికంగా చెప్పుకోదగి ఒడి దుడుకులు ఉండవు. చాలా మందికి మీ నుండి మౌనమే సమాధానం అవుతుంది.

**కర్కాటకం:**మంచితనంతో సమయ స్ఫూర్తితో అభివృద్ధికి అవసరమై వనరులు సమర్థవంతంగా సమకూర్చుకుంటారు.

**సింహం:**సమాజంలో ఉన్నత స్థానాలలోని వారితో మిత్రత్వము ఏర్పడుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కన్య:** జీవితాశయాన్ని సాధించుకోవాలన్న దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు. ప్రతిష్ఠ పెరుగుతుంది.

**తుల :** ఉద్యోగపరంగా స్థానచలనానికి చేసే ప్రయత్నాలు సానుకూలపడతాయి. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**వృశ్చికం:** మీ పేరు మీద చేసే వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. ఋణభారాన్ని దించుకోగలుగుతారు. శ్రమ అధికం.

**ధనుస్సు:** సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్ఠి సాగిస్తారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త, వాహనసౌఖ్యం.

**మకరం:** అసత్యమైన ఆరోపణలు నిందలు వైరి వర్గం కుట్రలను మొండి ధైర్యంతో ఎదు ర్కొంటారు. ఆరోగ్య సమస్యలు అధిగమిస్తారు.

**కుంభం:** కరస్పాండెన్స్‌లో స్వయం కృతాపరాధాలు చోటుచేసుకున్నప్పటికీ చెప్పుకొదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు.

**మీనం:**బాధ్యతలను సకాలంలో పూర్తి చేయగలుగుతారు. ఉపయుక్తమైనటువంటి చర్యలను మిత్రగణంతో సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

22-02Pg3exHMNWJQEA.qxd:22-02Pg3exHMNWJQEA.qxd 1/1/02 6:18 AM Page 1



# ఏకసభ్యకమిటీయే ఇక సుప్రీమ్!



## -'కల్తీ' నెయ్యి అవినీతి పై మరింత లోతుగా దర్యాప్తు - పాపపు చిట్టా ఎవరిమెడకో?

**తిరుమల,ఫిబ్రవరి21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు రసాయనాలు కల్తీచేసిన నెయ్యిసరఫరా చేసిన పాపంలో మరింత లోతైన దర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వం విశ్రాంత ఐఎఎస్,ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌ను ఏకసభ్య కమిటీగా నియమించడంతో ,విచారణకు ఆయనే సుప్రీమ్‌గా మారింది. ఆయన త్వరలోనే ఈ కమిటీలో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో 2019-24 మధ్యకాలంలో ధార్మికసంస్థ టిటిడి టెండర్ నిబంధనలు ఉల్లంఘన, తదుపరి అప్పటి బోర్డుకు అనుకూలంగా మార్చుకుని సరఫరా చేయించుకోవడం వంటివాటిపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా 2020-24 మధ్యకాలంలో తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన డెయిరీలు, కాంట్రాక్టర్లు, సంస్థలు వంటి వివరాలు సేకరించుకుని ఆ దిశగా దర్యాప్తు సాగించనుండటం విశేషం. తిరుమల లడ్డూల సారాల తయారీకి పలురకాల రసాయనాలను కలిపిన నూనె, ఇతర శాఖాహారపదార్దాలతో కల్తీ నెయ్యిని సరఫరా చేశారనేది ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు దాదాపు తేల్చేశారు. ఆ దిశగా నివేదికలను రాష్ట్రప్రభుత్వానికి సమర్పించిన విషయం తెలిసిందే. ఆ అవినీతి నిగ్గు తేల్చేందుకు ,అసలు సూత్రదారులు ఎవరనేది వెల్లడించడానికి ఇక ఏకసభ్యకమిటీ రంగ ప్రవేశం చేయనుంది. తిరుపతి ప్రధాన కేంద్రంగా ఈ కమిటీ ప్రభుత్వం నుండి అందుకున్న నివేదికలు, ఆధారాలతో రానున్న వారంలో మరింత లోతుగా కీలక వ్యక్తులను విచారణ చేస్తారని సంకలనంగా మారింది. ఈ కల్తీనెయ్యి బాగోతంలో సుమారు 237కోట్ల రూపాయలు వరకు అవినీతి జరిగిందనేది సిట్ అందించిన నివేదిక. అయితే అందులో ఎవరెవరి పాత్ర కీలకం, టెండర్ల నిబంధనలు ఎవరు మార్చారు, దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరి నుండి ఎవరికి ఆర్ధికంగా లబ్ధిపొందారనేది పూర్తి ఆధారాలతో ఈ కమిటీ తేల్చే అసలు దోషులు ఎవరనేది వెలుగుచూడనుంది. ఇప్పటికే గత క్షేత్రస్థాయిలో కాలంలో అన్ని కోణాల్లో కీలక విచారణ చేపట్టి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై పాత్రధారులను 36మందిని గుర్తించింది. ఇందులో 11మంది టిటిడి అధికారులే కావడం ప్రధానం. మరో కొందరు అధికారులు కూడా ఉన్నారని తాజాగా తేల్చిన విషయం. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ,టిటిడి ఎఫ్ఎసిఎఒ ఓ.బాలాజీ పాత్ర కూడా ఉందని సిట్ అందించిన నివేదిక. ఆయన ఇప్పటికే దీర్ఘకాలిక సెలవు పెట్టేసి వెళ్లిపోయారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే ఆయనకు సెలవు మంజూరుచేసిన అధికారులెవరనేది విశ్రాంత ఐఎఎస్ అధికారి తేల్చాల్సిన విషయం. గత టిటిడి బోర్డు పెద్దలు, గత అధికారుల వసతీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో వారందరినీ ఏకసభ్యకమిటీ పిలిపించుకుని సమగ్ర దర్యాప్తు చేయడానికి అవకాశమైన అధికారాలు న్యాయ స్థానం ద్వారా బదలాయిస్తారా అనేది కూడా చూడాల్సి ఉంది. 2019-24 కాలంలో లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది సిబిఐ సిట్ తేల్చింది. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ కల్తీనెయ్యి అవినీతి మరకల్లో అసలు దోషులు ఎవరనేది తేల్చాలనేదే ప్రభుత్వం పట్టుదలతో కదులుతోంది. మరో కేసులో ఈ కమిటీ రానున్న రోజుల్లో ఎలా దర్యాప్తు ముందుకు కదలనుందనేది మాత్రం వేచి చూడాల్సిందే. తిరుమల లడ్డూ తయారీలో కీలక మైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వు నూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అం దించిన కేసులో ప్రధాన దోషులెవరనేది సిట్ తేల్చ లేకపోయిందనేది ప్రభుత్వ పెద్దలు,మంత్రులు అస హనం వెలిబుచ్చారు. ఏఆర్ డైరీ పేరుతో టెం డర్లు దక్కించుకున్న వైష్ణవీ డైరీ ప్రతినిధులు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ వే బిల్లులతో కల్తీనెయ్యి సరఫరా చేయడం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పొరబాట్లుపై అపచారంపై సిట్ నివేదిక రాష్ట్రప్రభుత్వం చేతికి అందడంతో అసలు దోషులు ఎవరనేది తేల్చేందుకు ఇప్పుడు కీలక మలుపుతిరగనుంది.

## దేశప్రయోజనాలు వదలి ఎఐసమ్మిట్‌లో కాంగ్రెస్ రాద్ధాంతం - తిరుపతిలో బిజెవైఎం నిరసన



**తిరుపతి,ఫిబ్రవరి21ప్రభాతవార్తప్రతినిధి:** దేశప్రయోజనాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఢిల్లీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేయడం దారుణమని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.పృధ్వీరెడ్డి అన్నారు.కాంగ్రెస్ నాయకులు తీరును ఆయన తప్పుపట్టారు. ఎఐసమ్మిట్‌లో కాంగ్రెస్‌పార్టీ అనుసరించిన తీరుపై శనివారం మధ్యాహ్నం బిజెవైఎం రాష్ట్రఉపాధ్యక్షుడు జి.పృధ్వీరెడ్డి ఆధ్వర్యంలో నాలుక్కాళ్ళమండపం వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దేశ అభివృద్ధి, సాంకేతిక పురోగతిని అడ్డుకునే విధంగా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తించడం తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారన్నారు. దేశప్రయోజనాలకోసం ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న కృషిని అడ్డుకోవాలనే ఏ ప్రయత్నమైనా బిజెవైఎం ప్రజాస్వామ్య పద్దతిలోనే గట్టిగా ప్రతిఘటిస్తామని పృధ్వీ హెచ్చరించారు. యువత భవిష్యత్తు, దేశప్రయోజనాలు కాపాడటంలో బిజెవైఎం నేతలు,కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని స్పష్టం చేశారు. ఈ నిరసనలో బిజెవైఎం జిల్లా నాయకలు జీవన్‌రాయల్,శరత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశాన్ని, మాతృభాషని, చదువుకున్న విద్యా సంస్థని, గురువులని మరిచిపోకూడదు



### - మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశాన్ని, మాతృభాషని, చదువుకున్న విద్యా సంస్థని, గురువులని మరిచిపోకూడదని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశోధనకి యువత ప్రాధాన్యం ఇవ్వాలి. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి. మన పూర్వీకులు మనకి అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలి. మన కట్టు, బొట్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి. భారత్ విశ్వగురువు అయినా వేరే దేశం మీద దండయాత్రలు చేయలేదు. కులం కన్నా గుణం మిన్న. భారత్ సత్తా ప్రపంచ వేదికల మీద చాటి చెబుతున్నారు. డిగ్రీలు కాదు పరిజ్ఞానం ముఖ్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఏఐని అదుపుచేసి ముందుకువెళ్లాల్సిన అవసరం ఉంది. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంగలిసిపోతాయేమోనన్న భయం నాకు ఉంది. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చెయ్యాలి. సోషల్ మీడియా తప్పుడు అంశాలకు వేదికైంది. భావితరాలకు మంచి మార్గంలో నడపాలి. భవిష్యత్‌లో చాలా రంగాల్లో ఉద్యోగాలు పోతాయి. దీనికోసం మాట్లాడాల్సిన అవసరం ఉంది. దీనిపై చర్చించాలి. రాజకీయ నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారు. గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వాళ్లంతా ఓడిపోయారు. వ్యవస్థలో అలాంటి వ్యక్తులను ప్రోత్సహించకూడదు. సమాజం అలాంటి వాళ్లని బహిష్కరించాలి. రామాయణాన్ని పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలి. తల్లిదండ్రులు, పెద్దలు పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించాలి. గూగుల్‌కి ప్రాధాన్యం తగ్గించి బుర్రకి పని చెప్పాలి. మంచి సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలి అని వెంకయ్యనాయుడు అన్నారు.

## హిందువుల మనోభావాలపై వైసిపి ఆటలు

### - యేడాదంతా జగన్, భూమనకు జనం సమస్యలు ఉండవు : శాప్స్ ఛైర్మన్ రవినాయుడు



**తిరుపతి,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూలకు రసాయనాలు కలిపిన కల్తీనెయ్యి సరఫరా చేయడమేగాక, ఆ పాపంలో దేవుడ్ని అడ్డుపెట్టుకుని వైసిపి ప్రజాప్రతినిధులు ఆడిన నాటకం హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని శాప్స్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఘాటుగా స్పందించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవాల్సిన వైసిపి ప్రజాప్రతినిధులు పక్కదారి పట్టి చేసిన పాపాన్ని తప్పించుకోవడానికి అబద్దాలతో రచ్చచేస్తుండటాన్ని యావత్తు భారతదేశం ప్రజలు గమనిస్తున్నారన్నారు. అసెంబ్లీలో ఏడుకొండల వెంకన్న ఫోటోలు ప్లకార్డులుగా పెట్టుకుని పాదరక్షలు వేసుకుని ప్రదర్శించడం మంచిది కాదన్నారు.ఇదీ ఆ దేవదేవుడి పవిత్రతను మంటగలపడమేనని విమర్శించారు. గత ఐదేళ్ళ వైసిపి హయాంలో టిటిడికి కల్తీనెయ్యి సరఫరా జరిగిందని మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్వయంగా తప్పును ఒప్పుకున్నారని రవినాయుడు తెలిపారు.

అయితే దీన్ని వక్రీకరించి అటు జగన్, ఇటు భూమన గత ఏడాదికాలంగా ప్రజల సంక్షేమం, సమస్యలను గాలికొదలి,పక్కదారిపట్టించి ఆరోపణలు చేస్తూ టిటిడిపై అసత్యప్రచారాలకు కాలం వెల్లబుస్తున్నారని రవి మండిపడ్డారు.అసెంబ్లీకి వచ్చి ప్రజలకు అవసరమైన సమస్యలు పరిష్కరించుకోవాల్సిన జగన్, ఆ పార్టీ నాయకులు వృధాగా కాలయాపనచేస్తున్నారని విమర్శించారు.

## వైసిపి కార్యకర్తకు ఇబ్బందుల్లో అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్

**విజయవాడ.ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఇబ్బందుల్లో ఉన్న వారికి ఏపీ మంత్రి నారా లోకేష్ సాయం అందిస్తున్నారు.తాజాగా కష్టాలలో ఉన్న వైసీపీ కార్యకర్తకు ఆయన తన చేయూతనిచ్చారు. తమ పార్టీ కాదు అన్న బేధ భావం మరచి సహాయం చేశారు మంత్రి నారా లోకేష్. సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్టుకు ఆయన స్పందించారు. అది కూడా తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీనేత జగన్ తో కలిపి తనను ట్యాగ్ చేసినా, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవటం ముఖ్యమని భావించి సహాయం అందించారు.వైసీపీ కార్యకర్త భాస్కర్ అనే వ్యక్తి తండ్రికి ఇటీవల ప్రమాదం జరగటంతో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వైద్యానికి సరిపడా ఆర్థిక పరిస్థితి లేకపోవటంతో తనకు సహాయం చెయ్యమని ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.తన తండ్రి స్థితి వివరిస్తూ, మీ కోసం, పార్టీ కోసం నాకున్న శక్తి మేరకు కష్టపడుతున్నా వైఎస్ జగన్ అన్నా, మా నాన్న గారికి యాక్సిడెంట్ ఆయీ, ఆస్పతిలో ఉన్నారు. నా శక్తి మేరకు ఖర్చు పెట్టాను. ఇంకా ఆర్థికంగా ఇబ్బందిగా ఉంది, కొంచెం అండగా నిలబడి ఆదుకోండి అంటూ పోస్ట్ పెట్టారు. ఇక ఆ ట్వీట్ లో వైఎస్ జగన్ తో పాటు నారా లోకేష్ ను కూడా ట్యాగ్ చేశారు.దీంతో లోకేష్ సానుకూలంగా స్పందించారు. “మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా, పూర్తిగా కోలుకోవాలన్నారు.

## ప్రపంచ కార్మిక వర్గానికి ఆయుధం వంటిది కమ్యూనిస్టు ప్రణాళిక

### - ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

**విజయవాడ,ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ కార్మిక వర్గానికి ఆయుధం వంటిది కమ్యూనిస్టు ప్రణాళిక అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఎం టి ఎం సి పరిధిలోని వడ్డేశ్వరం కేబీ భవన్ లో రెడ్ బుక్ డే కార్యక్రమం సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషిని మనిషి దోచుకుతినే వ్యవస్థ అంతం కావాలని కార్మిక వర్గ రాజ్యస్థాపనకై కారల్ మార్క్స్, ఫెడ్రిక్ యంగిల్స్ 1848 ఫిబ్రవరి 21న అందించిన కమ్యూనిస్టు ప్రణాళికే రెడ్ బుక్ డే గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. సోషలిజానికి భవిష్యత్తు లేదని కారు కోతలు కూస్తున్న పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గానికి, ఏజెంట్లుగా పనిచేస్తున్న వారికి కనువిప్పు కలిగేలా ప్రపంచవ్యాప్తంగా సోషలిజం కావాలని అనేక ఉద్యమాలు పోరాటాలు సాగుతున్నాయని అన్నారు. ఇటీవల అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి వచ్చాయని ఆయన అన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థ, దోపిడి పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద నాయకత్వంలో ఆర్థిక వనరుల కోసం, గనుల కోసం, ఆయిల్ కోసం సామ్రాజ్యవాద దేశం యుద్ధాలు ప్రకటిస్తున్నాయని అన్నారు. ఈ నిరంకుశ యుద్ధాల వలన సామాన్య ప్రజలు ఊ చకోతకు గురవుతున్నారని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో యుద్ధం కాదు ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిచ్చినటువంటి మార్క్స్ ఎంగిల్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి 1917లో రష్యాలో సోషలిజం సాధించినటువంటి మహానాయకుడు లెనిన్ అని అన్నారు. లెనిన్ రచించిన సామ్రాజ్యవాద పుస్తకం నేటి వ్యవస్థకు అద్దం పట్టేలా ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ దేశభక్తి ముసుగులో భారత దేశ సంపదనంతా మోడీ ప్రభుత్వం గుత్త సంస్థలకు కట్టబెట్టి, కార్మిక వర్గ శ్రమను కొల్లగొడుతున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడమే కాక వ్యవసాయ భూములను కారు చకోగా కార్పొరేట్ కంపెనీలకు మోడీ ప్రభుత్వం దారా దత్తం చేస్తుందని ఆయన విమర్శించారు.

## భవానీపురంలో ఇద్దరు పిల్లల మిస్సింగ్ కేసులో పురోగతి

**విజయవాడ, ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో భవానీపురంలో ఇద్దరు పిల్లల మిస్సింగ్ కేసులో పోలీసులు పురోగతిని సాధించారు.వారిని గుర్తించి పోలీసులకు అప్పగించారు.ఇటీవల ట్యూషన్ వెళ్లకుండా ఇద్దరు పిల్లలు మేరారామ్(12), ఉమారామ్(13) ఎటో పోయారు.దాంతో కంగారు పడిన వారి తల్లిదండ్రులు పోలీసులకు ఆశ్రయించారు.వారు ట్యూషన్‌కు వెళ్ళకుండా ఆటోలో బస్టాండ్‌కు వెళ్లిపోయినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. వారు డబ్బులు వెంట తీసుకుని వెళ్లినట్లు సమాచారం తెలుసుకున్నారు. విజయవాడ బస్టాండ్ నుంచి ముంబయి వెళ్లిన ఇద్దరు పిల్లలు పిల్లలు గుజరాత్‌లోని సూరత్‌కు వెళ్తుండగా పోలీసులు గుర్తించారు.ఆ పిల్లలను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి : ప్రజాదర్బార్‌లో సుగుణమ్మ



**తిరుపతి, ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో టిడిపి,కూటమి ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తుందని రాష్ట్ర పచ్చదనం,సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ అన్నారు.శనివారం ఆమె ప్రజాదర్బార్ కార్యక్రమం చేపట్టారు. తిరుపతి నియోజకవర్గంలోనేగాక పార్లమెంట్ జిల్లా పరిధిలో ప్రజలు పాల్గొని తమతమ సమస్యలపై వినతులు అందించారు.వీటన్నిటిపైఆమె అధికారులతో మాట్లాడి కొన్నిటిని పరిష్కరించారు. మిగిలిన వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఆమె భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వి.పుష్పావతియాదవ్, బుల్లెట్‌రమణ, మునిశేఖర్‌రాయల్, మురళి, విశ్వనాథం, సుజాత పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది :హోం మంత్రి అనిత

**విజయవాడ,ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ తో మహిళా రక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకే రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని స్పష్టం చేసారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, గీత దాటితే కటకటాలే అని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

## సమాచార హక్కు దరఖాస్తుల్లో కీలక మార్పు

### - అప్పీళ్ల నిర్వహణ విషయంలో ఆర్టీఐఎంఐఎస్ పేరుతో కొత్త విధానం

**విజయవాడ.ఫిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)ప్రకారం విధిగా ఇవ్వాల్సిన సమాచారాన్ని అడ్డుకుంటున్న ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తాజాగా కొన్ని మార్గదర్శకాలు ఇచ్చింది. వీటిని రాష్ట్రాలు తప్పకుండా అమలు చేయాలని సూచించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కూడా సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరుతూ వచ్చే దరఖాస్తులు, అప్పీళ్ల నిర్వహణ విషయంలో ఆర్టీఐఎంఐఎస్ పేరుతో కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది.ఇకపై రాష్ట్రంలో ఆర్టీఐ దరఖాస్తులు, అప్పీళ్లు పూర్తిగా ఆన్ లైన్లో, డిజిటల్ విధానంలో నిర్వహిస్తారు. వీటి ప్రకారం రాష్ట్రంలో ఎవరైనా సమాచార హక్కు చట్టం ప్రకారం ఏదైనా సమాచారం కోసం దరఖాస్తు చేయాలంటే.. వెబ్ సైట్‌లో చేసుకోవచ్చు. ఫిబ్రవరి 18వ తేదీ నుంచి దీన్ని అమల్లోకి తీసుకుని వచ్చినట్లుప్రభుత్వం జీవో లో స్పష్టం చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు చేస్తే.. ఎస్మెమ్మెస్, ఈమెయిల్స్ ద్వారా అప్ డేట్స్, 30 రోజుల్లో ప్రాథమిక సమాచార అధికారి (పీఐవో) నుంచి సమాధానం వస్తాయి.ఈ విషయంలో అవసరమైతే ఫస్ట్ అప్పీలు, సెకండ్ అప్పీలు కూడా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. అలాగే వీటికి టైమ్ లైన్స్ కూడా ఇచ్చారు. జిల్లా నోడల్ ఆఫీసర్ అయితే 5 రోజుల్లో దరఖాస్తు ఫార్వర్డ్ చేయాల్సి ఉంటుంది. పీఐవో అయితే 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి. ఎఫ్ఏఏ అయితే 30 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి. సెకండ్ అప్పీల్ విషయంలో 90 రోజుల్లో దాఖలు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తుల్ని ఇంటి దగ్గరి నుంచే ఆన్ లైన్ లో చేసుకోవడంతో పాటు ట్రాకింగ్, అప్పీల్ కూడా చేసుకునే అవకాశం ఉంటుంది.

# తిరుమల సమాచారం



## నాణ్యమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలి

### - టిటిడి అగరబత్తుల కేంద్రం పరిశీలనలో జెఇఒ శరత్

**తిరుపతి, ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో తిరుమల ఆలయంతోబాటు అనుబంధ ఆలయాల్లో దేవతామూర్లుకు వినియోగించిన పుష్పాలతో తయారుచేస్తున్న అగరబత్తీలతోబాటు త్వరలో మరో మూడురకాల అగరబత్తులను ఉత్పత్తిచేయనున్నట్లు టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ తెలిపారు. సంపంగి, వెయ్యివరహాలు, తులసి సుగంధాలతో ఈ మూడురకాల అగరబత్తీలు త్వరలోనే తయారుచేయనున్నారు. భక్తుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగించే ఉత్పత్తులు అందించడమే టిటిడి లక్ష్యమన్నారు. శనివారం సాయంత్రం జెఇఒ డాక్టర్ శరత్ ఎస్వీ గోశాలను,అగరబత్తీల తయారీ కేంద్రాన్ని సందర్శించారు. తయారీ ప్రక్రియ, ముడిసరుకు వినియోగం, ప్యాకేజింగ్ విధానం తదితర అంశాలను ఆయన ఉద్యోగుల నుండి తెలుసుకున్నారు. గోశాలలో గోవులు, పేయదూడలు, ఏనుగుల ఇతర పశువుల షెడ్లలో సమాయానికి దాణా, తాగునీరు, వైద్యసదుపాయం, పరిశుభ్రత,గోశాల నుండి పాలుసేకరించి తరలించే సమయం తెలిసే సూచికబోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవిఎన్ శివకుమార్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఉన్నారు.

## ఆకట్టుకున్న నగర సంకీర్తన



**తిరుపతి, ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో రాయలసీమ రంగస్థలం ప్రతి శనివారం ఉదయం నిర్వహించే నగర సంకీర్తన భక్తుల్లోనూఆధ్యాత్మిక భావం పెంపొందించేలా ఉందని రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శనివారం వేకువజామున నగర సంకీర్తనలో భాగంగా గోవిందరాజస్వామి ఆలయ మాఢవీధుల్లో రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాథరెడ్డి, కన్నప్పగారికేశవులు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, అరుణ,జయమ్మ, సిద్దమ్మ, పార్వతి, మునేంద్ర, కల్పన, ఉష, కస్పాపద్మనాభం, నరసింహారెడ్డి, లోకప్రభాకర్‌నాయుడు, మధు, పోన్నాల జెజిరెడ్డి, పద్మావతి, శ్రావణి తదితరులు భక్తి,ఐక్యత, సేవా భావాల సమ్మేళనంగా ఈ నగరసం కీర్తన చేపట్టారు. కళాకారులతో కలసి నుదుటిన నామం ధరించి భక్తితో భజనలతో నగరంలో గోవిందనామసంకీర్తనలు హోరెత్తాయి. భక్తులకు అన్నప్రసాదాలు అందించారు.

## యూత్ కాంగ్రెస్ తీరు సిగ్గుచేటు : మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి 21,ప్రభాత వార్తప్రతినిధి:** ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన నిరసన ప్రదర్శనపట్ల మాజీ సిఎం జగన్ నిశిత విమర్శ చేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు. మీ తండ్రి వైఎస్సార్ వారసత్వాన్ని కించపరచవద్దు - జగన్‌కు యూత్ కాంగ్రెస్ హితవు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు జాతీయ యువజన కాంగ్రెస్ హితవు పలికింది. సీబీఐ, ఈడీ కేసుల వల్లే రాజీ పడుతున్నారా అని ప్రశ్నించింది. ఢిల్లీ ఏఐ సదస్సులో తమ నిరసనలపై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలకు భారత యూత్ కాంగ్రెస్ ఘాటుగా బదులిచ్చింది.

ఆయన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వారసత్వాన్ని గుర్తుచేస్తూ చురకలు అంటించింది. సీబీఐ, ఈడీ కేసుల కారణంగానే జగన్ కొన్ని శక్తులతో రాజీ పడుతున్నారని ఆరోపించింది.

## మత్స్యకార కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా విడుదల

**సచివాలయం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,వ్యవసాయం,ఉద్యానవనం,మార్కెటింగ్ సహకారం,పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు ప్రత్యేక చొరవ,మార్గదర్శకత్వంలో గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద 2018సంవత్సరం నుంచి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించారు. మత్స్య కార వేట సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన 95మంది మత్స్యకారుల కుటుంబాలకు మొత్తం రూ.4.75కోట్లు ఎక్స్‌గ్రేషియా సహాయంగా మంజూరు చేసి విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళను మంత్రి స్వయంగా సమీక్షించి,అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి వేగవంతంగా చర్యఉ చేపట్టేలా చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు 95మంది లబ్దిదారులల్లో ఇప్పటికే 90మంది కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ఎక్స్‌గ్రేషియా మొత్తాలు నేరుగా జమ చేయబడినట్లు వెల్లడించారు.మిగిలిన 5మంది లబ్దిదారుల ఖాతా వివరాల్లో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా జమ ప్రక్రియ పూర్తికాలేదని,వాటిని అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించి త్వరలోనే వారి ఖాతాల్లో మొత్తాలను జమ చేయనున్నట్లు మంత్రి స్పష్టంచేశారు. మత్స్య కారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని,ఎవరూ అన్యాయానికి గురికాకుండా ప్రతి అర్హుడికి సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న జిపిఐఎస్ క్లెయిమ్‌లను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుందని తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షల్లో పారదర్శకత ముఖ్యం

### - ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పాప్) డిమాండ్

### - అర్హత లేని ఇన్విజిలేటర్లు, మూల్యాంకన కర్తలపై చర్యలు తీసుకోవాలి

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఫిబ్రవరి 23 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, కేవలం అర్హత,అనుభవం ఉన్న అధ్యాపకులను మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పాప్) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు బోర్డు సెక్రటరీ గారికి ఒక వినతి పత్రాన్ని పంపారు.ఇన్విజిలేషన్ విధుల్లో లోపాలు గమనించి సవరించాలి. రాష్ట్రవ్యాప్తంగా 1,537 కేంద్రాల్లో సుమారు 15 వేల మంది ఇన్విజిలేటర్లు అవసరం కాగా, ప్రభుత్వ పరంగా కేవలం 10 వేల మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. మిగిలిన 5 వేల మందిని ప్రైవేటు కళాశాలల నుండి తీసుకుంటున్నారు. అయితే, చాలా ప్రైవేటు యాజమాన్యాలు అనుభవం లేని, అర్హత లేని వారిని పంపిస్తున్నాయని, దీనివల్ల పరీక్షల పారదర్శకత దెబ్బతినే ప్రమాదం ఉందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ముగిసిన ప్రాక్టికల్ పరీక్షల్లో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేశాయని, మాల్ ప్రాక్టీస్ జరిగిందని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని, థియరీ పరీక్షల్లో ఇటువంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జవాబు పత్రాల మూల్యాంకనానికి సంబంధిత సబ్జెక్టులో పీజీ విద్యార్హతతో పాటు 35 ఏళ్ల బోధనా అనుభవం తప్పనిసరి చేయాలి. అర్హత లేని వారు మూల్యాంకనం చేయడం వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులకు వచ్చే ప్రతి ఇన్విజిలేటర్ మరియు వాల్యుయేషన్ చేసే అధ్యాపకుని విద్యార్హత పత్రాలను, సర్వీస్ రిజిస్టర్లను బోర్డు అధికారులు కచ్చితంగా తనిఖీ చేయాలి. ర్యాంకుల వేటలో విద్యార్థులను ఒత్తిడికి గురిచేసే విధానాన్ని స్వస్తి పలికి, సృజనాత్మకమైన విద్యను ప్రోత్సహించాలి. అర్హత లేని వారిని తక్షణమే విధుల నుండి తప్పించి, నిష్పాక్షి కంగా పరీక్షలు నిర్వహించాలి. పాప్ గౌరవాధ్యక్షులు మలి రెడ్డి కోటారెడ్డి, నరహరి శిఖరం.రాష్ట్ర అధ్యక్షుడు.

22-2P g7exHMNWJQE.qxdo/p:22-2P g7exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1





## లక్ష ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయం

### - ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 50వేల ఎకరాల్లో సాగుచేస్తున్న సేంద్రియ వ్యవసాయాన్ని లక్ష ఎకరాలకు విస్తరించేలా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు జిల్లాకలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఏ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో శనివారం ఎన్‌టిఆర్ ఆర్గానిక్ రైతు ఉత్సవం నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ, శ్రేయస్ ఫార్మర్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆర్గానిక్ వ్యవసాయం సాగు చేసే రైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలపై రూపొం దించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి గ్రామంలోనూ రైతులను సేంద్రియ వ్యవసాయం చేసేలా ప్రోత్స హించటంతోపాటు, వారికి అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులు పండించిన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి వారికి గిట్టుబాటుధర లభించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. వ్యవసాయంలో పురుగుమందులు, రసాయనిక ఎరువుల విని యోగాన్ని తగ్గించేందుకు రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. సే ంద్రియ వ్యవసాయం చేయటం వల్ల భూముల్లో సారం పెరగటంతోపాటు రైతులకు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని వివరిం చారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లా డుతూ గోఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. విత్తు నుండి విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. గోఆధారిత ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ ఆథారిటీ చైర్మన్ శావల దేవదత్ మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతిలో పండించే పంటలకు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. రైతులను ఆర్గానిక్ వైపు మళ్ళించేందుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుందని తెలిపారు.

**నేడు విజయవాడలో ఆర్గానిక్ రైతు దినోత్సవం:** ఆదివారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆర్గానిక్ రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు సే ంద్రియ వ్యవసాయంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు, సే ంద్రియ ఉత్పత్తుల స్టాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## గ్రంధాలయాల అభివృద్ధికి కృషి

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: గ్రంధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని కృష్ణా జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ యం.ఎస్. బేగ్ తెలిపారు. శనివారం నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు బేగ్‌ను కలిసి శాలువాతో సత్కరించి పుస్తకాలను అందచేసారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడతూ అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీని అత్యంత ఆధునిక వసతులతో నిర్మిస్తున్నారని, ఈ గ్రంధాలయంలో పుస్తకాలను డిజిటలైజేషన్ చేసే సౌకర్యం ఉంటుందన్నారు. గ్రంధాలయాల అభివృద్ధికి రచయితలు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, అభివృద్ధి కమిటీ కన్వీనర్ యేమినేని వెంకటరమణ, కోశాధికారి చొప్పా రాఘవేంద్ర రాజశేఖర్, జిల్లా నాయకులు విష్ణుబొట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుల కోసం ఉచిత చికిత్స

### ప్రభుత్వానికి బంజారా సేవా సంఘ్ వినతి

విజయవాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : ఆలిండియా బంజారా సేవా సంఘ్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గం తరఫున, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్‌కి శనివారం ఏపి సెక్రటేరియట్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏ.కొండూరు మండలంలోని గిరిజన తండాలలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న మూత్రపిండ (కిడ్నీ) వ్యాధి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంగా వేలాది గిరిజనులు కిడ్నీ సంబంధిత వ్యాధులతో మరణించినట్లు వివరించారు. ఇటీవల కూడా వరుసగా మరణాలు సంభవించడంతో గిరిజన ప్రజల్లో భయం, ఆందోళన నెలకొన్నట్లు తెలిపారు. సమస్యకు మూలకారణాన్ని గుర్తించేందుకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రత్యేక వైద్య బృందాన్ని నియమించాలని, ఉచిత డయాలసిస్, చికిత్స అందించాలని కోరారు. ముఖ్యంగా ఐసిఎంఆర్, ఎయిమ్స్ వంటి ప్రముఖ ప్రభుత్వ వైద్య పరిశోధనా సంస్థల ద్వారా శాస్త్రీయ అధ్యయనం చేపట్టి వ్యాధి కారణాలను గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఏ కొండూరు మండలంలోని చీమలపాడు రెవిన్యూ పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి సుమారు 300 మంది గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇప్పించి, వారికి బోర్లు వేసుకొనే సౌకర్యం కలిపించేలా రెవిన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ, విద్యావేత్త జ్యోతిలాల్ నాయక్ భరోతు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టిటిడి ఉద్యోగి మృతి

తిరుమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలోని జిఎన్‌సి కల్యాణకట్టలో విధుల్లో ఉన్న రాఘవులుశెట్టి శనివారం సాయంత్రం గుండెపోటుతో ప్రాణాలు వదిలాడు. ఈ విషాద సంఘటన కల్యాణకట్టలోనే జరిగింది. తిరుమలలో జిఎన్‌సి మినీ కల్యాణకట్టలో శనివారం సాయంత్రం చంద్రగిరికి చెందిన రాఘవులు విధుల్లో ఉన్నాడు. ఉన్నఫళంగా అస్వస్థతకు గురయ్యాడు. తోటి సిబ్బంది అతనిని వెంటనే అశ్వినీకి తరలించారు. అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. టిటిడి అధికారులు ఉద్యోగి మృతదేహాన్ని చంద్రగిరికి తరలించారు. తోటి ఉద్యోగి అకాలమరణంతో కల్యాణకట్టలో సిబ్బంది కన్నీటిపర్యంతమయ్యారు.

# కాంగ్రెస్‌ను రూపుమాపలేరు

- గాంధీలపై బురదజల్లుతున్న బిజెపి
- క్రమశిక్షణ గల డిసిసి అధ్యక్షులకు సముచిత స్థానం
- మారుమూల గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోండి
- రెండు తెలుగు రాష్ట్రాల పార్టీ శిక్షణ శిబిరం ప్రారంభించిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి





వికారాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీని రూపుమాపడం బీజేపీకి సాధ్యం కాదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారతదేశపు ఆత్మనే కాంగ్రెస్ పార్టీయని, దాన్ని దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. డీసీసీ అధ్యక్షులు క్రమశిక్షణతో ముందుకు సాగి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్టులో రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు 10 రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడుతూ దేశం కోసం మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారని కొనియాడారు. 40 ఏళ్లపాటు బ్రిటీషర్లతో పోరాడిన గాంధీజీపై ఏనాడూ లాఠీలు ఝులిపించలేదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హత్య చేశారని అన్నారు. ఇందిర, రాజీవ్ మరణాంతరం సోనియాగాంధీ పార్టీ కోసమే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. పధానమంత్రి పదవి పొందే అవకాశాలు ఉన్నా రాహుల్‌గాంధీ త్యాగం చేశారని అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. 23 ఏండ్ల క్రితమే వైయస్ రాజశేఖరరెడ్డి కూడా పాదయాత్ర ద్వారా ప్రజాసమస్యలు గుర్తించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరించారని తెలిపారు. ఇప్పటికీ ఆ పథకాలే ప్రజలకు మేలు చేస్తున్నాయని కొనియాడారు. ఏపీలో వైయస్ షర్మిల కూడా పాదయాత్ర చేసి ప్రజాసమస్యలు తెలుసుకోవడం అభినందనీయమని అన్నారు. డీసీసీ అధ్యక్షులు తండాల్లో, గిరిజన గూడేల్లో, మారుమూల గ్రామాలకు వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.

తెలంగాణలో అధికారంలో ఉన్నందున వారి సమస్యలు పరిష్కారానికి పెద్దన్న పాత్ర పోషించాలని సీఎం తెలిపారు. డీసీసీ అధ్యక్షులు జిల్లాలకు అధిపతులమనే భావన ఉండరాదన్నారు. ఇది అధికారం కాదు..బాధ్యత అన్నారు. కుటుంబానికి ఉండే బాధ్యత వారికి ఉందని, అన్ని వర్గాలు అభిప్రాయాలు సేకరించాలని ఆయన తెలిపారు.

140 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొనసాగుతున్నదని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. పార్టీలో భిన్నాభిప్రాయాలను తీసుకోవడం మన సంప్రదాయమన్నారు. అలాంటి వారిని పార్టీ నుంచి బహిష్కరించాలనే దురుద్దేశ్యం ఉండవద్దని హితవు పలికారు. తాను పార్టీ పగ్గాలు చేపట్టినపుడు కాంగ్రెస్ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉందని గ్రహించామన్నారు. ప్రతి నేతను కలిసి వచ్చి పార్టీ బలోపేతం చేయడమే కాకుండా అధికారంలోకి వచ్చామని రేవంత్‌రెడ్డి వివరించారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మానుకోవాలని అన్నారు. ఐదారు మంది పోట్లాడం వల్ల లక్షలాది మంది కార్యకర్తలు నష్టపోతారని గుర్తు చేశారు. డిజిటల్ సభ్యత్వం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా ఉందన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు 42 లక్షల డిజిటల్ సభ్యత్వాలు వచ్చాయని, ఇది కేవలం 60 రోజుల్లోనే ఇది సాధ్యమైందని తెలిపారు. ప్రస్తుతం పార్టీలో సమన్వయం నెలకొందన్నారు. బాగా పనిచేసిన డీసీసీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు కూడా వచ్చాయని తెలిపారు. క్రమశిక్షణతో ముందుకు సాగిన వారికి హైకమాండ్ గుర్తింపు ఇస్తుందన్నారు. కార్పొరేషన్ పదవులు కూడా వరించాయని, ఎన్‌ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవులు ఇచ్చామని ఆయన వివరించారు.

డీసీసీల ప్రతిచర్య గమనిస్తున్నామని, యేడాదికి ఒకసారి వారి ఫలితాలు వెల్లడిస్తామని రేవంత్ చెప్పారు. మెరిట్ కోటాలో డీసీసీలు వచ్చాయని, పదవిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. 2023లో అధికారం చేపట్టినపుడు కాంగ్రెస్ మెజార్టీ 2 శాతమే ఉండగా ఎంపీ ఎన్నికల్లో 4 శాతానికి పెరిగిందన్నారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో మిగతా పార్టీల కంటే 12 శాతం అధికంగా సాధించామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షులు పైరవీలకు దూరంగా ఉంటే గౌరవం ఉంటుందని హితవు పలికారు. పైరవీకారులనే ముద్ర వేసుకోకుండా ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు.

క్రమశిక్షణతో కొనసాగినందున కేవలం 20 ఏళ్లలోనే ఎంతో సాధించానని రేవంత్‌రెడ్డి చెప్పారు. 2006లో జడ్పీటీసీగా గెలుపొందగా, 2007లో ఎమ్మెల్సీగా, 2009, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కుల గణన చేసి వందేళ్ల సమస్య పరిష్కరించామని సీఎం అన్నారు.

మాదిగల ఉపకులాల వర్గీకరణ చేయడం, 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ఒక చరిత్రాత్మకమని గుర్తు చేశారు. కేవలం సంక్షేమమే కాకుండా సామాజిక రుగ్మతలను పరిష్కరించామని రేవంత్‌రెడ్డి వివరించారు.

ఈ శిబిరంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఏపీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్చార్జ్ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎంఎస్‌ఎంఇ పార్కులపై ఫోకస్

- 175 నియోజకవర్గాల్లో ఒక్కో పార్కు
- తొలి దశలో 56 పార్కుల అభివృద్ధి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 122, ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కుల అభివృద్ధి
- కూటమి ప్రభుత్వ ముమ్మర కసరత్తు


విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో దశల వారీగా ఎంఎస్‌ఎంఈ పార్కులు/ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 56 పార్కులను అభివృద్ధి చేస్తోంది. మిగిలిన వాటి అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఏపీఐఐసీకి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అవసరమైన చోట ప్రైవేటు భూములనూ సేకరించాలని కలెక్టర్లను కోరింది. మొత్తం 175 పార్కుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 122, ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను రుణంగా తీసుకునేందుకు ఎపిఐఐసికి ప్రభుత్వం అనుమతించింది. ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష ్యంగా ఎంఎస్‌ఎంఈ పార్కుల నిర్మాణానికి కూటమి సర్కారు పూనుకుంది. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ సెంట్రల్, జగ్గయ్యపేట, మైలవరంలో స్థలాల గ్రౌండింగ్ పనులు ఆరంభించారు. తాజాగా విజయవాడ తూర్పు, పశ్చిమ, జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామలోనూ స్థలాల ఎంపిక పూర్తి చేసి గ్రౌండింగ్‌కు సిద్ధం చేస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో 5 నుంచి 50 ఎకరాల వరకు స్థలాలు సేకరించారు. స్థానిక ఉత్పత్తులను ఇక్కడే విక్రయించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ఈ పార్కులు ఎంతగానో ఉపయోగపడేలా ఉంటాయంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెనర్ కార్యక్రమం తీసుకుంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక లీళీలీని పార్కు నిర్మాణానికి పూనుకుంది. ఇప్పటికే భూమి పూజ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగింది. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో గ్రౌండింగ్ పనులకు అడుగులు శరవేగంగా పడుతున్నాయి. విజయవాడ నడిబొడ్డున ఉన్న సింగ్‌నగర్ ప్రాంతంలో 5 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎంఎస్‌ఎంఈ పార్కు నిర్మిస్తున్నారు. స్థలం తక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ అంటే బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. వీటిని పరిశ్రమలు పెట్టుకునేందుకు వీలుగా ఆకృతులు డిజైన్ చేశారు. ఇప్పటికే ఇక్కడ భూమి పూజ పూర్తి కావటంతో రోడ్డు ఫార్మేషన్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులు వేగంగా జరుగుతున్నాయి. అటు జగ్గయ్యపేట నియోజకవర్గంలో 20 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఎంఎస్‌ఎంఈ పార్కు పనులు ప్రారంభం అయ్యాయి. మైలవరంలోనూ అత్యాధునిక ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి అధికారులు పనులు చేపట్టారు. తిరువూరులో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా 'లెదర్ ఇండస్ట్రియల్ పార్క్' ఏర్పాటుకు భూమిని కేటాయించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో ఒక ఎకరం స్థలాన్ని చిన్న తరహా పరిశ్రమల కోసం సిద్ధం చేశారు. నందిగామ నియోజకవర్గంలోని పెద్దవరం వద్ద ఇప్పటికే ఉన్న పారిశ్రామిక వాడలను మరింత బలోపేతం చేసే దిశగా ఆశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పార్కుల ద్వారా లభించే ఉపాధి అవకాశాల్లో 80 శాతం స్థానికులకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల హైదరాబాద్, చెన్నై సహా పలు ప్రాంతాలకు వలసలు ఆగిపోతాయని అంటున్నారు. అంతేకాకుండా స్వయం ఉపాధితో జీవనం సాగించే మహిళల్ని ఇందులో భాగస్వామ్యం చేయటం మూలంగా వారి ఉత్పత్తులు ఇక్కడే విక్రయించుకునేందుకు వీలుగా ఉంటుందని చెబుతున్నారు. 2024లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం మహిళ కోసం కొత్త పారిశ్రామిక విధానం సైతం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం మహిళలకు పెట్టుబడిలో 40 శాతం రాయితీ కల్పిస్తున్నారు. అంతేకాకుండా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానంలో వారం రోజుల్లోనే మంజూరు చేస్తున్నారు. తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకోవడానికి పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడకుండా, కేంద్ర ప్రభుత్వ ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానం చేస్తున్నారు. దీనివల్ల అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల తరహాలోనే అతి తక్కువ ఛార్జీలతో తమ వస్తువులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకోవచ్చని అధికారులు


# నాలెడ్జి, క్రియేటర్ ఎకానమీ కేంద్రం ఎపి

### టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద మానవ వనరు

### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: యువతను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో నిపుణులుగా తయారు చేసేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రియేటర్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నామన్నారు. దీనికి వివిధ టెక్ కంపెనీల భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో టెక్ నైపుణ్యాలు ఉన్న యువశక్తి అతిపెద్ద మానవ వనరు అని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. యువతను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో నిపుణులుగా తయారు చేసేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని వెల్లడించారు. ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పారిశ్రామిక వేత్తలతో ఆయన వేర్వేరుగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ వివరాలన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి నూతన ఆవిష్కరణలను తీసుకురావటం, విశాఖలో లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పౌరసేవలతో పాటు స్మార్ట్ గవర్నెన్సు అంశాల్లో ఏఐ సొల్యూషన్స్ అందించే అంశంపై క్వాంటెలా ఇంక్ చైర్మన్ శ్రీధర్ గధితో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ డిజిటల్ ఏఐ రీజినల్ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్ చందాని కూడా ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. ఈ సమావేశాలన్ని ఫలవంతంగా జరిగినట్లు సిఎం చంద్రబాబు తన పోస్టులో వివరించారు.



# దుర్గమ్మ సేవలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

### - ఆలయ అభివృద్ధి పనులపై ఆరా - అమ్మవారి హుండీ ఆదాయం రూ.2.70 కోట్లు



ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశకు ఇఓ వికె శీనా నాయక్ వివరించారు. శనివారం దుర్గమ్మ వారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను పరిశీలించి ఇఓను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయ శీనా నాయక్ శనివారం అన్న ప్రసాదం స్వయంగా స్వీకరించారు. ఏఈఓ సుధారాణి పర్యవేక్షణలో భక్తుల మనోభావాలు తెలుసుకున్నారు. అద్భుతమైన రుచితో అన్నప్రసాదముందని భక్తులు ఆయనకు వివరించారు. "అమ్మవారి ప్రసాదం అమృతంలా ఉంటుంది" అని భక్తులు తెలిపారు. పప్పు, సాంబార్ మరియు పులిహోర రుచి మరువలేనిదని అనేకమంది భక్తుల అభిప్రాయం. అన్నదాన హాల్ (మహా మండపం 3వ అంతస్తు) ఎంతో విశాలంగా, పరిశుభ్రంగా ఉంటుందని భక్తులు ప్రశంసిస్తున్నారు. వడ్డించే విధానం క్రమశిక్షణతో కూడి ఉందన్నారు.

**హుండీ ఆదాయం రూ.2.70 కోట్లు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను శనివారం లెక్కించగా రు.2కోట్ల 75 లక్షల 86వేల 052లు నగదుతో పాటు రు.13లక్షల 26వేల ఇండియన్ కాయిన్స్, 171 గ్రాముల బంగారం, 880 గ్రాముల వెండి, యుఎస్‌ఎ డాలర్స్ 820, ఇంగ్లాండ్ డాలర్స్ 40, మలేషియా రింగేట్స్ 31, సింగపూర్ డాలర్స్ 22, యుఎఇ దిర్హమ్స్ 105, ఆస్ట్రేలియా డాలర్స్ 20, కువైట్ దినార్లు 1/4, ఒమన్ రియాల్స్ 1, ఒమన్ బైసా లు 400, యురోస్ 55, కెనడా డాలర్లు 505, సౌదీ రియాల్స్ 1, మరియు పాత నోట్లు రు.2000నోటు 16 లభించాయని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమాన్ని ఇఓ పర్యవేక్షించారు.

**ఇఓ క్షేత్రస్థాయి పరిశీలన:** వాహన నియంత్రణ: మహా మండపం దిగువన వాహనాల రాకపోకలను నియంత్రించడానికి ర్యాంప్, టోల్ ఫ్రీ కౌంటర్ వద్ద తక్షణమే స్టీల్ పోల్స్ ఏర్పాటు చేయాలని ఇఓ వికె శీనా నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయిలో భక్తుల సౌకర్యాలు పరిశీలించారు. కనకదుర్గా నగర్ ప్రారంభం నుండి మహామండపం వరకు నడక మార్గంలో ఎండ వేడిమి నుండి రక్షణ కోసం దీర్ఘకాలం ఉండేలా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి. గోశాల వద్ద చెప్పుల స్టాండ్ నుండి మహామండపం వరకు నాణ్యమైన ఫ్లోర్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలి, కనకదుర్గా నగర్ ప్రారంభంలో ప్రసాద విక్రయ కౌంటర్ల వద్ద భక్తులు వేచి ఉండేందుకు అనువుగా కుర్చీలు, లైట్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలి, భారీ వర్షాలు, ఈదురుగాలులు తట్టుకునేలా ప్రస్తుత షెడ్డుకు కొనసాగింపుగా దక్షిణ దిక్కుకు షెడ్డును విస్తరించాలి. కౌంటర్లు, క్యూలైన్లలో త్వరితగతిన ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలి. ఎలివేటెడ్ క్యూ మార్గం గ్రౌండ్ ఫ్లోర్‌లోని షాపులను ఎత్తుగా ఫ్లోరింగ్ చేసిన ప్రదేశానికి మార్చి, ఆ ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్కు చర్యలు తీసుకోవాలి. సామాన్లు భద్రపరిచే కౌంటర్‌ను కనకదుర్గా నగర్‌కు మార్చాలి.. కొండ దిగువన ఉన్న పార్కింగ్ స్థలాన్ని చదును చేసి, సిబ్బందికి నిర్దేశించిన ప్రదేశాలలో బోర్డులు ఏర్పాటు చేసి క్రమపద్ధతిలో పార్కింగ్ నిర్వహించాలి. మహామండపం దిగువన భక్తులు వేచి ఉండే చోట కుర్చీలు ఏర్పాటు చేయాలి ఆర్జిత సేవలు, ఉత్సవాలు, విరాళాలు వంటి సమాచారం నిరంతరం ప్రసారం కావడానికి 75 నుండి 85 అంగుళాల ఒక ఎల్.ఈ.డి టివి ఏర్పాటు చేయాలని, మెట్ల దిగువన అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరచి, ఆ ప్రదేశమంతా దేవస్థానం కార్యక్రమాల వివరాలతో కూడిన ఫ్లెక్సీలు/బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. ఏ విధమైన వాహనాలను (టూ/ఫోర్ వీలర్స్) మహామండపానికి అనుమతించరాదని సెక్యూరిటీని ఆదేశించారు. ప్రోటోకాల్ లేదా సిఫార్సు చేయబడిన వాహనాలు నిబంధనల మేరకు లిఫ్టల వద్దకు వచ్చినా, భక్తులను దించి వెంటనే వెనక్కి పంపాలన్నారు. కనకదుర్గా నగర్ నుండి మహామండపం వరకు వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయకుండా, పూర్తి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. సొంతంగా కార్లు నడుపుకుంటూ వచ్చిన వాహనాలను కిందకు తీసుకువెళ్లడానికి, టోల్ ఫ్రీ కౌంటర్ వద్దకు వచ్చే సెక్యూరిటీ గార్డుకు 3 షిఫ్టులలో విధులు కేటాయించాలి. ఈ అంశాలపై తక్షణమే చర్యలు ప్రారంభించి, 7 రోజులలోపు పనులు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిరక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలుంటాయని హెచ్చరించారు.

**నయనానందకరంగా ధర్మపథం నృత్యప్రదర్శన:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. జెఎంఎస్ నృత్య కళా అకాడమీకి చెందిన కళాకారులు సమర్పించారు. కళాకారిణి జంగం శిరీష చక్రవర్తి తన శిష్య బృందంతో కలిసి కూచిపూడి నృత్య రీతులతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రదర్శనలో భాగంగా కళాకారులు ప్రధానంగా క్రింది అంశాలను ప్రదర్శించారు. వినాయక స్తుతి: సభారంభంలో విఘ్నేశ్వరుని ప్రార్థిస్తూ చేసిన నృత్యం భక్తులను ఆకట్టుకుంది.

**భక్తుల విరాళాలు:** శ్రీ అమ్మవారి అన్న ప్రసాదం నిమిత్తం విజయవాడకు చెంది మేత్ర వెంకటేశ్వరరావు దంపతులు ప్రమోద్ సాయి మేత్ర వారి పేరట రు.1లక్షను ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేశారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

22-2Pg5.qxd:22-2Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# భారత్‌లో దాడులకు జైష్ కుట్ర



## మహిళా ఉగ్రవాదులతో ఆత్మాహుతి దాడులకు యత్నం..

### గుర్తించిన నిఘా వర్గాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ జేష్ ఏ మహమ్మద్ మరోసారి భారతీయులను లక్ష్యం చేసుకుని దాడులకు భారీ కుట్రలు పన్నినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఒక్క భారత్‌లోనే కాకుండా విదేశాల్లో భారతీయులు ఎక్కువగా వుండే నగరాలను ఎంచుకుని అక్కడి పబ్‌లు, క్లబ్బులలో ఆత్మాహుతి దాడుల ద్వారా భారీగా ప్రాణ నష్టం కలిగించేందుకు ఈ సంస్థ వ్యూహాలు రచించినట్లు నిఘా వర్గాలకు స మాచారం అందింది. ఇందుకోసం జైష్ ఏ మహమ్మద్ తమ మహిళా క్యాడర్‌ను ఆత్మాహుతి దాడుల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి నియ మించిందని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ విషయంలో భారత్‌లోని మెట్రో నగరాలలో అప్రమత్తంగా ఉండాలని అక్కడి పోలీసులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి.

భారత్‌పై ఉగ్రదాడులకు కుట్రలు చేస్తున్న పాక్‌లోని జైష్ ఏ మహమ్మద్ ఉగ్ర కార్యకలాపాలకు రెండేళ్ల క్రితం మహిళా క్యాడర్‌ను నియమించుకోవ డం తెలిసిందే. పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా కఠిన శిక్షణ పొందిన మహిళలను ఉగ్రవాదులుగా తీర్చిదిద్దిన విషయాన్ని ఆపరేషన్ సిం ధూర్ తరువాత నిఘా వర్గాలు గుర్తించాయి. వాస్తవానికి అంతకు ముందే జైష్ ఏ మహమ్మద్ తన సంస్థలో మహిళా ఉగ్రవాదులను ఎంపిక చేసినా ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్ర శిబిరాలపై భారత్ దాడులు చేశాకే ఈ విషయం బయటపడదంది. భవిష్యత్తులో భారత్‌పై దాడులకు మహిళా ఉగ్రవాదులను ఉపయోగిం చేందుకు ఈ సంస్థ పథకాలను రచించింది. ఇందులో భాగంగా భారతీయులను లక్ష్యం చేసుకుని భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా అనేక నగరాలలో భారతీయులు ఎక్కువగా వుండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి దాడులకు జైష్ ఏ మహ మ్మద్ వ్యూహాలు రచించినట్లు తాజాగా వెలుగు చూసింది. ఇందుకు జనావాసం కలిగిన ప్రాంతాల కన్నా పబ్‌లు, క్లబ్బులపై దాడులు చేయడం మే లని జైష్ ఏ మహమ్మద్ భావించినట్లు వెల్లడయ్యింది. ఇందు కోసం ఎంపిక చేసిన పబ్‌లు, క్లబ్బుల్లో ఉద్యోగు లుగా తమ సంస్థకు చెందిన మహిళా ఉగ్రవాదులను నియమించడం కూడా పూర్తయి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరంతా ఆయా క్లబ్బులు, పబ్‌లలో ఉద్యోగులుగా పనిచేస్తూ ఆదేశాలు అందగానే నిమి షాలలో ఆత్మాహుతి బాంబర్లుగా మారి తమను తాము పేల్చుకుని భారీ ప్రాణనష్టం కలిగించేలా శిక్షణ పొంది నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఉగ్ర దాడు లకుగానూ భారత్‌తోపాటు బ్రిటన్, అమెరికా, ఇండోనే షియా, దుబాయ్‌లోని కొన్ని నగరాలను జైష్ ఏ మహమ్మద్ ఎంపిక చేసుకుందని తెలిసింది. కొన్నిచోట్ల ఆత్మాహుతి దాడుల కోసం ఇప్పటికే రెక్కీ కూడా పూర్త యినట్లుగా తెలిసింది. ఆత్మాహుతి బా ంబర్లుగా పాక్‌తో పాటు విదేశీ మహిళలను ఎంపిక చేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ సహకారంతో వీరికి నకిలీ గుర్తింపు కార్డులు జారీ అయినట్లు తెలిసింది.

ప్రపంచ వ్యాప్తంగా ఏక కాలంలో దాడులకు పాల్పడాలని జైష్ ఏ మహమ్మద్ వ్యూహంగా నిఘా వర్గాలు అంచనాకు వచ్చాయి. ఈ భారీ ఆపరేషన్‌కు పెద్ద ఎత్తున నిధులు అవసరం కావడంతో గాజా సహాయం పేరిట పాకిస్తాన్ తో పాటు గల్ఫ్ దేశాలలో నాలుగు నెలలుగా జైష్ ఏ మహమ్మద్ విరాళాలు సేకరిస్తోందని నిఘా వర్గాలు గుర్తించాయి.



# ట్రంప్ దూకుడుకు బ్రేకులు వేసిన నీల్‌కత్యాల్!

## అమెరికా తాజా పరిణామాలలో భారత సంతతి లాయర్ కీలక పాత్ర

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** తన, పర భేదం లేకుండా టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు బ్రేక్ వేసింది. ఆ సుంకాలేవీ చెల్లవంటూ సంచలన తీర్పు వెలువరించింది. ఈ తీర్పు రావడంలో భారత సంతతి న్యాయవాది నీల్ కత్యాల్ కీలక పాత్ర పోషించారు. ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున ఆయన సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. ఈ టారిఫ్‌ల కోసం ట్రంప్ 1977 నాటి అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టాన్ని (ఐఇఇపిఎ) ఉపయోగించడానికి వ్యతిరేకంగా నీల్ కత్యాల్ సుప్రీంకోర్టులో వాదించారు. ప్రతి వాణిజ్య భాగస్వామిపైగా సుంకాలు విధించడం అన్యాయమని, అది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. సుప్రీం తీర్పు నీల్ మాట్లాడుతూ.. 'ఈ రోజు అమెరికా సుప్రీంకోర్టు చట్టపరమైన పాలన, అమెరికన్ ప్రజల భద్రత కోసం నిలబడింది. అధ్యక్షుడు శక్తిమంతులే.. కానీ రాజ్యాంగం మరింత శక్తిమంతమైనదని న్యాయస్థానం నిరూపించింది. ప్రాథమిక విలువలను కాపాడింది. ఈ తీర్పు ఓ మైలురాయిగా నిలవనుంది' అని ఆనందం వ్యక్తం చేశారు. నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. తల్లి ప్రతిభ వైద్యురాలు. తండ్రి సురేందర్ ఇంజినీర్‌గా పనిచేశారు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. కెరీర్ తొలినాళ్లలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్టీఫెన్ బ్రేయర్ వద్ద క్లర్కుగా పని చేశారు. 2010లో నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా హయాంలో యుఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులు వాదించారు. గతంలో ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలు ఉన్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. సంచలనం సృష్టించిన ఆఫ్రికన్ అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ హత్య కేసులో మిన్నెసోటా రాష్ట్రం తరఫున ప్రత్యేక ప్రాసిక్యూటర్‌గా వాదించారు. అమెరికా న్యాయవిభాగం నుంచి అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్‌గాంధీకి బెయిలు



**ముంబై, ఫిబ్రవరి 21:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఆర్ఎస్ఎస్ పరువు నష్టం దావా కేసులో ఊరట లభించింది. తాజాగా షూరిటీ సమర్పించడంతో భివాండీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో మహాత్మాగాంధీ హత్యలో సంఘ్ హస్తముందని ఆరోపణల చేయగా, ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేశ్ కుంటె పరువు నష్టం దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ కేసు విచారణలో భాగంగా శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మహారాష్ట్రలోని భివాండీ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాజాగా మహారాష్ట్ర పిసిసి చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ షూరిటీతో దస్త్రాలను కోర్టులో దాఖలు చేయగా, కోర్టు రాహుల్‌కు బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందు మాజీ కేంద్ర మంత్రి శివరాజ్ పాటిల్ షూరిటీ సమర్పించగా, గత డిసెంబర్‌లో పాటిల్ మృతి చెందడంతో తాజాగా షూరిటీని సమర్పించాల్సి వచ్చింది. దీంతో మళ్లీ షూరిటీ సమర్పిస్తేనే బెయిల్ మంజూరు చేస్తామని న్యాయమూర్తి స్పష్టం చేయడంతో మహారాష్ట్ర పిసిసి చీఫ్ హర్షవర్ధన్ షూరిటీని సమర్పించారు. బెయిల్ మంజూరైంది. శనివారం ఉదయం ఢిల్లీ నుంచి రాహుల్‌గాంధీ విమానంలో ముంబై చేరుకోగా, విమానాశ్రయం వెలుపల బిజెపి శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది.

# 25, 26న ఇజ్రాయెల్‌లో ప్రధాని మోడీ పర్యటన

## పలు రక్షణ ఒప్పందాలు జరిగే అవకాశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 25-26 తేదీల్లో రెండురోజుల పాటు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వ్యూహాత్మక సంబంధాలు, రక్షణ రంగంలో సహకారాన్ని మరింత విస్తరించుకునే దిశగా అడుగులు పడనున్నాయి. యాంటీ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్, లేజర్ వెపన్స్, లాంగ్‌రేంజ్‌స్టాండాఫ్ మిస్సైల్స్, డ్రోన్ల అభివృద్ధిలో ఇరుదేశాలు పాలుపంచుకునేలా రక్షణ ఒప్పందం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన అజెండాపై రెండు దేశాల నుంచి ప్రస్తుతానికి ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే అత్యాధునిక రక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్‌తో పంచుకునేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు తెలుస్తోంది. హైటెక్ లేజర్ డిఫెన్స్, స్టాండాఫ్ సిస్టమ్స్ అందులో ఉన్నాయి. ఈ విస్తృత రక్షణ సహకారానికి గతే డాదే పునాది పడింది. గత నవంబర్‌లో డిఫెన్స్ సెక్రటరీ ఆర్కే సింగ్ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. అప్పుడే దీని అవగాహన ఒప్పం దంపై సంతకాలు జరిగాయి. ఇజ్రాయెల్‌తో కలిసి యాంటీ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ వ్యవ స్థను అభివృద్ధి చేయాలని భారత్ భావిస్తోంది. ఇది మిషన్‌సుదర్శన్‌కు కీలకం కానుంది. భారత్‌లోని కీలకమైన వ్యవస్థలు, అణువిద్యుత్ కేంద్రాలు, ఇస్రో సంస్థలను దీర్ఘశ్రేణి క్షిపణుల నుంచి రక్షించుకునేందుకు ప్రధాని మోడీ ఈ మిషన్‌ను ప్రకటించారు. లాంగ్‌రేంజ్ యారో, మీడియం రేంజ్ స్టింగ్, షార్ట్ రేంజ్ ఐరన్ డోమ్ సిస్టమ్‌తో కూడిన యాంటీ బాలిస్టిక్ మిస్సైల్ సిస్టమ్‌లో ఇజ్రాయెల్ లీడర్‌గా ఉంది. యారో మిస్సైల్ సిస్టమ్‌ను ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఎక్కువ ఎత్తు నుంచి వచ్చే క్షిపణులను ఇది అడ్డగిస్తుంది. ఇందులో యారో 3.. 100 కిలోమీటర్ల ఎత్తు నుంచి, అంతరిక్షం నుంచి ప్రయోగించే క్షిపణు లను కూడా అడ్డుకుంటుంది. యారో 2 ఇది భూవాతావరణం నుంచి ప్రయోగించే స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణులను అడ్డుకుంటుంది. యారో 4 అయితే అభివృద్ధి దశలో ఉంది. హైపర్‌సోనిక్ ముప్పులను ఎదుర్కొనే లక్ష్యంతో దీనిని రూపొందిస్తున్నారు. ఇక యారో 3ని ఇజ్రాయెల్ ఇతర దేశాలకు విక్రయిస్తోంది. అలాగే దీర్ఘశ్రేణి క్షిపణులు, కామికేజ్ డ్రోన్లను కొనుగోలు చేయాలని చూస్తోంది. అవి శత్రుదేశాల రక్షణ వ్యవస్థలను దాటి దాడి చేయగలవు. ఈ డ్రోన్లు ఆధునిక యుద్ధతంత్రంలో కీలకపాత్ర పోషించ నున్నాయి. ఇవి టార్గెట్‌పై పడి పేలిపోయే ఆత్మాహుతి డ్రోన్లు. తక్కువ ఖర్చు.

# విద్యార్థులపై టీచర్ కాల్పులు.. ఒకరికి తీవ్రగాయాలు

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 21:** పశ్చిమ బెంగాల్‌లో ఒక ఉపాధ్యాయుడు కాల్పులు జరిపిన ఘటనలో ఒక విద్యార్థికి గాయాలయ్యాయి. కాల్పుల ఘట నకు సంబంధించి పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ముర్షిదాబాద్ జిల్లాలో తన ఇంటి బయట ఆడుకుంటున్న స్కూల్ విద్యా ర్థులపై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాల్పులు జరపడం కలకలం రేపింది. బనిపూర్ గ్రామంలో సమీర్ అనే ఉపాధ్యాయుడి ఇంటి పక్కన ఖాళీ స్థలం ఉంది. శుక్రవారం మధ్యాహ్నం పది పన్నెండు మంది విద్యార్థులు రోజులాగే ఆ ఖాళీ స్థలంలో క్రికెట్, ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారు. విద్యా ర్థులు ఆడుకుంటుం డగా బంతి సమీర్ ఇంటి తలుపుకు, గోడలకు పలుమార్లు తాకింది. దీంతో ఆగ్రహం చెందిన సమీర్ తన తుపాకీతో మైదానంలో ఆడుతున్న పిల్లల పైకి ఆరు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఒక విద్యార్థికి గాయాలయ్యాయి. తాము మైదానంలో ఆడుకుంటున్న సమయంలో బంతి సమీర్ ఇంటి గోడను తాకిందని, దీంతో ఆగ్రహం చెందిన ఉపాధ్యాయుడు తమ పైకి కాల్పులు జరిపాడని ఓ విద్యార్థి మీడియా ప్రతినిధులతో చెప్పాడు.

# మార్చినెలాఖరుకల్లా నక్సలిజం అంతం - అదే మా లక్ష్యం

## అస్సోంలో హోంమంత్రి అమిత్‌షా



**గువాహతి, ఫిబ్రవరి 21:** మార్చి 31 లోగా దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. 87వ సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ దళాలు కీలక పాత్ర పోషించాయని, అక్కడ రాళ్లు రువ్వే ఘటనలు పూర్తిగా అంతం అయ్యాయని వెల్లడించారు. మణిపూర్‌లోనూ జాతుల వైరంతో వచ్చిన హింసను ఆ దళాలు కట్టడి చేసినట్లు చెప్పారు. కేవలం మూడేళ్లలో మావోయిస్టుల వెన్ను విరిచినట్లు సీఆర్పీఎఫ్‌ను మంత్రి షా కీర్తించారు. సీఆర్పీఎఫ్‌పై నమ్మకంతో కాన్ఫిడెంట్‌గా చెబుతున్నానని, దేశంలో ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు నక్సల్ సమస్యను నిర్మూలించనున్నట్లు షా తెలిపారు. చత్తీస్‌ఘడ్‌తెలంగాణ బోర్డర్‌లో ఉన్న కర్రెగుట్టలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌ను చేపట్టిన దళాలపై మంత్రి షా ప్రశంసలు కురిపించారు. ఆ ఆపరేషన్‌లో గత ఏడాది ఏప్రిల్, మే మధ్య కాలంలో 31 మంది నక్సల్స్ మరణించారు. సుమారు 46 డిగ్రీల ఎండలో ఆ ఆపరేషన్ చేపట్టినట్లు చెప్పారు. నక్సల్స్ ఆధీనంలో ఉన్న ఆ కొండల్ని విముక్తి చేసేందుకు కేంద్ర రిజర్వ్ పోలీసులు దళాలు అత్యంత ధైర్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. పదేళ్ల క్రితం దేశంలో మూడు అతిపెద్ద హాట్‌స్పాట్ కేంద్రాలు ఉండేవని, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, ఈశాన్యంలో చొరబాటులు, చత్తీస్‌ఘడ్ అడవుల్లో నక్సలిజం పెద్ద సమస్యగా ఉండేవని, కానీ ఇప్పుడు ఆ ప్రాంతాలు ప్రగతి, శాంతికి సంకేతంగా మారాయన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 700 మంది సీఆర్పీఎఫ్, నక్సల్ ప్రాంతాల్లో 780 మంది, జమ్మూకశ్మీర్‌లో 540 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు మంత్రి వెల్లడించారు. వీరి త్యాగాల వల్ల ఒకప్పుడు హింసకు కేంద్ర బిందువులైన ఆ ప్రాంతాలు ఇప్పుడు శాంతియుతంగా మారాయన్నారు.

# సంక్షిప్తంగా..

## ట్రంప్ చైనా పర్యటన ఖరారు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటన ఖరారైంది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆయన మూడు రోజుల పాటు చైనాలో పర్యటించ నున్నారు. ఈ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ఉన్నత స్థాయి వాణిజ్య చర్చలు జరపనున్నారు. వైట్‌హౌస్ అధికారి అధికారికంగా పర్యటన తేదీలను ధ్రువీకరిం చారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న వాణి జ్య ఉద్రిక్తతలను తగ్గించి, ఆర్థిక సంబంధాలను చక్కదిద్దడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఇరు దేశాధినేతలు నేరుగా చర్చలు జరిపి కీలక అంశాలపై స్పష్టతకు రానున్నారు.

గత ఏడాది అక్టోబర్‌లో దక్షిణ కొరియాలో ఇరువురు నేతలు వాణిజ్య యుద్ధ విరమణకు తాత్కాలికంగా అంగీ కరించారు. ఆ ఒప్పందాన్ని పొడిగించే అంశంపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ విడుదల



**లండన్, ఫిబ్రవరి 21:** బ్రిటన్ రాజు చార్లెస్-3 సోదరుడు ఆండ్రూ మౌంట్‌బాటన్ విండ్సర్‌ను పోలీసులు విడుదల చేశారు. అమెరికా లైంగిక నేరగాడు జెఫ్రీఎప్‌స్టీన్‌కు బ్రిటన్ రహస్య పత్రాలను చేర వేయటంతోపాటు తన కార్యాలయాన్ని అసాంఘిక వ్యవహారాల కోసం వినియోగించుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగాలపై ఆండ్రూను థేమ్స్ వ్యాలీ పోలీసులు గురువారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దాదాపు 11 గంటలపాటు తమ అదుపులోనే ఉంచుకున్న పోలీసులు గురువారం విడుదల చేశారు. ఆండ్రూపై దర్యాప్తు కొనసాగుతుందని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆండ్రూకు చెందిన నార్‌ఫోక్ ఎస్టేట్‌లో సోదాలు పూర్తయ్యాయని, బెర్క్‌షైర్‌లోని కోటలో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు.

## గ్యాస్ ట్యాంకర్ పేలుడు: నలుగురు మృతి

శాంటియాగో, ఫిబ్రవరి 21: చిలీ రాజధాని శాంటియాగోలో భారీ ప్రమాదం సంభ వించింది. ద్రవ రూపంలో ఉన్న గ్యాస్‌ను తీసుకెళుతున్న ఒక ట్రక్కు బోల్తా పడి, నిమిషాల వ్యవధిలోనే భారీ శబ్దంతో పేలిపోయింది. ఈ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వివరాల ప్రకారం ట్రక్కు డ్రైవర్ అదుపు తప్పి వాహనాన్ని క్రాష్ చేయడంతో ఈ ప్రమాదం జరిగింది. మరణించిన వారిలో ట్రక్కు డ్రైవర్ కూడా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. స్థానిక గ్యాస్ కంపెనీ ఖిగాస్కోఖి కు చెందిన ఈ ట్రక్కు ప్రమాదానికి గురైన వెంటనే మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రతకు 150 నుంచి 200 మీటర్ల పరిధిలోని 50 వాహనాలు దెబ్బతిన్నాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## అధికారం కోసం ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించలేదు: మోహన్‌భగవత్



**మీరట్, ఫిబ్రవరి 21:** అధికారంకోసం రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ ఆవిర్భవించలేదని, మొత్తం హిందూ సమాజాన్ని జాగృతంచేసి హిందూత్వాన్ని ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఉద్భవించిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. శతాబ్దినగర్‌లోని మాధవ్‌కుంజ్‌లో 950 మందికిపైగా హాజరయిన జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆర్ఎస్ఎస్ ఏకులానికి మతానికి వ్యతిరేకం కాదని, సామాజికసమానత్వం కోరుతున్నదని అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ అదికారంకోసం పాకులాడలేదని, హిందూ సమాజానికి దిశా నిర్దేశంచేసిందని అన్నారు. జాతినిర్మాణంలో యువత విరివిగా పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సుప్రీం తీర్పు వెనుక విదేశీ ప్రయోజనాలు!

## - గ్లోబల్‌స్థాయిలో 10% సుంకాలు తక్షణమే అమలు - ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం



**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక విదేశీ ప్రయోజనాలున్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టంకింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే సెక్షన్ 122 కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు.తాను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తానని పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుందంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉందని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా అన్న ప్రశ్నకు కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుందని ట్రంప్ దాటవేశారు.

# అజిత్‌పవార్ మృతిలో కుట్రకోణం

## రామ్మోహన్‌నాయుడు రాజీనామాచేయాలని రోహిత్‌పవార్ డిమాండ్

**ముంబయి, ఫిబ్రవరి 21:** మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణానికి కారణమైన విమాన ప్రమాదంపై రాజకీయ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అప్పటి వరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. జనవరి 28న బారామతి వద్ద జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించిన సంగతి తెలిసిందే. ప్రమాదానికి గురైన విమానం వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థకు చెందినదని, ఈ సంస్థతో విమానయాన మంత్రికి చెందిన రాజకీయ పార్టీకి మధ్య సంబంధాలు ఉన్నాయని రోహిత్ పవార్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో నిష్పక్షపాత విచారణ జరగాలంటే మంత్రి పదవిలో ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదం వెనుక రాజకీయ లేదా వ్యాపార పరమైన కుట్ర ఉండవచ్చని రోహిత్ పవార్ అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన కంపెనీని కొందరు శక్తివంతులు కాపాడుతున్నారు. ఇందులో డీజీసీఏ అధికారుల ప్రమేయం కూడా ఉండే అవకాశం ఉంది. ఈ కేసులో న్యాయం జరగాలంటే ప్రధాని మోదీ, అమిత్ షా స్వయంగా దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రమాద సమయంలో విమానాన్ని నడిపిన కెప్టెన్ సుమిత్ కపూర్ గతంలో మద్యం సేవించినందుకు మూడేళ్ల పాటు సస్పెన్షన్‌కు గురయ్యారని, అటువంటి వ్యక్తికి విమాన బాధ్యతలు ఎలా అప్పగించారని రోహిత్ ప్రశ్నించారు.

# సుంకాలతో అమెరికా ఖజానాకు రూ.26 లక్షలకోట్లు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అమెరికా ఫస్ట్ ఆర్థిక విధానాలు ఆ దేశ వాణిజ్య ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. ఇతర దేశాల నుంచి వచ్చే వస్తువులపై ఆయన విధించిన భారీ సుంకాల వల్ల గత ఏడాది కాలంలో అమెరికా ఖజానాకు అక్షరాలా 287 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 26 లక్షల కోట్లు) అదనపు ఆదాయం సమకూరింది. 2024 ఏప్రిల్‌లో భారత్ సహా పలు దేశాలపై సగటున 17 శాతం వరకు సుంకాలు విధించడంతో, గతంతో పోలిస్తే పన్నుల రాబడి ఏకంగా మూడు రెట్లు పెరిగింది. 1932 తర్వాత అమెరికా చరిత్రలో ఇవే అత్యంత కఠినమైన పన్ను విధానాలని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ సుంకాల వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం మాత్రం పాక్షికంగానే నెరవేరింది. అమెరికాకు ఇతర దేశాలతో ఉన్న వాణిజ్య లోటు గణనీయంగా తగ్గి, 2009 నాటి కనిష్ట స్థాయికి చేరుకున్నప్పటికీ, స్థానిక తయారీ రంగం మాత్రం ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. సొంత దేశంలో పరిశ్రమలు పెరిగి ఉద్యోగాల కల్పన జరుగుతుందని ట్రంప్ ప్రభుత్వం భావించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆటోమొబైల్ పరిశ్రమపై ఈ పన్నుల ప్రభావం తీవ్రంగా పడటంతో ఆ రంగం ఒత్తిడికి లోనవుతోంది. మరోవైపు, ఈ పన్నుల భారం అంతిమంగా అమెరికా సామాన్య ప్రజల జేబులకే చిల్లు పెట్టింది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకడంతో, ఒకానొక దశలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయికి చేరింది. సుమారు 51 శాతం మంది ప్రజలు ఈ సుంకాల వల్ల తమ




జీవనం భారమైందని వాపోతున్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా సుప్రీంకోర్టు తాజాగా ట్రంప్ తీసుకున్న కొన్ని ఏకపక్ష నిర్ణయాలను కొట్టివేయడం వాణిజ్యసంస్థలకు పెద్ద ఊరటనిచ్చింది. అలాగే తమనుంచి వసూలుచేసిన సుంకాలను రికవరీచేసుకునేందుకు తిరిగి కోర్టులను ఆశ్రయించనుండటం ట్రంప్‌నకు ఎదురవుతున్న అతిపెద్ద సవాల్ అనే చెప్పాలి.

# డ్రగ్స్‌పై ఈగల్ టీం ఉక్కుపాదం

**● డ్రగ్స్ నియంత్రణలో 96 నిరోధాత్మక నిర్బంధాలు అమలు ● రూ.9.11 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం ● విద్యా సంస్థల్లో 40 వేలకు పైగా ఈగల్ క్లబ్బులు ఏర్పాటు ● వార్షిక నివేదిక విడుదలచేసిన ఐజి ఆరే రవికృష్ణ**

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: డ్రగ్స్‌పై ఈగల్ టీం ఉక్కుపాదం మోపుతోందని ఈగల్ ఐజీ ఆరే రవికృష్ణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈగల్ టీం వార్షిక నివేదికను ఈగల్ ఐజి ఆరే రవికృష్ణ వెల్లడించారు. 2024 సెప్టెంబర్‌లో తమిళనాడులో నిర్వహించిన సమావేశంలో గంజాయి సాగుకు ఎపి కేంద్రంగా ఉందని చర్చించగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు ఉండకూడదని అప్పుడే నిర్ణయం తీసుకున్నామని వివరించారు. "ఆపరేషన్ చైతన్యం" పేరుతో ప్రజల్లో అవగాహన తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎపిలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామని చెప్పారు. ఇప్పుడు దేశస్థాయిలో ఎపికి మంచి పేరు వచ్చిందని ఐజీ రవికృష్ణ చెప్పారు. గంజాయిని ఎలా కంట్రోల్ చేశారని మీటింగ్‌లలో అడుగుతున్నారని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ బారినపడకుండా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. రైళ్లలో గంజాయి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. పొగాకు రహిత విద్యాసంస్థల కార్యక్రమం, 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని అన్నారు. మీ ప్రాంతాల్లో గంజాయి సరఫరా



ఉంటే 1972కి కాల్ చేయాలని ప్రజలను ఐజి కోరారు. గతంలో డ్రగ్స్‌లో పట్టుబడిన వారు పద్ధతి మార్చుకుంటే సురక్షితంగా ఉంటారని, కానీ మారకపోతే నిఘా ఉంటుందని ఐజీ రవికృష్ణ హెచ్చరించారు. ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదైతే విద్యార్థుల భవిష్యత్ అంధకారం అవుతుందని, ప్రతి కేసును ఛాలెంజ్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. దేశం పట్ల గౌరవం ఉన్నవారు డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని ఆయన సూచించారు. తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తున్నామని, విద్యార్థులు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని ఐజీ రవికృష్ణ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 13000 కాల్స్ వచ్చాయని వెల్లడించారు.

ప్రభుత్వం ఈగల్ టీమ్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తోందన్నారు. రాష్ట్రంలో జీరో డ్రగ్స్, గంజాయి తమ ధ్యేయమని ఐజి రవికృష్ణ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నెట్‌వర్క్‌ను బ్రేక్ చేశామని, ఒడిశా నుంచి గంజాయి సరఫరా అవుతోందని తెలిపారు. ఇప్పటి వరకు పొగాకు నియంత్రణలో భాగంగా 45,200 దుకాణాలను తనిఖీ చేసి, 47,441కేసులు నమోదుచేసి, రూ.72,92,000 జరిమానా విధించామని వివరించారు. డ్రగ్స్ నియంత్రణలో 96 నిరోధాత్మక నిర్బంధాలు అమలు చేసి, ఆర్థిక దర్యాప్తుల ద్వారా 9 కోట్ల 11 లక్షల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. విద్యా సంస్థల్లో 40 వేలకు పైగా ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేశామన్నారు. 35 వేలకు పైగా అవగాహన కార్యక్రమాల ద్వారా 20 లక్షల విద్యార్థులను చైతన్యపరిచామని చెప్పారు. 1,12,400 కిలోల గంజాయిని శాస్త్రీయ విధానంలో దహనం చేశామన్నారు. 1836 ఎన్‌డిపిఎస్ కేసులు నమోదు చేసి, 46,011 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. 4760 మంది నిందితులను అరెస్ట్ చేసి, 770 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఐజి రవికృష్ణ వివరించారు.

# నేతన్నకు వెంకన్న దీవెన

**ఆప్కోతో టిటిడి ఒప్పందం**

**కండువాలు, దుశ్శాలువాలు, ఇతర వస్త్రాల పంపిణి చేయాలని ఆర్డర్**

**నేతన్నలకు 365ల రోజుల ఉపాధి కల్పనలో మరో ముందుడగు**

**చేనేతలకు మేలు కలిగేలా టిటిడి ఆర్డర్ : మంత్రి సవిత హర్షం**

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: చేనేత రంగ అభివృద్ధికి, ఆప్కో బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పన లక్ష్యంగా పలు సంస్థలతో ఆప్కో ఒప్పందం చేసుకుంటోంది. దీనిలో భాగంగా



టిటిడితోనూ ఆప్కో ఒప్పందం చేసుకుంది. కలియుగ దైవం తిరుమల వెంకన్న స్వామిని దర్శించుకునే భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్‌లు టిటిడికి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు టిటిడి మార్కెటింగ్ శాఖ నుంచి ఆర్డర్ కాపీ ఆప్కోకు వచ్చింది. టిటిడి నుంచి ఆప్కో కు ఇటువంటి ఆర్డర్ ఇదే మొదటిసారి కావడం విశేషం. తిరుమలకు విచ్చేసే విఐపిలకు వెంకన్న ప్రత్యేక దర్శనంతో వేద పండితులు వేదాశ్వీరచనం కూడా అందజేస్తుంటారు. వేదాశీర్వచనం చేసే సమయంలో భక్తులకు తీర్థప్రసాదాలు, స్వామి చిత్రపటంతో పాటు కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్‌లు అందజేయడం సంప్రదాయంగా వస్తోంది. దీనిలో భాగంగా కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్‌లు సరఫరా చేయాలని ఆప్కోకు టిటిడి మార్కెటింగ్ అధికారులు ఆర్డర్ ఇచ్చారు. మొదటి విడతగా 3 వేల కండువాలు, అయిదు వేల దుశ్శాలువాలు, 90 వేల కాటన్ అప్పర్‌లు, 75 వేల కాటన్ బ్లౌజ్‌లు తిరుమల దేవస్థానానికి సరఫరా చేయాలని ఆ ఆర్డర్‌లో టిటిడి అధికారులు పెర్కొన్నా రు. టిటిడికి అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్‌లపై ఓం నమో వేంకటేశాయ అని తెలుగులో, సంస్కృతంలో ముద్రించాలని టిటిడి స్పష్టం చేసింది.

**ఆప్కో చరిత్రలో మొదటిసారి టిటిడి ఆర్డర్**

భక్తులకు అందజేసే కండువాలు, శాలువాలు, కాటన్ బ్లౌజ్‌లు సరఫరా బాధ్యత గతంలో తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌కు ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంలో భాగంగా టిటిడి నుంచి ఆప్కోకు ఆర్డర్ వచ్చేలా చేసిన కృషి ఫలించింది. ఈ అవార్డు రావడంలో మంత్రి సవిత, అధికారులు పాత్ర మరువలేనిది. ఆప్కో ఏర్పడి 51 ఏళ్లలో మొదటిసారి టిటిడి నుంచి ఆర్డర్ రావడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా నేతన్నలకు నిత్యం ఉపాధి కల్పించే దిశగా కో ఆప్టెక్స్, టాటా, తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఆర్డర్‌తో రాష్ట్రంలో చేనేతలకు మరింత ఉపాధి లభించనుందని చేనేత సంఘాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు, టిటిడికి ధన్యవాదాలు తెలియజేశాయి.

**చేనేతకు వెంకన్న దీవెన: మంత్రి సవిత**

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి, ఆర్థిక భరోసా కూడిన జీవనం అందించాలన్న సిఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేతన్నలకు ప్రయోజనాలు కలిగేలా పథకాలు రూపొందిస్తున్నామని, పలు ఒప్పందాలు కూడా చేసుకుంటున్నామని వెల్లడించారు. ఆప్కో చరిత్రలో మొదటిసారి టిటిడితో ఒప్పందం చేసుకోవడం ఆనందకర విషయమన్నారు. టిటిడి ఆర్డర్ నేతన్నలకు వెంకన్న దీవెన వంటిదన్నవారు. టిటిడి, ఆప్కో ఒప్పందం కుదురడంలో ముఖ్యభూమిక పోషించిన చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అభినందించారు. ఎపి నేతన్నలకు మేలు కలిగేలా నిర్ణయం తీసుకున్న టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

## దేవుడితో వైసిపి నాయకులకు పరాచికాలా?

**- మంత్రి సంధ్యారాణి మండిపాటు**



విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డికి, వైసిపి నేతలకు దేవుడంటే భక్తి లేదు, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్కేలేదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆరోపించారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి వైసిపి నేతలు దిగజారారని మండిపడ్డారు. ఒకటి కాదు, రెండు కాదని, వందలాది దాడులు హిందూ దేవాలయాలపై జగన్ పాలనలో పదేపదే ప్రతిరోజు జరుగుతుండేవి అని మంత్రి పేర్కొన్నారు. దోషులను శిక్షించకుండా హిందువులకు మనోధైర్యం ఇవ్వకుండా, ఈ ఘటనలు ఖండిస్తున్నామని కూడా చెప్పకుండా ఐదేళ్లు జగన్ రెడ్డి హిందూ వ్యతిరేక విధానాలు కొనసాగించాడని ఆరోపించారు. వైసిపి హయంలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయి. ముఖ్యమంత్రిగా ఒక్కరోజు కూడా వెళ్లి జగన్మోహన్‌రెడ్డి పరిశీలించలేదన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి సతీసమేతంగా పట్టు ఇవ్వకుండా హిందూ సంప్రదాయాలను కాలరాశాడు. అన్యమతస్థుడైన జగన్ రెడ్డి ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా తిరుమల పర్యటించడం, స్వామి వారికి తాను ఒక్కడే పట్టు వస్త్రాలు ఇవ్వడం దారుణమని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

## ఇందాపూర్ డెయిరీ ముసుగులో హెరిటేజ్‌కి టిటిడి నిధులు దోచిపెట్టింది

**- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి**



విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఇందాపూర్ డెయిరీ ముసుగులో హెరిటేజ్‌కి టిటిడి నిధులు దోచిపెట్టిందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆరోపించారు. ఇది నిజం కాకపోతే, ఇందాపూర్ కోసం టిటిడి టెండర్ నిబంధనలు మార్చింది అబద్ధమైతే, సభలో ప్రభుత్వం చర్చకు రావాలని సవాల్ చేశారు. అసలు హెరిటేజ్ కోసం అవినీతి చేయకపోయి ఉంటే, ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సోమవారమైనా చర్చకు సిద్ధం కావాలని స్పష్టం చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ సంబంధంపై సభలో చర్చ జరపడానికి మండలి ఛైర్మన్ వద్ద అంగీకరించి, మళ్లీ ఎందుకు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. తిరుమల లడ్డూల్లో కల్తీ నెయ్యి వినియోగంపై ఎవరూ ఫిర్యాదు చేయకపోయినా చంద్రబాబే స్వయంగా ఎన్డీఏ సమావేశంలో మాట్లాడి రాజకీయ లబ్ధికి ప్రయత్నించారని గుర్తు చేశారు. కట్టుకథలు, అబద్ధాలతో ఎంతోకాలం నిజాన్ని దాచలేరని, డైవర్షన్ కోసం దేవుడిని రాజకీయాల్లోకి లాగడం ఇకనైనా ఆపాలని అప్పిరెడ్డి తేల్చి చెప్పారు.

## బొత్సకు రాజీనామా చేసే దమ్ముందా?



విజయనగరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు, ఆ పార్టీ ఎమ్మెల్సీలకు రాజీనామా చేసే దమ్ముందా అని టిడిపి విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ విజయనగరం అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, ఎమ్మెల్యేలు లోకం మాధవి, ఎకావలి గ్రీష్మ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ ప్రశ్నించారు. హిందుత్వమన్నా హిందువుల మనోభావాలన్నా వైసిపికి ఏ మాత్రం గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలిలో వైసిపి ఎమ్మెల్సీల తీరుపై కూటమి ప్రతినిధులు తీవ్రంగా స్పందించారు. శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్సీల ప్రవర్తనను దుయ్యబట్టారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం టిడిపి హయాంలో ఎంత నాణ్యతగా ఉండేదో, వైసిపి ఉన్నప్పుడు ఎలా ఉందో శ్రీవారి భక్తుల్లో ఏ ఒక్కరిని అడిగినా చెప్తారని పేర్కొన్నారు. వైసిపి పాలనలో లడ్డూ నాణ్యత విషయంలో ప్రతి భక్తుడూ ఆందోళన చెందాడని కూటమి ప్రతినిధులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. తిరుపతి లడ్డూను ఎవరిచ్చినా దేవుడి క్యాలెండరును అందించినా చెప్పులు తీసేసి మరీ అందుకుంటామని, కుర్చీలో కూర్చొన్నామంటే, లేచి నిల్చొని ఆ ప్రసాదం తీసుకుంటామన్నారు. అలాంటిది "కౌన్సిల్‌లో వైసిపి ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లతో స్వామి వారి చిత్రపటాన్ని పట్టుకుని దేవుడిని రాజకీయం చేశారని ఆక్షేపించారు. అబద్ధాలను నిజం చేయడంలో బొత్స దిట్ట అని విమర్శించారు. కొత్త వాళ్లెవరైనా ఆయన మాటలు వింటే నిజమనుకుంటారని, అంత కన్విన్స్ చేసేలాగా బొత్స మాట్లాడతారని అపహాస్యం చేశారు. వైసిపి ఎమ్మెల్సీలు కౌన్సిల్‌లో చేసిన రాద్ధాంతం ఏమిటనేది ఫొటోలు, వీడియోలతో సహా చూపించామని దమ్ముంటే వైసిపి ఎమ్మెల్సీలంతా రాజీనామా చెయ్యగలరా అని సవాల్ చేశారు. పవిత్ర వేదికలను కౌరవ సభగా మార్చేస్తున్నారని ఆరోపించారు. మండలిలో బొత్స మాట్లాడినవన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరిందని విమర్శించారు. కూటమి నాయకులు ప్రసాదుల ప్రసాద్, గంటా రవి తదితరులు పాల్గొన్నారు.

## పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశం**

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ కార్యక్రమాలతో పాటు ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు విద్యుత్ సంస్థలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పిఎం సూర్యగర్, పిఎం కుసుమ్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దేశం మొత్తం ఒక కోటి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు లక్ష్యంగా ఉంటే, రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాలు మరింత వేగవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పిఎం సూర్యఘర్ పథకంలో ఇప్పటి వరకు 98,433 గృహ సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలు స్థాపించబడి, 329.67 మెగావాట్ల సామర్థ్యం సాధించినట్లు సిఎస్ తెలిపారు. గృహ వినియోగదారులకు సమయానికి లబ్ధి చేకూరేలా నెట్ మీటరింగ్



అనుమతులు, సరఫరాదారులతో సమన్వయం, సబ్సిడీ విడుదల ప్రక్రియలను వేగవంతం చేయాలని జిల్లా పరిపాలన యంత్రాంగానికి, డిస్కమ్‌లకు ఆదేశించారు. పిఎం కుసుమ్ కాంపోనెంట్‌సి (ఫీడర్ లెవెల్ సోలరైజేషన్)కు సంబంధించి రాష్ట్రంలోని అన్ని డిస్కమ్‌ల పరిధిలో సుమారు 1,162.8 మెగావాట్ల పీక్ సామర్థ్యంతో 1,119కి పైగా వ్యవసాయ ఫీడర్ల సోలరైజేషన్‌కు ఎంపిక చేయటం జరిగిందని, దాదాపు 2 లక్షల 90 వేల వ్యవసాయ పంప్‌సెట్లకు మేలు చేకూరనుందని, ఈ ప్రాజెక్టులు ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్, ఎపిఎస్‌పిడిసిఎల్ సంస్థల ద్వారా ఎంపానెల్ చేయబడిన సౌర విద్యుత్ అభివృద్ధి సంస్థలతో అమలు చేయబడుతున్నాయని సిఎస్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వినియోగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గృహ వినియోగదారులు, రైతులపై విద్యుత్ భారం తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, స్థిరమైన పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధిని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సిఎస్ తెలిపారు. రాష్ట్రం నిర్దేశించిన పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను నిర్ణీత కాల వ్యవధిలో సాధించేందుకు జిల్లా పరిపాలన, డిస్కమ్‌లు, సంబంధిత సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రతిస్థాయిలో బాధ్యతను కట్టుదిట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లతో పాటు ఎపి ట్రాన్స్‌కో జెఎండి జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి ఎల్.శివశంకర్, ఎపిఇపిడిసిఎల్ సిఎండి ఐ.పృథ్వీ తేజ్, ఇన్‌చార్జ్ ఎండి ఎపి జెన్‌కో, ఎపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్ ఎండి ఎం.కమలాకర్ బాబు, విద్యుత్ సంస్థల ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి కూటమి ప్రభుత్వ భరోసా

**● చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి ● వినూత్న పథకాలు, భారీ నిధుల కేటాయింపు ● శాఖమూరులో రూ.15 కోట్లతో ఎపి చేనేత హస్తకళల మ్యూజియం ● మంగళగిరిలో రూ.22.35 కోట్లతో చేనేత పార్క్ ఏర్పాటు ● పిఠాపురంలో చేనేత అభివృద్ధి కోసం రూ.15 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్ట్**

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేనేత కార్మికుల సంక్షేమం, వృత్తి వికాసం కోసం పలు వినూత్న పథకాలను అమలు చేస్తోందని చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి.రేఖారాణి తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న, రాబోయే కాలంలో చేపట్టబోయే కీలక పథకాల వివరాలను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2026 నుండి అమలులోకి రానున్నదని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం 2026 27 బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించిందన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి రూ.25వేలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నామని, బడ్జెట్లో సంవత్సరానికి రూ.250 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రూ.100 కోట్లతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్ట్ ద్వారా నాణ్యమైన నూలు సరఫరా, ఆధునిక డిజైన్లు, హామీ వేతనం, క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ ట్రేసబిలిటీ సౌకర్యం కల్పిస్తామన్నారు. విశాఖపట్నం- భీమిలి బీచ్ రోడ్డులోని తిమ్మాపురంలో రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తున్నారన్నారు. దీని ద్వారా ఒడిఒపి, జిఐ ట్యాగ్ ఉన్న ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యం అని అన్నారు. పారదర్శకత కోసం ఈ ఏడాది మార్చి 2 నుండి సహకార సంఘాల ఉత్పత్తులను ఆప్కో ద్వారా సేకరించి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా క్లస్టర్ మంజూరైందన్నారు. తద్వారా 10,114 మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 2024-26 సంవత్సర కాలంలో దాదాపు రూ.246.41 కోట్ల విలువైన నూలును సబ్సిడీ ధరలకు సరఫరా చేయడం జరిగిందని అన్నారు.

అమరావతిలోని శాఖమూరులో రూ.15 కోట్లతో ఎపి చేనేత హస్తకళల మ్యూజియం, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో చేనేత పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో నిధులు విడుదలవుతాయని కమిషనర్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో చేనేత అభివృద్ధి కోసం రూ.15 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. చేనేత రంగాన్ని లాభసాటిగా చేసి కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జి.రేఖా రాణి పేర్కొన్నారు.

## అప్పులపై ప్రభుత్వావన్నీ పచ్చి అబద్ధాలు

**- వైసిపి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్**

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతూ సభా హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ధ్వజమెత్తారు. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో పాటు, అప్పులపై సభ సాక్షిగా తప్పుడు సమాచారమిచ్చిన వారిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని కూటమి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు పూర్తిగా అవాస్తవమని ఎమ్మెల్సీ కొట్టిపారేశారు. బడ్జెట్‌తో పాటు ఇచ్చే వాల్యూమ్ 6బుక్‌లెట్‌లో అప్పుల పూర్తి వివరాలు ఉంటాయని, కానీ, తాము చేసే విచ్చలవిడి అప్పులు బయటపడకూడదనే ఉద్దేశంతో ఈసారి ఆ బుక్‌లెట్‌నే ప్రభుత్వం అచ్చు వేయలేదని చెప్పారు. 20 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేసిన రూ.3.17 లక్షల కోట్ల అప్పు ఏమైందని నిలదీశారు. ఈ అప్పులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయిని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు చేసిన నీచమైన రాజకీయాలు ఇప్పుడు బయట పడ్డాయని, బూట్లు వేసుకుని స్వామివారి ఫొటో ముందు పూజ చేసిన చంద్రబాబే అసలైన అపచారానికి పాల్పడ్డారని, స్వామివారి పవిత్రతను దెబ్బతీసినందుకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ భూమిలో ప్రార్థనా మందిరం

**● నిర్మాణం చట్టం విరుద్ధం ● తొలగించాలంటున్న రెవిన్యూ అధికారులు ● నంద్యాల జిల్లా చాబోలులో ఉద్రిక్తత**

నంద్యాల సిటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: నంద్యాల మండలం చాబోలు గ్రామ పరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 28లో 4.18 ఎకరాల సుమారు రూ.కోట్ల విలువగల ప్రభుత్వ భూమిపై నెలకొన్న వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. ఓ వర్గం నాయకులు ప్రార్థనల కోసం తాత్కాలికంగా షెడ్డు ఏర్పాటు చేశామని చెబుతుండగా, మరోవైపు రెవెన్యూ అధికారులు ఇది స్పష్టమైన ఆక్రమణేనని వాదిస్తున్నారు. చట్టవిరుద్ధంగా ప్రభుత్వ భూమిలో మసీదు ఏర్పాటు సరికాదని ఈ రోజే వెంటనే ఖాళీ చేయాలని రూరల్ తహసీల్దార్ శ్రీవాణి స్పష్టం చేయగా, గ్రామంలో ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురయ్యాయని, వాటిని తొలగించి ఇక్కడికి రావాలని, అంతవరకు ఈ కొత్త ప్రార్థనా మందిరంలోనే ప్రార్థనలు నవాజ్ చేసుకుంటామని వాదనకు దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

ఈ వ్యవహారంపై నంద్యాల రూరల్ తహసీల్దార్ శ్రీవాణి శనివారం మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 28లో మొత్తం 4 ఎకరాలు 18 సెంట్లు వాగు పోరంబోకు భూమి ఉందని, అందులో సుమారు రెండు ఎకరాల్లో అనధికారికంగా ఓ వర్గం మైనార్టీ నాయకులు ప్రార్థనల కోసం షెడ్డు నిర్మించిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. మైనర్ ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించామని, అలాగే, అనధికారంగా షెడ్డు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ శ్రీవాణి చెప్పారు. పోలీసుల సమక్షంలో షెడ్డును కూల్చివేయడం ఖాయమని రూరల్ తహసీల్దార్ హెచ్చరించారు. వాగు పోరంబోకు భూమి ప్రభుత్వ ఆస్తి అని ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని. మతపరమైన అంశంగా కాకుండా, ఇది పూర్తిగా భూసంరక్షణకు సంబంధించిన విషయం అన్నారు.

**భారీ పోలీసు బందోబస్తు**

ప్రభుత్వ స్థలంలో మసీదు నిర్మాణం వద్ద రెవిన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా సిఐ ఈశ్వరయ్య, టూ టౌన్ సిఐ అస్రాఫ్ బాషాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు సంఘటన స్థలంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రత చర్యలు చేపట్టి అప్రమత్తమయ్యారు.

## ఇంధన రంగంలో మరిన్ని పెట్టుబడులు

**24న విజయవాడలో ఇన్వెస్ట్‌మెంట్ బజార్: సిఎస్ వెల్లడి**

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా ఇంధన సంరక్షణ, సమర్థ ఇంధన వినియోగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ రంగంలో పెట్టుబడులను మరింత విస్తరించేందుకు ఫిబ్రవరి 24న విజయవాడలో "ఇన్వెస్ట్‌మెంట్ బజార్" నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సిఎస్ శనివారం వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎండి ఎపిజెన్‌కో, సిఎండి ఎపిసిపిడిసిఎల్, సిఇఓ ఎపిఎస్ఇసిఎం పి.పుల్లారెడ్డి, జెఎండి ఎపిట్రాన్స్‌కో జి.సూర్య సాయి ప్రవీణ్‌చంద్, సిఎండి ఎపిఎస్‌పిడిసిఎల్ ఎల్.శివశంకర్, సిఎండి ఎపిఇపిడిసిఎల్ ఐ.పృథ్వీతేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ పరిశ్రమలు, బ్యాంకులు, సాంకేతిక సంస్థలు, విధాన నిర్ణేతలను ఒక వేదికపైకి తీసుకువచ్చి ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్టులలో మరిన్ని పెట్టుబడి అవకాశాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ బజార్ రాష్ట్రంలో ఇంధన సామర్థ్య పెట్టుబడులకు దిశానిర్దేశం చేసే కీలక వేదికగా నిలుస్తుందని సిఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మార్గదర్శకత్వంలో అమరావతిని ఇంధన సామర్థ్య పెట్టుబడుల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని సిఎస్ తెలిపారు. సుస్థిర పారిశ్రామికాభివృద్ధి కోసం అత్యుత్తమ విధానాలు, వినూత్న ఆర్థిక నమూనాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎంఈలకు ఆర్థిక. విధాన ప్రోత్సాహకాలు అందించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సిఎస్ తెలిపారు. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" నుంచి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇ) చేపట్టిన ఎనర్జీ ఎఫిషియెన్సీ ఫైనాన్సింగ్ ప్లాట్‌ఫామ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఇన్వెస్ట్‌మెంట్ బజార్ నిర్వహించబడుతుందని సిఎస్ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రాజెక్ట్ డెవలపర్లు, ఎనర్జీ సర్వీస్ కంపెనీలు, బ్యాంకులు, పరికర తయారీ సంస్థలు పాల్గొని ఆర్థిక, సాంకేతిక అవకాశాలను అన్వేషించనున్నట్లు సిఎస్ పేర్కొన్నారు. ఎపిఎస్ఇసిఎం సిఇఓ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ 50కు పైగా పరిశ్రమల ప్రతినిధులు, బ్యాంకర్లు, ఉన్నతాధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పారిశ్రామిక, మున్సిపల్, భవన మరియు వ్యవసాయ రంగాలలో రాష్ట్రం చేపట్టిన ఇంధన సామర్థ్య కార్యక్రమాల గురించి ఈ వేదికపై వివరించనున్నట్లు తెలిపారు. కేస్ స్టడీలు, ఇఎస్‌సిఓ మోడల్‌పై ప్రజెంటేషన్లు, ఉత్తమ చర్యలు తదితర అంశాలపై



## గౌరీనాయుడుకు కళాశ్రీ పురస్కారం

లక్కవరపుకోట (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, కిత్తన్నపేట యువ రచయిత డాక్టర్ కిలారి గౌరి నాయుడుకి విజయవాడలో ఘనసత్కారం జరిగింది. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక సభలో ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి విల్సన్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, బోండా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు తదితరులు గౌరీ నాయుడుకి కళాశ్రీ పురస్కారం ప్రదానం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో సాంకేతిక సమాజంలో, కృత్రిమ మేధస్సు ప్రవాహంలో తెలుగుజాతి ప్రకాశమే ధ్యేయంగా, అక్షరాన్ని ఆయుధంగా మలచి సాహిత్య కృషి చేస్తున్న గౌరీ నాయుడు కృషిని తెలుగు రక్షణ వేదిక అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ప్రశంసించారు. మానవీయ విలువలే పునాదిగా తెలుగు భాషా, సాహిత్య, సాంస్కృతిక కళా రంగాలలో రెండు దశాబ్దాలుగా గౌరీ నాయుడు చేస్తున్న విశేష కృషికి గుర్తింపు లభించడం పట్ల సాహితీవేత్తలు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దలు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ సాహిత్య కృషిని గుర్తించి కళాశ్రీ పురస్కారం ప్రదానం చేసినందుకు సంస్థ కార్యవర్గ సభ్యులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు

విజయవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు పార్టీ పిఎసి చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో మమేకమై సభ్యత్వ నమోదును విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక కృషి పెట్టాలని స్పష్టం చేశారు. సమష్టిగా రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని భారీగా సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్లు వెల్లడించారు. కొత్త సభ్యుల చేరికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని పిలుపునిచ్చారు.



## లక్ష్య సాధనకు ఆంగ్ల భాష కీలకం:ఎమ్మెల్యేలు పల్లా, వంశీకృష్ణ

**గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**

మాతృభాషపై మమకారం ఉంటూనే, ఉన్నత లక్ష్యాల సాధనకు ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంతో అవసరమని గాజువాక, విశాఖ దక్షిణ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గాజువాకలో ఖిటీచింగ్ ఫిష్ స్పోకెన్ ఇంగ్లీష్ అకాడమీఖి రెండో బ్రాంచ్‌ను వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశాఖకు ఐటీ సంస్థలు పెద్ద ఎత్తున వస్తున్న తరుణంలో యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడగలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సునీల్ కుమార్, శ్రీలక్ష్మి కుడిపూడి తదితరులు పాల్గొన్నారు.








విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త


## భవిష్యత్తులో మధ్య తరగతి వర్గాలకు ఎంఐజి గృహ సముదాయం

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



భవిష్యత్తులో మహా విశాఖ నగరంలో మధ్య తరగతి ఆదాయ వర్గాలకు ఎం ఐ జి గృహ సముదాయలను చేపట్టబోతున్నట్టు వియంఆర్‌డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. నోవాటెల్ హోటల్ ఆవరణలో టీవీ9 ఆధ్వర్యంలో జరిగిన స్వీట్ హోమ్ రియల్ ఎస్టేట్ ఎక్స్పో కార్యక్రమంలో రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ, సెర్ప్, ఎన్ ఆర్ ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఏర్పాటుచేసిన స్టాల్ ను ప్రారంభించిన తదుపరి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, దీంతో అనేక ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. అలానే భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించేలా రూ 175 కోట్లతో 7 ప్రధాన రహదార్లు నిర్మాణం త్వరలోనే పూర్తిచేస్తున్నామని తెలిపారు. అలానే 9 జిల్లాలతో కలిసిన విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటున్నారని, తద్వారా విశాఖ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అలానే విశాఖ పరిసరాల్లో వి ఎం ఆర్ డి ఎ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండేలా పలు వెంచర్లు అందుబాటులో ఉంచమని, ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. కార్యక్రమంలో పలువురు వి ఎం ఆర్ డి ఎ సిబ్బంది పాల్గొన్నారు.

## సంకల్ప కళా గ్రామంలో విజయవంతంగా ముగిసిన కార్యశాల

- నేవీ ఫ్లీట్ రివ్యూ ప్రతినిధులతో మూడవరోజు
- పర్యావరణ హితంగా జీవించుదాం అన్ని ప్రతినిధులు
- 50 దేశాల నావికాదళ ప్రతినిధులను ఆకట్టుకున్న సంకల్ప

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



భారతీయ నౌకదళం విశాఖపట్నం నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్రివ్యూ లో భాగంగా మూడవరోజు పెందుర్తి మండలం పినగాడి గ్రామానికి చేరువలో సంకల్ప కళ గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఉన్న పలువురు నావికాదళ అధికారుల కుటుంబీకులు పాల్గొన్నారు.నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్టర్న్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంకల్ప కళ గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యే చేనేత వస్త్రాలు, ప్రకృతి ఆధారంగా తయారు చేస్తున్న లక్క బొమ్మలు, పురాతన పద్ధతిలో ఆరోగ్యకరంగా ఎద్దు, కట్టె గానుగతో తయారు చేస్తున్న నూనెలును పరిశీలించారు. అలాగే సంకల్ప కళా గ్రామంలో సహజంగా పురాతన పద్ధతిలో పండించి తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం, దంచడం వంటి పనులను వారు కూడా ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు, అలాగే వాటితో దించి, విసిరి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజరంగులతో టై అండ్ డై వర్క్ షాప్ లో పాల్గొని వివిధ రకాల ఆకృతల్లో దుస్తులను నేయడం, రంగులు అద్దడం, వస్త్రాలు కుట్టడం చూసి తెలుసుకున్నారు. అనంతరం ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ఆరగించారు. ఈ కార్యక్రమంలో నావికాదళ ఉన్నతాధికారుల సతీమణులు, పిల్లలు పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల కార్యక్రమాలను సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల వర్మ, ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్. వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం కార్యదర్శి జెవి రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ , జనరేషన్ యువ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. సంకల్పకళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు ఆయన సతీమణి పార్వతి, సిబ్బంది అలుపెరుగకుండా పూర్తి స్థాయిలో కృషి చేశారు.



### ఆంధ్ర యూనివర్సిటీలో

## ఆగని విద్యార్థి సంఘాల రగడ

- విద్యార్థి సంఘాలతో సమావేశానికి ప్రత్యేక కమిటీ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఆంధ్రా యూనివర్శిటీలో విద్యార్థి సంఘాల మధ్య ఉద్రిక్తత ఇంకా కొనసాగుతుంది. శనివారం ఉదయం ఏబీవీపీ విద్యార్థులు ఏయూ ప్రధాన గేటు వద్ద తనకు న్యాయం చేయాలంటూ నిరసనకు దిగారు. ఆర్ఎస్ఎస్ శాంతియుతంగా కవాతు నిర్వహిస్తుండగా ఎస్ఎఫ్ఐ నాయకులు వచ్చి దాడి చేశారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్ఎస్ఎస్ శాఖ వద్దకు వచ్చి చర్చించకుండా దాడికి దిగడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్రిక్తల నేపథ్యంలో ఎటువంటి ఘర్షణ వాతావరణం ఏర్పడకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ ఏబీవీపీ కార్యకర్తలు పట్టించుకోలేదు. మెయిన్ గేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఏయు గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఏయూ మెయిన్ గేట్ ఎదుట ఉన్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జెండా పోల్స్ బలవంతంగా తీసి పరిస్థితి మరింత ఉద్రుతంగా మారేలా చేశారు. బీజేవైఎం అధ్యక్షులు సురేంద్ర ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. కమ్యూనిస్టు అనుబంధ విద్యార్థి సంఘాల ప్రతినిధులను అరెస్ట్ చేయాలని ఏబీవీపీ మిగతా 8..లో




## ఏ ఒక్క భక్తునికి అసౌకర్యం జరగకూడదు..

- వార్షిక కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం
- వార్షిక కళ్యాణం ఏర్పాట్లపై మంత్రి "అనిత" సమీక్ష!
- ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి "అనిత"..




**(నక్కపల్లి/అడ్డు రోడ్డు/ ప్రభాతవార్త)**

ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో ఏ ఒక్క భక్తునికి అసౌకర్యం జరగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించడంతోపాటు జరగాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులు కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా హోంమంత్రి వంగలపూడి అనిత స్వామివారిని మిగతా 8..లో

## మిలేనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ క్యాంపస్ డ్రైవ్ ద్వారా 20 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

భారతదేశంలో డిజిటలైజేషన్ వృద్ధి చెందుతున్న నేపథ్యంలో, వ్యాపారాలు ఆన్‌లైన్ వైపు వేగంగా మారుతున్నందున, సోషల్ మీడియా మరియు డిజిటల్ మార్కెటింగ్‌లోని నిష్ స్కిల్స్‌కు గత 12 నెలల్లో కనీసం 1015 పెరుగుదల ఏర్పడింది. ఇది విద్యార్థులకు ఆశాజనకమైన కెరీర్ మార్గంగా మారింది" అని మిలేనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవి కుమార్ తెలిపారు. సోషల్ మీడియా మేనేజర్, గ్రాఫిక్ డిజైనర్ మరియు డిజిటల్ మార్కెటింగ్ స్పెషలిస్ట్ పోస్టుల కోసం మిలేనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మరియు సిస్యా క్లాస్, విశాఖపట్నం సంయుక్తంగా శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో సోషల్ మీడియా, గ్రాఫిక్ డిజైనింగ్ మరియు డిజిటల్ మార్కెటింగ్‌లో మంచి నైపుణ్యం కలిగిన సుమారు 55 మంది అభ్యర్థులు పాల్గొన్నారని ఆయన వివరించారు.ఈ డ్రైవ్‌లో 20 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని ప్రకటించారు. వీరిలో 15 మంది మిలేనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి ఉన్నారని తెలిపారు. మిలేనియం ఎల్లప్పుడూ విద్యార్థుల రియల్‌టైమ్ స్కిల్స్‌ను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుందని, నిష్ టెక్నాలజీలపై శిక్షణ ఇస్తుందని ఆయన వివరించారు. క్యాంపస్ డ్రైవ్‌లను తరచూ నిర్వహించి విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అసిస్టెన్స్ అందిస్తున్నామని, గతంలో మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ మరియు అరోవానా ఇంజినీరింగ్ సర్వే సర్వీసెస్‌తో నిర్వహించిన డ్రైవ్‌లను గుర్తు చేశారు.సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ (ఖీనివీ), సోషల్ మీడియా మార్కెటింగ్ (ఖీలీలీ), కంటెంట్ మార్కెటింగ్ మరియు యానిమేషన్, గ్రాఫిక్ డిజైనింగ్, వీడియో ఎడిటింగ్‌లలో డిప్లొమా కోర్సులు రియల్‌టైమ్ ప్రాజెక్టులతో అందిస్తున్నామని ప్రకటించారు. విద్యార్థులు తమ స్కిల్ సెట్‌ను సమయానికి తగినట్లు మెరుగుపరచుకోవాలని, అప్పుడే మిగతా 8..లో




## నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- 18 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం దేశం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసమే...
- నాపై అసత్య కథనాలకు న్యాయబద్ధంగా సమాధానం చెబుతా...

**ఎలమంచిలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మాట్లాడుతూ జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టంగా తెలియజేశారని అన్ని మతాలు ఒకటేనని అందరినీ గౌరవించాలని అన్నారని. కానీ వైసీపీ నాయకులు వైసిపి ఎమ్మెల్యేలు సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ప్రసాదం గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి తన ముఖ్య కర్తవ్యం అని అందుకు అనుగుణంగా తాను ప్రణాళికలు సిద్ధం చేసుకున్నానని అన్నారు. పట్టణంలోని ఎన్నో ఏళ్లగా ప్రజలకు సమస్యగా ఉన్న యానాద్రి కాలువ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టానని కానీ పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ మధ్యలోనే వెళ్లిపోవడంతో తిరిగి మల్ల పనులు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టానని అన్నారు. మిగతా 8..లో

## మానవత్వం ఎక్కడ?

- అమ్మ ఒడిలో ఉండాల్సిన పసికందు.. సంచిలో నిర్జీవం!
- కేజీహెచ్ ప్రాంగణంలో పసికందు మృతదేహం
- గోనె సంచిలో బయటపడిన హృదయ విదారక ఘటన
- కీలక కార్యాలయానికి కూతవేటు దూరంలో విషాదం
- భద్రతా లోపాలపై ఆందోళన

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

నగరంలోని కేజీహెచ్ ప్రాంగణంలో గోనె సంచిలో నవజాత శిశువు మృతదేహం లభ్యమవడం శనివారం తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రి పర్యవేక్షణాధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆసుపత్రి వర్గాలను మిగతా 8..లో



### వికెపీసీపీఐఆర్ 2051, మాస్టర్ 2041

## బృహత్తర ప్రణాళికల తయారీపై అభిప్రాయాలు తెలపాలి

- బృహత్తర ప్రణాళికల తయారీ వేగవంతం కావాలి
- సదస్సులో వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ వెల్లడి

**అనకాపల్లి, ఫిబ్రవరి 21 : (ప్రభాత వార్త)**

విశాఖపట్నం కాకినాడ పెట్రో కెమికల్ పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (వీకేపీసీపీఐఆర్) 2051 మరియు మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై స్టేక్ హోల్డర్లు అధికారులు సలహాలు సూచనలు తెలిపాలని .ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం అనకాపల్లి పట్టణం స్థానిక సన్ కేస్టల్ హోటల్ లో వీకేపీసీపీఐఆర్ 2051 మరియు మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై ఒక్కరోజు కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ కొరకు స్టేక్ హోల్డర్ల తో సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని ఆగష్టు నాటికీ నివేదికను సిద్ధం చేయాలని వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. వీకేపీసీపీఐఆర్ అనకాపల్లి కాకినాడ, విశాఖపట్నం జిల్లాలోని 10 మండలాల్లో 97 గ్రామాలను కవర్ చేస్తుందన్నారు. వికెపీసీపీఐఆర్ 640 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందన్నారు. ఈ బృహత్తర ప్రణాళికలో ముఖ్యమైన సమస్యలు పరిశ్రమలు, రోడ్లు, రేవులను కలుపుతూ అభివృద్ధి చర్యల కోసం కావాల్సిన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూమి వివరాలు, పారిశ్రామిక వృద్ధి మోలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ రక్షణలు, గృహ నిర్మాణం మరియు సామాజిక మోలిక సదుపాయాలతో పారిశ్రామిక సంస్థలను అనుసంధానం చేస్తూ బృహత్తర ప్రణాళిక సిద్ధం చెయ్యడానికి లీ అసోసియేట్




సౌత్ ఏసియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి ఈ బృహత్తర ప్రణాళికలో పొందుపరి చేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన , వ్యూహాత్మకంగా స్థాపించబడిన పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలలో ఒకటిగా వి కె పి సి పి ఐ ఆర్ నిలుస్తుందన్నారు. పరిశ్రమలు, మోలిక సదుపాయాల సంస్థలు, స్థానిక ప్రతినిధులు మరియు సాంకేతిక నిపుణుల నుండి వచ్చే సలహాలు సూచనలు వికెపీసీపీఐఆర్ 2051, మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉండే నీతి ఆయోగ్ 2025 డిసెంబర్ లో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ నివేదికను విడుదల చేసిందన్నారు. ఇది ఉత్తర మరియు తీర ప్రాంత ఆంధ్రప్రదేశ్ లోని తొమ్మిది జిల్లాలను కవర్ చేస్తుందన్నారు, శ్రీకాకుళం నుండి డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వరకు, వేగంగా అభివృద్ధి చెందుతున్నరు. వాటిలో మిగతా 8..లో

ong-10_ong-10.qxd 2/22/2026 1:10 AM Page 1



మొదటి పేజీ తరువాయిలు

## ఆగని విద్యార్థి సంఘాల రగడ



కార్యకర్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.సంఘటన స్థలానికి చేరుకున్న సిపి.. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో నేరుగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యార్థులకు నచ్చ చెప్పడంతో రెండు గంటల తర్వాత విద్యార్థి తమ నిరసన విరమించారు. విద్యార్థులు సంయమనం పాటించాలని, ఆవేశాలకు పోకుండా, పరిస్థితి చేయి దాటిపోకుండా చూడాలని తెలిపారు. యూనివర్సిటీలో ఎలాంటి చర్యలకు అవకాశం ఇవ్వబోమని చెప్పారు. మధ్యాహ్నం కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని తర్వాత వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఏబీవీపీ కార్యకర్తలు తాత్కాలికంగా నిరసన విరమించారు.

## ఏ ఒక్క భక్తునికి అసౌకర్యం జరగకూడదు..

దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి గోత్రనామాలతో ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరగనున్న స్వామివారి వార్షిక కళ్యాణానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నందున, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వార్షిక కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, శ్రీవారి పుష్కరిణిని కూడా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ముందుగా జరుగుతున్న ఏర్పాట్లు విషయమై జరగాల్సిన స్వామివారి కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను కూటమి నాయకులతోపాటు స్థానిక నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బుజ్జి, కొండబాబు, ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ఆలయ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఉపమాక పాత సచివాలయం పక్కన మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం, ప్రసాదం భక్తుల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేవుడిని రాజకీయాల్లో వాడుకోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. స్వతంత్ర భారతదేశంలో ఏ అసెంబ్లీలోనూ దేవుడి చిత్రపటాలతో ప్రవేశించలేదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాలుకు చెందిన తిరుపతి లడ్డూ విషయంలో కల్తీ జరిగిందని నివేదికల్లో స్పష్టమైందని మంత్రి పేర్కొన్నారు. లడ్డూలో నెయ్యి లేకపోవడం కూడా బయటపడిందని తెలిపారు. ఈ అంశంపై 240 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. చెప్పులు వేసుకుని దేవుడి చిత్రపటాలతో అసెంబ్లీలోకి రావడం మహా అపచారమని విమర్శించారు. దీనిపై వీడియోలు విడుదల చేసి నిరూపించామని, అయినా ఎవరూ రాజీనామా చేయలేదని వ్యాఖ్యానించారు. అన్ని కులాలు, మతాల వారు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారని, ప్రజలందరూ తీవ్రంగా స్పందించాలని పిలుపునిచ్చారు. తిరుపతి లడ్డూ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు. ఎవరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని దేవుడు క్షమించడు కూటమి ప్రభుత్వం కూడా క్షమించదని అనిత అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ గెడ్డం బుజ్జి తోపాటు బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలునాటి నానాజీ, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పాయకరావుపేట మండల పరిషత్ అధ్యక్షులు చించెలుపు ప్రదీప్, ఎస్. రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, ఎస్. రాయవరం ఎంపీపీ బొల్లి శెట్టి గోవిందు, జడ్పిటిసి కాకర దేవి ,టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కొప్పిశెట్టి జగదీష్ ,తోలేటి శ్రీను, పిక్కి గంగరాజు, కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ ),నల్లల నరేష్, నానేపల్లి రాఘవులు, జనసేన నాయకులు పాము గణేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయం

యానాద్రి కాలువ కుదించుకుపోయిందని ఆక్రములను తొలగించి పట్టణ ప్రజలకున్న సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. పెద్దపల్లి గొల్లలపాలెం చిన్న గొల్లల పాలెం వెంకటాపురం రాంనగర్ ఎస్ ఆర్ కాలనీ వెళ్లే ప్రజలకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొద్దిగా ఆలస్యమైందని దానికి కారణం అక్కడ స్థల సభావమని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తారని తెలిపారు. సుమారు నాలుగు కోట్ల వ్యవహయంతో రోడ్లు నిర్మాణం కూడా ప్రారంభమైందని అన్నారు. ఈనెల 28న రాంబిల్లిలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పరిశ్రమకు శంకుస్థాపన కూడా చేస్తున్నట్లు తెలిపారు. నాపై అసత్య ప్రచారాలు అసత్య కథనాలు వ్రాసిన పారిపై త్వరలోనే న్యాయపరంగా పోరాడుతానని తెలిపారు. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్ దృష్టికి కూడా తీసుకెళ్లాలని ఫిర్యాదు కూడా చేశానని అన్నారు. నియోజకవర్గాన్ని త్వరలోనే మరింత అభివృద్ధి పరిచి ప్రజలకు మరిన్ని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో పలు పరిశ్రమలు శంకుస్థాపనను ప్రారంభోత్సవాలు జరిగాయని ఉపాధి అవకాశాలు కూడా మెరుగయ్యాయని అన్నారు.

## మానవత్వం ఎక్కడ?

విస్మయానికి గురిచేసింది. దుర్వాసనతో బయటపడిన ఘటన ఉదయం ఆ ప్రాంతం నుంచి దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన సిబ్బంది తనిఖీ చేయగా, గోనె సంచిలో శిశువు మృతదేహం కనిపించింది. వెంటనే అధికారులకు సమాచా రం అందించారు. అత్యంత రద్దీగా ఉండే ఆసు పత్రి ప్రాంగణంలో, అదీ కీలక కార్యాలయం సమీపంలోనే మృతదేహం లభించడంపై ఆశ్చర్యం వ్యక్తమవు తోంది. అమ్మ ఒడిలో ఉండా ల్సిన పసికందు నిర్జీవంగా అమ్మ ఒడిలో ఉండా ల్సిన పసికందు ఇలా నిర్జీవంగా సంచిలో కనిపించడంపై ఆసుపత్రి సిబ్బంది, రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. జన్మించిన క్షణాల్లోనే జీవితం ముగిసిందా? లేక ఎక్కడో జన్మించి ఇక్కడ పడేశారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శిశువు లింగం, జననం సమయం వంటి వివరాలపై పోస్టుమార్టం నివేదిక ద్వారా స్పష్టత రానుంది. భద్రతపై ప్రశ్నలు రోజూ వేలాది మంది రాకపోకలు సాగించే కేజీహెచ్‌లో భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ, ఈ ఘటన ఎలా జరిగిందన్న దానిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీసీ కెమెరాల పర్యవేక్షణ, గస్తీ విధానాలపై సమీక్ష అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీసుల దర్యాప్తు సమాచారం అందుకున్న ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శిశువు బ్రతికుండగానే వదిలేశారా? లేక మరణానంతరం ఇక్కడికి తరలించారా? అన్న కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. ఆసుపత్రి పరిసరాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.ఈ ఘటన నగరంలో మానవ విలువలపై మరోసారి చర్చకు దారితీ సింది. నిరుపేదల ఆర్థిక, సామాజిక సమస్యల నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుం డా సంబంధిత శాఖలు ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.

## 20 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

ఇంటర్వ్యూలను ధైర్యంగా ఎదుర్కోగలరని ఆయన నొక్కి చెప్పారు."విశాఖపట్నంలో ప్రముఖ ఎడ్ టెక్ ప్లాట్‌ఫాం అయిన సిస్యా క్లాస్ మంచి కెరీర్ అవకాశాలను కలిగి ఉంది" అని సిస్యా క్లాస్ బీళి మేనేజర్ యు. పుష్ప తెలిపారు. అన్ని పరిమాణాలు, అన్ని ఇండస్ట్రీల సంస్థలు డిజిటల్ మార్కెటింగ్‌ను ఉపయోగించి పోటీలో ముందంజలో ఉండడానికి ప్రయత్నిస్తున్నాయని, దీంతో కెరీర్ అవకాశాలు విస్తృతంగా ఏర్పడ్డాయని ఆమె అభిప్రాయపడ్డారు. మిలేనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు బాగా గుర్తింపు పొందిన శిక్షణా కేంద్రమని, క్యాంపస్ డ్రైవ్ ద్వారా నైపుణ్యం కలిగిన అభ్యర్థులను అందించిన నిర్వహణను అభినందించారు. ఎంపికైన అభ్యర్థులందరినీ ఇరు సంస్థల నిర్వహణ అభినందించింది. మిలేనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ డిజిటల్ మార్కెటింగ్ ఫ్యాకల్టీ పి. అవినాష్ మరియు సిస్యా క్లాస్ బీళి ఎగ్జిక్యూటివ్ లక్ష్మీ గాయత్రి కూడా ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొన్నారు.

## బృహత్తర ప్రణాళికల తయారీపై అభిప్రాయాలు తెలపాలి

విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాలు అధికంగా ప్రయివేటు సంస్థ ల పెట్టుబడులు, ఎం ఓ యు జరగయన్నారు, ఉపాధి కల్పనకు ఉత్ప్రేరక చోదకాలుగా పనిచేసే నక్కపల్లిలోని పరిశ్రమలు (బల్క్ డ్రగ్ పార్క్, ఎ ఎం ఎన్ ఎస్, టాయ్ పార్క్ వచ్చాయన్నారు. అదనంగా వికెపిసిపిఐ ఆర్ ప్రాంతంలో వస్తున్న కాకినాడ గేట్‌వే పోర్ట్ , నక్కపల్లి యాంకర్ పోర్ట్ వంటి కొత్త ఓడరేవులు సముద్ర సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయన్నారు, ఎగుమతి సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయన్నారు మరియు ప్రపంచ వాణిజ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తాయన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో స్టేక్ హోల్డర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, వికెపీసీపీఐఆర్ జాయింట్ డైరెక్టర్ వి శిల్ప, కాకినాడ జిల్లా జడ్పీ సీఈఓ లక్ష్మణ్, లీ అసోసియేట్ ప్రయివేట్ కంపెనీ ప్రతినిధులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, స్టేక్ హోల్డర్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితమ్మ క్రికెట్ టోర్నమెంట్ .. గోడ పత్రికను ఆవిష్కరించిన నాయకులు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదినాన్ని పురస్కరించుకుని "అనితమ్మ క్రికెట్ టోర్నమెంట్" నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మార్చి మొదటి వారంలో మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.1,00,000/ నగదు, రెండో బహుమతిగా రూ.50,000/ నగదు ప్రదానం చేయబడుతుంది. అదనంగా, టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేయబడతాయి. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి టీషర్టు కూడా ఇవ్వబడతాయి. గ్రామాల ప్రాతిపదికన క్రికెట్ జట్లు ఏర్పడి ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని నాయకులు పిలుపునిచ్చారు. నక్కపల్లి హెటరో క్రీడా మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా నక్కపల్లి మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద టోర్నమెంట్ పోస్టర్‌ను నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం ,చింతలపు ప్రదీప్, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టిబుజ్జి ,వెలగా శ్రీనివాసరావు ,దార్ల కృష్ణ, జనార్ధన్, రాష్ట్ర సంస్కృతి శాఖ డైరెక్టర్ విలియం కేరి ,గుర్రం రామకృష్ణ, పార్టీ నాయకులు గొనగాల రామకృష్ణ, గొట్టి వాడ బాబ్జి ,నల్లల నరేష్, రేబాక రమేష్, ప్రగడ వీరబాబు, పిక్కి గంగరాజు, సత్తయ్య, కోదండరావ్, శివాజీ ,తదితరులు నాయకులు ఆవిష్కరించారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలన్నింటి నుంచి జట్లు నమోదు చేసుకుని విజయవంతం చేయాలని కోరారు.

## విశాఖ నగర పరిశుభ్రతకు సహకరిద్దాం.

- స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేద్దాం.

జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య

**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరానికి ప్రథమ స్థానమే ధ్యేయంగా విశాఖ నగర పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. రాము, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కే. శివప్రసాద్ లతో కలిసి లాసెన్స్ బే కాలనీ బీచ్ పార్కులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ "జీరో లిట్టర్ గవర్నెన్స్ " నేపథ్యంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఫిబ్రవరి నెలకు సూచించిందన్నారు. ఇకపై ప్రజలందరూ నాలుగు డస్ట్ బిన్లలో వ్యర్థాలను వేరు చేయాలని, తడి వ్యర్థాలకు గ్రీన్ డస్ట్ బిన్ ,పొడి వ్యర్థాలకు బ్లూ డస్ట్ బిన్ ,సానిటరీ వ్యర్థాలకు రెడ్ డస్ట్ బిన్, ప్రమాదకరమైన వ్యర్థాలకు బ్లాక్ డస్ట్ బిన్లు గా సూచించిందన్నారు . ఆ విధంగా ప్రజలందరూ వ్యర్థాలను నాలుగు డస్ట్ బిన్లలో వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు నిత్యం అందించాలని, అలాగే ఇల్లు ,పరిసరాలు పరిశుభ్రతతో తీర్చిదిద్దుకోవాలని , లిట్టర్ ఫ్రీ సిటీ, ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేస్తూ, వ్యర్థాలను రోడ్లపై, కాలువలలో, బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా నిత్యం జీవీఎంసీ వాహనానికి అందించాలని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025 26 లో విశాఖ నగరాన్ని దేశంలోనే ప్రథమ స్థానములో నిలిపేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. రాము, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ రమణకుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, లైసెన్స్ బే కాలనీ బీచ్ పార్క్ ప్రెసిడెంట్ దశరధ రామయ్య , డిపిఓ నాగార్జున,సహాయక వైద్యాధికారి బి .ప్రసాద్ రావు, డిడిహెచ్ ఇంచార్జ్ వాసుకి, సానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఆర్పీలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాలలో విద్వేషానికి చోటు ఇవ్వరాదు

:బిజెపి జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు

**మాధవధార :ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



విద్యా కుసుమాలను వికసింపజేసే విశ్వవిద్యాలయాలలో విద్వేషాలకు చోటు ఇవ్వరాదని,విద్యాపరమైన శాస్త్ర, సాంకేతిక అంశాలతో మేధోమధనం జరగాల్సిన విద్యాలయాలలో ఏ రకమైన విద్వేషాలు జరగకూడదని బిజెపి జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు తెలిపారు.విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని, సామర్థ్యాలను కెరియర్ నిర్మించుకునే దిశగా వినియోగించాలన్నారు.వర్సిటీల్లో ఉన్న గ్రంథాలయం, ప్రయోగశాలలు ఇతర మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకొని కన్నవారికి, దేశానికి ఉపయోగపడాలని ఆయన అన్నారు. విద్యార్థులు తెలిసో,తెలియకో వివాదాల్లో భాగమైతే భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకున్నట్లు అవుతుందని,విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తూ.. సోదర భావంతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు.దేశంలోని విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న ఎంతోమంది స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారని, వారిని ఆదర్శంగా నేటితరం తీసుకోవాలన్నారు. ఉన్నత విద్యాలయాల్లో భావ ప్రకటన స్వేచ్ఛ ఏ రూపంలో కూడా మితిమీర కూడదు. విద్యార్థులకు సంబంధించిన అంశాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా విశ్వవిద్యాలయాల అధికారుల దృష్టికి తేవాలి. కానీ బయట వ్యక్తుల ప్రభావానికి విద్యార్థులు లోనుకారాదు. విద్యాలయాలు ప్రజాస్వామిక, లౌకిక భావనలను పెంపొందించేవిగా ఉండాలే తప్ప విద్వేష వ్యాప్తికి చోటివ్వరాదని మూల వెంకటరావు తెలిపారు.

## వివాదాల పరిష్కారానికి పీస్ కమిటీ ఏర్పాటు

- రెండు వర్గాల వివరణలు, అభ్యంతరాలు తెలుసుకున్న కమిటి
- సాక్ష్యాధారాలు సమర్పించడానికి సోమవారం వరకు గడువు
- మార్చి 2వ తేదీన మరోపర్యాయం సమావేశం
- అప్పటి వరకు ఎటువంటి ధర్నాలు, నిరసనలు చేయరాదు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త**

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల మధ్య జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించడానికి ప్రత్యేకంగా ఒక పీస్ కమిటిని ఏర్పాటు చేశారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సమక్షంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్డిఓ సుధా సాగర్, తూర్పు ఏసీపీ లక్ష్మణ మూర్తిలు విద్యార్థి సంఘాలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రెండు విద్యార్థి సంఘాల నుంచి వారి వాదనలు, అభ్యంతరాలను విన్నారు. వివాదానికి సంబంధించిన వీడియోలు, సాక్ష్యాధారాలను సోమవారం మధ్యాహ్నంలోగా రిజిస్ట్రార్కు అందించాలని రెండు వర్గాలను సూచించారు. ఎస్.ఎస్.ఐ ఏ.ఐ.ఎస్.ఎఫ్లు, ఏబివిపి లకు సంబంధించిన నాయకుల నుంచి వారి వినతులు, అభ్యంతరాలను పీస్ కమిటి సభ్యులు సావధానంగా విన్నారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సుదీర్ఘ సమావేశంలో ఇరు వర్గాలకు సంబంధించిన వాదనలు విన్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా తమ ఆలోచనలు, అభ్యంతరాలు తెలియజేశారు.అదే విధంగా మార్చి 2వ తేదీన పీస్ కమిటీ మరోపర్యాయం సమావేశం అయి తుది నిర్ణయం వెలువరిస్తుందని చెప్పారు. ఆ నిర్ణయానికి రెండు విద్యార్థి సంఘాలు కట్టుబడి ఉండాలని చెప్పారు. పీస్ కమిటీ తమ నిర్ణయం వెలువరించే వరకు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రెండు వర్గాలు ఎటువంటి కార్యక్రమాలు, ధర్నాలు, నిరసనలు తెలపకూడదని స్పష్టం చేశారు. దీనికి అందరూ ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఆర్డిఓ సుధా సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు వివాదాలలో భాగం కావద్దని, ఇవి వారి భవిష్యత్తుకు అవరోధాలుగా మారుతాయనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. విద్య సంబంధ వాతావరణాన్ని ఎవరూ భంగం చేయవద్దని, కెరియర్పై దృష్టి సారించాలని సూచించారు. కమిటి నిస్పక్షపాతంగా తన నిర్ణయాన్ని వెలువరిస్తుందని, దానిని అందరూ పాటించాలని తెలిపారు. సమావేశం అనంతరం వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి వివాదాలకు దిగకుండా, సామరస్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్రస్తుతం ఎటువంటి ధర్నాలు చేయవద్దని సూచించామన్నారు. శాంతి కొనసాగాలంటే విద్యార్థులు బయట మాట్లాడకుండా ఉండటం, సంయమనం పాటించడం మంచిదన్నారు. క్యాంపస్ సామరస్యం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. వర్సిటీలో నాన్ బోర్డర్స్కు స్థానం ఇవ్వకూడదని విద్యార్థులకు సూచించామన్నారు. దీనిపై ఇప్పటికీ రెండు నోటీసులు సైతం జారీ చేసామని, అదే విధంగా నాన్ బోర్డర్స్ను పంపి ప్రక్రియను సైతం ప్రారంభించామన్నారు. నాన్ బోర్డర్స్ కి స్థానం కల్పించే విద్యార్థులపైన కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. పీస్ కమిటి సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాలాది రవి, ఎం.వి.ఆర్ రాజు, కె.సీతా మాణిక్యం, డి.నగరాజ కుమారి, ఆర్. పద్మశ్రీ, జి. గిరిజా శంకర్, ఎం.శశి, డీన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉపమాకలో ఆసక్తికరమైన సంఘటన..

- హోటల్లో బజ్జీలు వేస్తూ కనిపించిన హోం మంత్రి "అనిత"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలోని ఘనంగా జరగబోయే ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన హోంమంత్రి వంగలపూడి అనిత ఒక బజ్జీలు కొట్టు వద్ద బజ్జీలు వేస్తూ ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కడే అమ్ముతున్న గారెలు, బజ్జీలను మంత్రికి తీసుకువచ్చి అందజేశారు. వాటిని రుచి చూసిన మంత్రి అనిత, అనంతరం స్వయంగా ఆ షాప్ వద్దకు వెళ్లి కొద్దిసేపు బజ్జీలు వేస్తూ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. మంత్రి బజ్జీలు వేస్తున్న దృశ్యాలను చూసి పలువురు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. అంతేకాకుండా, సమీపంలోని ఓ పాన్ షాప్‌లోకి వెళ్లిన మంత్రి అక్కడి వ్యాపారులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారి వ్యాపార పరిస్థితులు, సమస్యల గురించి తెలుసుకున్నారు.

## క్రీడలలో అనకాపల్లికి పూర్వవైభవం సంతరించాలి: ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి, పిబ్రవరి 21: (ప్రభాత వార్త)**





స్తానిక, గవరపాలెం, దెబ్బ వీధి, సీతారామ దేవస్థానం అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన క్రీడాకారుల అబినంద న సభలో ఆయన ప్రసంగించారు. అనకాపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ద్వారా అండర్ 16 లో శిక్షణ పొంది, పశ్చిమ బెంగాల రాష్ట్రం కలకత్తాలో జరగబోవు అండర్ 16 బాల బాలికల జాతీయ వాలీబాల్ పోటీల్లో లకి 14 మందిని ఎంపిక అయ్యారు సందర్భంగా అభినందన తెలుపుటకు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొణతాల రామకృష్ణ ప్రసంగించారు. చాలామందిని క్రీడాకారులుగా తయారుచేసిన, పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా జరిగినటువంటి వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, ఈ క్రీడా కార్యక్రమములో పాల్గొన్న బాలబాలికలకు మంచి భవిష్యత్తు ఉండాలని, జాతీయ, అంతర్జాతీయ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆ అమ్మవారి ఆశీస్సులు నాగేంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ లకి ఎంపికైన బాలబాలికలకు బహుమతులు అందజేసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తులు ఊరేగింపు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాత వా ర్త**



రాజవొమ్మంగి శివాలయం కొండపై కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి విశిష్టతలో భాగంగా ఉత్సవ మూర్తులను ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్దిరాజు లు ఆధ్వర్యంలో శనివారం గ్రామ పురవీధుల్లో ఉత్సవ మూర్తులను బాజాభజంత్రీలు మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. ఈ ఊరేగింపులో భక్తులు స్వామివారికి పూజలను చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు , మరిచర్ల శ్రీనివాస్, చెక్కా లోవరాజు, దేవర రమణ, బంటుపల్లి చంద్రరావు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

## ఊర్లకులపాడు గ్రామసర్వేపై గ్రామసభ

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



ఊర్లకులపాడు గ్రామం సరిహద్దులు కోసం సర్వే కోసం శనివారం సర్పంచ్ తొంటా ఆదిరాజు అధ్యక్షతన ఆర్. ఐ. శాంతకుమారి గ్రామసభను నిర్వహించారు. గ్రామ సరిహద్దులో తుప్పలు లేకుండా సర్వేకు సహకరించాలని ఆర్. ఐ అన్నారు. 25 తేదీన సర్వే జరుగుతుందన్నారు. సింగంపల్లి, దూసరపాము గ్రామాల్లో కూడా గ్రామసభలు జరిగాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, ఆర్. ఐ. శాంతకుమారి, గ్రామ సెక్రటరీ గంగాధర్, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మేలిన లక్ష్మణ్ రెడ్డి, కోసూరి అప్పలరాజు, జర్తా వెంకయ్యమ్మ, స్థానికులు పాల్గొన్నారు.

## ఊర్లకులపాడులో రెండో రోజు కొనసాగిన వైద్య శిబిరాలు

- 65 మంది నుండి కిడ్నీ, కామెర్ల పరీక్షలకు రక్త నమూనా సేకరణ

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



మారేడుబాక పంచాయితీ ఊర్లకుల పాడు గ్రామంలో మరణాలపై పోలవరం జిల్లా వైద్యాధికారిణి డా. సరిత ఆదేశాలతో శనివారం కూడా డా. పావని ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగింది. 76 మందికి వైద్య పరీక్షలు చేసి 65 మంది నుండి కిడ్నీ, కామెర్లు నిర్ధారణ కు రక్తనమూనాను సేకరించడం జరిగింది. వీటిని అడ్డతీగల ఆసుపత్రికి పరీక్షలకు పంపుతామని డా. పావని అన్నారు. ముందురోజు ఆరు అనుమానిత రక్త నమూనాలను కూడా అడ్డతీగల పంపిస్తామని అన్నారు. కిడ్నీ సమస్య అని నిర్ధారణ అయితే ప్రత్యేకంగా వాహనం కాకినాడ ఆసుపత్రి పంపిస్తామని జిల్లా వైద్యాధికారిణి డా. సరిత అన్నారు. ఈకార్యక్రమంలో మారేడు బాక సర్పంచ్ తొంటా ఆదిరాజు డా. పావని, ఎంపి హెచ్.ఇ. ఓ గొడుగు నాగవాసు, యం. ఎల్. హెచ్. పి. మురళీ, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, ఏ. ఎన్. యం. కొప్పు శేషారత్నం, ఆశలు వెంకట లక్ష్మీ, నూకరత్నం పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రాథమిక స్థాయి నేరనియంత్రణకు మహిళా పోలీసులు కీలకం..

- డిఎస్పీ సాయిప్రశాంత్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రాథమిక స్థాయి నేరనియంత్రణకు గ్రామ సచివాలయ మహిళా పోలీసులు కీలకమని రంపచోడవరం డిఎస్పీ జి. సాయిప్రశాంత్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్ లను వార్షిక తనిఖీలను నిర్వహించారు. రెండు పోలీస్ స్టేషన్ ల్లో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ సాయిప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న భార్యభర్తలు మధ్య గొడవలను పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. బహిరంగ మద్యం నిషేదానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తీవ్రం కాకుండా ముందస్తుగా ఎస్. ఐ దృష్టికి తీసుకొని రావాలన్నారు. మహిళా పోలీసులు సమస్యలు ఉంటే తెలుపాలన్నారు. పోలీసులు గ్రామాల్లో సందర్శన చేసి అవగాహన సదస్సులు పెట్టాలన్నారు. యువత గంజాయి, మద్యం జోలికి వెళ్లకుండా చైతన్యం చేయాలని సూచించారు. మైనర్ల వాహనాలు వాడటం నేరమని, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఆవశ్యకత ప్రజలకు తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ. గౌరీశంకర్, ఎస్. ఐ. లు శివకుమార్, చినబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## అడ్డతీగలలో రోడ్డు ప్రమాదం

**అడ్డతీగల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

అడ్డతీగల గ్రామ పరిధిలోని టేకు ప్లాంటేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలిక తీవ్రంగా గాయపడిన ఘటన ఆందో ళన కలిగించింది. స్థానికుల కథనం ప్రకారం, పాపంపేటకు చెందిన వాణిశ్రీ (16) తన అమ్మ, అన్నయ్యతో కలిసి గోకవరం నుంచి బైక్‌పై తన స్వగ్రామమైన పాపంపేట గ్రామానికి వస్తుండగా ప్రమాదం జరిగింది. అడ్డతీగల టేకు ప్లాంటేషన్ సమీపంలో ఎదు రుగా వస్తున్న ట్రాక్టర్, బైక్ ఢీ కొన్నాయి. ఢీకొన్న సమయంలో తీవ్ర ప్రభావంతో వాణిశ్రీకు గాయాలు అయ్యాయి.ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అనంతరం బాధితురాలిని స్థానిక అడ్డతీగల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు సమాచారం.




వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ I, VADISELA HEMANTH S/O APPARAO, previously called ODISELA HEMANTH R/O 37-13-56, NEHRU NAGAR,KAPPARADA-2, BURMA COLONY, VIZAG now changed my name from ODISELA HEMANTH to VADISELA HEMANTH. Henceforth I will be called as VADISELA HEMANTH for all purposes. (Ro.No. 44369)

★ I, KOLLAMATHARA AJITHAMOHAN W/O KOLLAMATHARA MOHAN, previously called AJITHAMOL TK R/O 1-98, PURUSHOTHAMAPURAM, PENDURTHI,VIZAG now changed my name from AJITHAMOL TK to KOLLAMATHARA AJITHAMOHAN. Henceforth I will be called as KOLLAMATHARA AJITHAMOHAN for all purposes. (Ro.No.44371)

★ I, DEVALLA VEERA VENKATA RAVI KUMAR S/O DEVALLA SATYANARAYANA previously called RAVI KUMAR DEVALLA R/O 49-58-16/1, 16/2,LIFE CASCADE NEW APTS., FNO.104, GREEN PARK COLONY, BS LAYOUT, SEETHAMMADHARA, VIZAG now changed my name from RAVI KUMAR DEVALLA to DEVALLA VEERA VENKATA RAVI KUMAR. Henceforth I will be called as DEVALLA VEERA VENKATA RAVI KUMAR for all purposes. (Ro.No. 44372)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విశాఖలో జీఎస్టీ ఎగవేత మాస్టర్‌మైండ్ అరెస్ట్

- రూ.11.54 కోట్ల నకిలీ ఐటీసీ కేసు వెలుగులోకి



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

కేంద్ర జీఎస్టీ యాంటీఎవేషన్ విభాగం అధికారులు కీలక విజయం సాధించారు. వివిధ సంస్థల పేర్లపై రూ. 81.25 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిసులు సృష్టించి, సుమారు రూ. 11.54 కోట్ల జీఎస్టీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ను అక్రమంగా వినియోగించిన మాస్టర్‌మైండ్‌ను అధికారులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..అసలు సరుకులు లేదా సేవల సరఫరా లేకుండా నకిలీ బిల్లుల ద్వారా ఐటీసీ క్లెయిమ్ చేసి ప్రభుత్వ ఖజానాకు రూ. 11.54 కోట్ల నష్టం కలిగించారని గుర్తించారు. ఈ నేపథ్యంలో యాంటీఎవేషన్ అధికారులు వివిధ సంస్థల కార్యాలయాలు, నివాస ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించారు.దర్యాప్తులో కీలక ఆధారాల ఆధారంగా విశాఖపట్నం నివాసి ప్రధాన నిందితుడు సీజ్‌చేయబడగా, సీజీఎస్టీ చట్టం 2017 సెక్షన్ 69 కింద అరెస్టు చేశారు. తరువాత ఆయనను విశాఖపట్నంలోని ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచగా, 14 రోజుల జుడీషియల్ కస్టడీ విధించింది.అధికారులు వెల్లడించినట్లు, ఈ కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. జీఎస్టీ వ్యవస్థలో పారదర్శకతను కాపాడుతూ, నకిలీ ఐటీసీ కేసులను అరికట్టేందుకు విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యల ద్వారా నిజాయితీగా పన్నులు చెల్లించే వ్యాపారులకు న్యాయం జరుగుతుందని అధికారులు హామీ ఇచ్చారు.

## విశాఖలో విద్యార్థులకు పోక్సో చట్టం అవగాహన సదస్సు



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

నగర పోలీసు కమీషనర్ ,విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి సి ఎస్ ఐ) చైర్మన్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో శనివారం వీసీఎస్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోక్సో చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు.వీసీఎస్‌సీ ఉమెన్ అండ్ చైల్డ్ ఫోరం జాయింట్ సెక్రటరీ లక్ష్మి ముక్కవిల్లి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.సదస్సులో అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి ముఖ్య వక్తగా విచ్చేసి, ఈస్ట్ పాయింట్ కాలనీలోని కేడీపీఎం హైస్కూల్ కు చెందిన 9 , 10వ తరగతి విద్యార్థులకు పోక్సో చట్టంలోని వివిధ రకాల నేరాలు, వాటికి విధించబడ్డ శిక్షలు, విద్యార్థులు పాటించాల్సిన సూచనలు , వేధింపులకు గురైనప్పుడు ఫిర్యాదు చేసే విధానాలు వివరించారు.తదుపరి లక్ష్మి ముక్కవిల్లి సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించే విధానం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపర్చడం ద్వారా విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన స్కూల్ ప్రిన్సిపాల్ సుమతీ బాయి, ఉపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మి, వీసీఎస్‌సీ వాలంటీర్లు వినోద్ కుమార్, శ్రీమతి సత్య కుమారి ను నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లివిశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి సి ఎస్ సి), నగర పోలీసు అధికారులు విద్యార్థులలో చట్ట అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు.

## చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిద్దాం

- సమన్వయ కమిటీ సమావేశంలో దేవస్థానం ఈవో జె. వెంకటరావు పిలుపు

విశాఖపట్నం (సింహాచలం), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఏప్రిల్ 20వ తేదీన నిర్వహించనున్న వార్షిక చందనోత్సవాన్ని సమష్టి కృషితో విజయవంతంగా నిర్వహించాలంటూ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జె. వెంకటరావు పిలుపునిచ్చారు. సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ, ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, అన్ని విధాలుగా సహకరించాలని సంబంధిత శాఖల అధికారులను విజ్ఞప్తి చేశారు. శనివారం ఆలయ పరిధిలోని క్యూ కాంప్లెక్స్ భవనంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన విస్తృతంగా చర్చించారు. గత అనుభవాలను పునఃసమీక్షించి, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు దిశగా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దర్శన సమయాలు – ప్రత్యేక ఏర్పాట్లుఏప్రిల్ 20న ఉదయం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని, అంతరాలయ దర్శనాలు ఎవరికి ఇవ్వాలన్నది జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుందామని పేర్కొన్నారు. రూ.1500/ వీఏపీ టిక్కెట్లను మొబైల్ నంబర్ల ఆధారంగా బ్యాంకుల ద్వారా జారీ చేయించేందుకు ఐటీ విభాగం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రవేశ ద్వారాల వద్ద క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా భక్తులను వేగవంతంగా అనుమతించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బస్సుల సంఖ్యను వీలైనంత వరకు తగ్గించాలని, ఏసీ బస్సుల సంఖ్యను కూడా తగ్గించేస్తే బాగుంటుందని చర్చించారు. బస్సుల నిర్వహణలో పోలీసులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.భక్తుల సౌకర్యార్థం ఐదు వరుసలుగా క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి 100 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఏర్పాటు చేయాలన్నారు. అప్‌హిల్, డౌన్‌హిల్ ప్రాంతాల్లో పూర్తి స్థాయి లైటింగ్, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు పెట్టాలని, బెడెడ్ తో కూడిన తాత్కాలిక ఆసుపత్రిని, అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల చర్యలు, ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసేందుకు అందరూ సహకారం అందించాలని, సమన్వయంతో వ్యవహరించాలని ఈ సందర్భంగా ఈవో విజ్ఞప్తి చేశారు.సమావేశంలో వైద్య, రవాణా, పోలీసు, విద్యుత్, రెవెన్యూ, జీవీఎంసీ, ఆర్టీసీ తదితర విభాగాల అధికారులు పాల్గొని తమ సలహాలు, సూచనలు అందజేశారు.

## నితి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం విశాఖ రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ నితి అయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ బి వీఆర్ సుబ్రహ్మణ్యం ఆదివారం ఢిల్లీ నుండి బయలుదేరి ఉదయం 8 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్నం చేరుకుంటారు. 23 వ తేదీ ఉదయం 9 గంటలకు విశాఖ నుండి వాయు మార్గం ద్వారా ఢిల్లీ వెళతారు.

## విశాఖలో సైబర్ మోసాలపై ఉక్కుపాదం

- నకిలీ హోటల్ వెబ్‌సైట్లు నిర్వీర్యం
- నకిలీ హోటల్ వెబ్‌సైట్ల మాస్టర్ మైండ్ అరెస్ట్



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

దేశవ్యాప్తంగా ప్రఖ్యాత హోటళ్ల పేర్లతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి అమాయకులను మోసం చేస్తున్న సైబర్ ముఠాకు దేశవ్యాప్తంగా విపరీతమైన షాక్ తగిలింది. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తన కఠిన చర్యల ద్వారా నిందితుడిపై ఉక్కుపాదం వేయగా, విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రధాన నిందితుడిని ఢిల్లీలో అరెస్ట్ చేశారు.సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, డాల్ఫిన్ హోటల్ డాట్ కం డాట్ ఇన్ , డాల్ఫిన్ హోటల్ బుకింగ్ డాట్ కం వంటి డొమైన్‌ల ద్వారా నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి, రూమ్ బుకింగ్ పేరుతో క్యూఆర్ కోడ్‌లు మరియు వ్యక్తిగత మొబైల్ నంబర్ల ద్వారా డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు.దర్యాప్తు ప్రకారం, గో డాడి, ఇతర డొమైన్ సర్వీస్ ప్రొవైడర్ల సహకారంతో, గూగుల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్ ద్వారా నకిలీ వెబ్‌సైట్లు రూపొందిస్తున్న ప్రధాన నిందితుడిని గుర్తించారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఢిల్లీకి పంపి, స్థానిక పోలీసులు సహకారంతో ఈనెల 16న నిందితుడు యతేంద్ర జాటవ్ (22, ఈస్ట్ ఢిల్లీ, లక్ష్మీ నగర్) ను అరెస్ట్ చేశారు.అరెస్ట్ సమయంలో నిందితుడి వద్ద నుండి 13 యాపిల్ ఐఫోన్లు మేక బుక్ ప్రో ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకోగా, మొబైల్ మరియు ల్యాప్‌టాప్‌లో నకిలీ వెబ్‌సైట్ల సృష్టికి సంబంధించిన చాట్ రికార్డులు, డిజిటల్ ఆధారాలు లభించాయి. నిందితుడి వలయాలను విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అతి సాంకేతిక నైపుణ్యంతో లెక్కలంచారు. హోటల్ బుకింగ్ లేదా ఇతర ఆన్‌లైన్ లావాదేవీలు చేసేముందు అధికారిక వెబ్‌సైట్‌ను ధృవీకరించాలి. అనుమానాస్పద క్యూఆర్ కోడ్‌లు లేదా వ్యక్తిగత యూపీఐ ఐడిలకు డబ్బులు పంపకండి. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలి, ఫిర్యాదు నమోదు చేయాలనీ విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లో సైబర్ మోసాలకు పాల్పడితే వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించమని సూచించారు.

## పోలీస్ స్టేషన్ లో శ్రీమంతం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్. ఐ. శివకుమార్ ఆధ్వర్యంలో తంటికొండ గ్రామసచివాలయ మహిళా పోలీస్ గిరిజకు శ్రీమంతం చేశారు. పండ్లు, పసుపు, కుంకుమ, గాజులను అందించి ఎస్. ఐ. శివకుమార్, ఏ. ఎస్. ఐ రంగారావు, సచివాలయం మహిళా పోలీసులు ఆశీర్వదించారు.

## వైకాపా నేతలు హిందువులకు క్షమాపణ చెప్పాలి

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



శాసనమండలిలో శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రపటాలను పట్టుకుని వైకాపా నాయకులు ప్రవర్తించిన తీరుపై బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు, గాజువాక బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. చెప్పులు ధరించి దేవుని చిత్రపటాలను పట్టుకోవడం ద్వారా హిందువుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం దైవాన్ని అడ్డం పెట్టుకోవడం బాధాకరమని, వైకాపా నేతలు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో హిందూ సంఘాలతో కలిసి పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మండలి చైర్మన్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## 62వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు ఆదేశాల మేరకు 62వ వార్డులోని దుర్గనగర్, త్రినాథపురం, అల్లూరి సీతారామరాజు కాలనీల్లో శనివారం అధికారులు, నాయకులు పర్యటించారు. వార్డు అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు కొండవాలు ప్రాంతాలను పరిశీలించారు. నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అంచనాలు రూపొందించడంతో పాటు, పాత స్తంభాల మార్పిడిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సేనపతి రాము తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయ వృద్ధురాలికి పోలీసుల అండ

- ఆశ్రమంలో చేర్చి కుటుంబానికి అప్పగింత



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరాశ్రయంగా తిరుగుతున్న ఇందుల వీరేశమ్మ (65)ను పోలీసులు రక్షణలోకి తీసుకున్నారు. విచారణలో ఆమె అనకాపల్లి గ్రామానికి చెందినదిగా గుర్తించారు.ఆమెను చినముసిడివాడలోని శక్తి సద,న్ (సీడ్ ఆర్గనైజేషన్) ఆశ్రమంలో చేర్చి వసతి, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించారు. అనంతరం బంధువుల ఆచూకీ కనుగొని, ధృవపత్రాలు పరిశీలించిన తర్వాత ఆమెను మనవడు కాండ్రేగుల శ్రీనుకు అప్పగించారు.వృద్ధులు, నిరాశ్రయులకు సహాయం చేయడంలో పోలీసులు ముందుంటారని ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు.

## స్వచ్ఛాంధ్రలో భాగంగా పెందుర్తి పోలీసుల శుభ్రత కార్యక్రమం

- స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు ప్రజలకు అవగాహన పిలుపు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాన్ని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు.ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు స్టేషన్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో చెత్తను తొలగించి శుభ్రత చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎస్ఏఎస్ఏ యాప్‌లో, ఫీల్డ్ స్టాఫ్ గ్రూపుల్లో అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి తమ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచాలని పోలీస్ అధికారులు సూచించారు.

## 66వ వార్డులో స్వచ్ఛాంధ్ర అవగాహన

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



66వ వార్డు కొత్త గాజువాక జంక్షన్ పరిసరాల్లో శనివారం ఖిస్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రఖి కార్యక్రమం నిర్వహించారు. గాజువాక జోన్ జీవీఎంసీ ఏ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్, ఎస్ ఎస్ కోటేశ్వరావు శానిటరీ సిబ్బంది,వార్డు టీడీపీ మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో దుకాణదారులకు ప్లాస్టిక్ నిషేధం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వార్డులోని గెడ్డలు, కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రతన్ కాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

69 వ వార్డు తుంగలాం గ్రామంలో గల శ్రీ జై సంతోషిమాత ఆలయ పుర నిర్మాణం నిమిత్తం మింది వాస్తవ్యులు వైదా చంద్రశేఖర రావు, లక్ష్మీ ప్రసన్న దంపతులు100116/ రూపాయలు వార్డు కార్పొరేటర్ శ్రీ కాకి గోవింద రెడ్డి గారి చేతుల మీదుగా సంతోషిమాత ఆలయ కమిటీకి అందించినారు వీరికి గ్రామ కమిటీ మరియు సంతోషం ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేసినారు

## ఎట్టకేలకు నీళ్లకుండీల నుండి చిన్నాపురం వరకు తారురోడ్డు నిర్మాణం

పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



మండలంలో పలు గ్రామాల గుండా నీళ్లకుండీల జంక్షను నుండి చిన్నాపురం జంక్షను వరకు ఉన్న సుమారు 18 కిలోమీటర్ల పొడవు రోడ్డు గోతులమయ మవడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో అధికారులు తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అయితే గత ప్రభుత్వం హయామాలో ఐదు సంవత్సరాలపాటు ఈ రోడ్డును పట్టించుకోక పోవడంతో వాహనదారులు నరకయాతన పడ్డారు. కనీసం మరమ్మతులను గత పాలకులు చేయించలేకపోయారు. అయితే వైసీపీ ప్రభుత్వం ముందు ఉన్న టీడీపీ ప్రభుత్వ హయామాలో అప్పటి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావే ఈ రోడ్డును అభివృద్ధి చేసారు. అలాగే ప్రస్తుతం కూడా టీడీపీ హయామాలో మళ్లీ గంటా శ్రీనివాసరావే ఈ రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు.


## సంస్థ ప్రగతిలో ఉద్యోగులదే కీలక పాత్ర

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



ఉక్కు ప్లాంట్ ప్రగతిలో ప్రతి ఒక్క ఉద్యోగి పాత్ర ఎంతో కీలకమని ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్ విభాగాధిపతి (హెచ్ ఓ డి ) ఎన్‌వి విజయానంద్ పేర్కొన్నారు. విభాగాధిపతిగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను శనివారం విభాగం ఇంటక్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉక్కు ఉత్పత్తుల బ్రాండింగ్‌లో ఈ విభాగం అత్యంత కీలకమని, ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి విభాగాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం కార్మిక నాయకులు స్పందిస్తూ.. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.దుర్గాప్రసాద్, మధు, ఎంవీ.రమణ, కె.దేవాది, జయరాజు, సత్యనారాయణ, రాజు, బాబురావు, నరసింహారావు, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డు సచివాలయ కమిటీల ఎంపిక



గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో వైకాపా సచివాలయ కమిటీల ఏర్పాటుపై శనివారం సమీక్ష నిర్వహించారు. గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి సూచనలతో వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. వార్డులోని ఎరుకులవీధి, కళింగవీధి (1, 2), గణేష్ నగర్, వడ్లపూడి (1, 2) సచివాలయాలకు నూతన కమిటీలను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్నేటి రమణ, చిత్రాడ వెంకటరమణ, ప్రగడ శ్రీనివాసరావు,ముద్దపు దామోదరావు, దుగ్గపు దానప్పలు,పిన్నింటి సంతోష్, గాలి ఆనంద్ పాల్గొన్నారు.

## కోరాడ గ్రామంలో ఘనంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం

పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలో కోరాడ గ్రామంలో మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి ఆధ్వర్యంలో అధికారులు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు ఎండిఒ కె రూపేష్ గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులను, డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం డ్వాక్రా వెలుగు సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథంపై గ్రామాలలో ప్రచారం చేయాలని వార ఆదేశించారు.

## ప్రేమ పేరిట ప్రాణాల బలి..!

- హైదరాబాద్‌లో ఆరంభమైన కథ.. భీమిలిలో ముగింపు
- ప్రేయసి మృతి, ప్రియుడి ప్రాణత్యాగం - బయటపడ్డ ట్రయాంగిల్ లవ్ స్టోరీ..!
- రెండు కుటుంబాల్లో కన్నీటి మబ్బులు



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

ప్రేమ వ్యవహారం రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ లో ప్రేయసి ఆత్మహత్యాయత్నం అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందగా, కేసు నమోదవడంతో భయాందోళనకు గురైన ప్రియుడు విశాఖపట్నం జిల్లా భీమిలిలో హోటల్ గదిలో విషం సేవించి ప్రాణాలు తీసుకున్న ఘటన వెలుగుచూసింది. భీమిలి సాగరతీరంలో ఘటన పోలీసుల వివరాల ప్రకారం.. విశాఖ కోటవీధికి చెందిన రాజాన శ్యాంకుమార్ (26) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడే పావని అనే యువతితో పరిచయం ప్రేమగా మారింది. ఇటీవల ఇద్దరి మధ్య తలెత్తిన వ్యక్తిగత విభేదాలు తీవ్రరూపం దాల్చాయి. ఈ నేపథ్యంలో యువతి ఆత్మహత్యాయత్నం చేయగా, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో శ్యాంకుమార్‌పై కేసు నమోదైంది. చికిత్స పొందుతున్న యువతి పరిస్థితి విషమించి మృతి చెందినట్లు సమాచారం. కేసు భయంతో పరారై.. కేసు నమోదైన విషయం తెలిసిన శ్యాంకుమార్ భయంతో హైదరాబాద్ విడిచి విశాఖకు చేరుకున్నాడు. రెండు రోజుల క్రితం భీమిలి బ్రాహ్మణవీధిలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో గది తీసుకుని ఉంటున్నాడు. ఇదిలా ఉండగా యువతి మృతి చెందిన విషయం స్నేహితుల ద్వారా తెలుసుకుని తీవ్ర మనస్తాపానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. మద్యంలో విషం కలిపి సేవనం శుక్రవారం మధ్యాహ్నం గదిలోకి వెళ్లిన యువకుడు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన హోటల్ సిబ్బంది అదనపు తాళంతో తలుపులు తెరిచారు. లోపల యువకుడు మృతదేహంగా కనిపించడంతో వెంటనే భీమిలి పోలీసులకు సమాచారం అందించారు. గదిలో మద్యం సీసాలు, ఎలుకల మందు ప్యాకెట్లు, రెండు సూసైడ్ నోట్లు లభించాయి. టీషర్ట్‌ను ఫ్యాన్‌కు కట్టిన ఆనవాళ్లు ఉండటంతో ముందుగా ఉరివేసుకోవడానికి యత్నించి విఫలమై, అనంతరం మద్యంలో విషం కలిపి సేవించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.“నా చావుకు ఎవరూ కారణం కాదు” సూసైడ్ నోట్‌లో“నా చావుకు ఎవరూ కారణం కాదు. సారీ అమ్మ అని రాసి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి తమ్ముడు జోసెఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గత కేసులపై దర్యాప్తు శ్యాంకుమార్‌పై హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుతో పాటు, గతంలో ఆనందపురం పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు కూడా ఉన్నట్లు విచారణలో తెలిసినట్టు పోలీసులు తెలిపారు. యువకుని మృతికి సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## తారురోడ్డుగా అభివృద్ధి చెందనున్న మద్దిగ్రామ బైపాస్ రోడ్డు

పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో ఉన్న బైపాస్ రోడ్డు త్వరలో తారురోడ్డుగా అభివృద్ధి చెందనుంది.భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో ఈ రోడ్డు తారు రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం నిధులు విడుదలైనట్లు అధికారులు తెలిపారు. అయితే సింహాచలం, విజయనగరం రోడ్డు నుండి మద్దిగ్రామ శ్మశానం సమీపం నుండి విలాసఖానపాలెం రోడ్డు వరకు మట్టిరోడ్డుగా ఉన్న ఈ బైపాస్ రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేస్తారని అధికారులు తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయామాలో 2022 ఫిబ్రవరి 25 న అప్పటి మంత్రి అవంతి శ్రీనివాసరావు తారురోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. అయితే పంటల పొలాల మధ్య రోడ్డులేకపోవడంతో ఎంపీపీ రాంబాబు రైతులను ఒప్పించి మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.అప్పట్లో నిధులు మంజూరుకాక అసంపూర్తిగా నిలిచిపోయింది.గంటా శ్రీనివాసరావు చొరవతో తారురోడ్డుగా అభివృద్ధి చెందనుంది.

## జాతీయ కబడ్డీకి విశాఖ కెరటం... ఆంధ్ర జట్టుకు నోళ్ల తేజ ఎంపి!



గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

మట్టి ఆటలో మడమ తిప్పని పోరాట పటిమ కనబరుస్తూ.. విశాఖ కుర్రాడు జాతీయ స్థాయికి ఎగబాకాడు. గుజరాత్‌లోని వడోదర వేదికగా ఈ నెల 24 నుంచి 27 వరకు జరగనున్న 72వ సీనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు విశాఖపట్నం గంగవరం ప్రాంతానికి చెందిన నోళ్ల తేజ ఎంపికయ్యారు. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయికి.. గంగవరం గ్రామానికి చెందిన నోళ్ల కనకరావు కుమారుడైన తేజ, చిన్నతనం నుంచే కబడ్డీపై మక్కువ పెంచుకున్నారు. స్థానిక మైదానాల్లో ప్రాక్టీస్ మొదలుపెట్టి, కఠోర శ్రమతో మండల, జిల్లా స్థాయిల్లో రాణించి నేడు ప్రతిష్ఠాత్మకమైన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన అదానీ ఫౌండేషన్‌లో స్పోర్ట్స్ విభాగ కోచ్‌గా సేవలందిస్తున్నారు. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు తమ ప్రాంతానికి చెందిన యువకుడు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడంపై గాజువాక వాసులు, క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అదానీ ఫౌండేషన్‌కు ఈ సందర్భంగా తేజ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో తేజ తన ప్రతిభ చాటి రాష్ట్రానికి పతకం తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## రూ.1.90 కోట్ల పన్ను బాకీ....శాన్విరా ఇండస్ట్రీస్ గోదాము సీజ్..!


గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



జీవీఎంసీకి చెల్లించాల్సిన భారీ ఆస్తి పన్ను బకాయిల విషయంలో గాజువాక జోన్ రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజువాక పరిధిలో యెద్దుల వెంకటరమణ రెడ్డికి చెందిన శాన్విరా ఇండస్ట్రీస్ లిమిటెడ్ గోదామును శనివారం జీవీఎంసీ రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. సదరు పరిశ్రమకు సంబంధించిన గోదాము సుమారు కోటి 90 లక్షల రూపాయల ఆస్తి పన్నును జీవీఎంసీకి బకాయి పడింది. ఈ మేరకు బకాయిలు చెల్లించాలని అధికారులు గతంలోనే నోటీసులు జారీ చేసినప్పటికీ, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రంగంలోకి దిగిన రెవెన్యూ విభాగం కఠిన చర్యలు చేపట్టింది. గాజువాక జీవీఎంసీ రెవెన్యూ అధికారి రామ్ నారాయణ ఆధ్వర్యంలో ఆర్ఐలు శివ, రెడ్డి మోహన్, రాజేందర్, ఇతర సిబ్బంది గోదాము వద్దకు చేరుకుని దానిని సీజ్ చేశారు. పన్నులు సకాలంలో చెల్లించకపోతే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.భారీ మొత్తంలోపన్నులు ఎగవేసే సంస్థల జాబితాను సిద్ధం చేశామని,వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామని వారు పేర్కొన్నారు.

## నేటి నుంచి డీవైఎఫ్ఐ జన జాగృతి బైక్ యాత్ర


గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువతలో చైతన్యం నింపేందుకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 28 వరకు ఖిజన జాగృతి బైక్ యాత్రఖి నిర్వహించనున్నారు. శనివారం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో వెంకన్నపాలెం సీఐటీయూ కార్యాలయంలో దీనికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు బి.శ్రీను, ఎస్.వాసు మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతు న్నాయని, యువత ఈ వ్యసనాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు ఉదయం 7 గంటలకు శ్రీహరిపురం వాకింగ్ పార్క్ వద్ద ఈ యాత్ర ప్రారంభం కానుంది.కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సమీర్,నరేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## దుర్గమాంబ అమ్మవారిని దర్శించుకున్న తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



జీవీఎంసీ 88వ వార్డు జగ్గరాజుపేటలో శనివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో గాజువాక నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, నాయకులు నమ్మి శ్రీనివాస ప్రసాద్, మాడిస అప్పలరాజు, నమ్మి దుర్గారావు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంతోషీమాత ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం

గాజువాక,ఫిబ్రవరి21,ప్రభాతవార్త



69వ వార్డు తుంగలాం గ్రామంలోని శ్రీ జై సంతోషీమాత ఆలయ పునర్నిర్మాణానికి మింది ప్రాంతానికి చెందిన వైదా చంద్రశేఖర రావు, లక్ష్మీ ప్రసన్న దంపతులు భారీ విరాళం అందజేశారు. శనివారం వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సమక్షంలో రూ.1,00,116/ నగదును ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు గ్రామ కమిటీ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి అనిత

**పాయకరావుపేట, ఫిబ్రవరి 21:ప్రభాత వార్త**

పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. మండే ఎండను లెక్కచేయకుండా పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మంత్రి పేరుపేరునా మంత్రి అనిత కృతజ్ఞతలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని గుర్తుచేసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్న మంత్రి, గత 20 నెలల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.32 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఆర్ అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజే రూ.29 కోట్ల వ్యయంతో పలు రోడ్లకు శంకుస్థాపనలు చేశామని చెప్పారు. వెంకటనగరం గ్రామానికే సుమారు రూ.4 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని వెల్లడించారు. గ్రామంలో బీచ్ రోడ్డుకు సంబంధించిన సమస్యను పరిష్కరించామని, రూ.44 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఎండాకాలంలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జల జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి





కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20,000 ఆర్థికసాయం అందిస్తున్నామని,మత్స్యకారులకు ఇంజన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మత్స్యకార మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రానికి నాలుగు జెట్టీలు మంజూరైతే, పాయకరావుపేట నియోజకవర్గానికి రెండు జెట్టీలు తీసుకొచ్చానని పేర్కొన్నారు. వెంకటనగరం గ్రామంలో మినీ జెట్టి ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి అంటేనే చంద్రబాబు అనే నమ్మకం ప్రజల్లో ఉందని, 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు రాబోతున్నాయని, యువతకు వేలాది ఉద్యోగాలు కల్పించబడనున్నాయని తెలిపారు. భవిష్యత్తులో పాయకరావుపేట మరో జంషెడ్పూర్‌గా మారుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షుడు చెంచలపు ప్రదీప్, పట్టణ టిడిపి అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, నాయకులు పాల్గొన్నారు

## ధర్మవరంలో పర్యటించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**





పట్టణంలోని ధర్మవారం వీధిలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం పర్యటించారు.ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్న అక్కడ ప్రజలతో స్వయంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ మాట్లాడుతూ గత పాలకులు ప్రకటనల వరకే పరిమితమయ్యారని. ప్రజల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారులు ఇక్కడే ఉన్నారని వారి సమక్షంలోనే చెబుతున్నానని డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనధికారికంగా ఎవరైనా డ్రైనేజీ నిర్మాణం చేసిన వాటిపై పలకలు నిర్మాణం పెట్టిన వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్మవరం వీధిలో పర్యటిస్తూ అక్కడ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ నానాజీ, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఎలమంచిలి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**



పట్టణములోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే సుందర విజయకుమార్ 27 బాధితులకు సుమారు 13 లక్షల 76 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలు జనవాని తెలిపిన వెంటనే సంబంధిత అధికారులతో సమస్యలు తీరుస్తూ నిరంతరం అందరూ శ్రేయస్సు కోరేదే కూటమి ప్రభుత్వమని అన్నారు. నిరుపేదలకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను వెనువెంటనే పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భయం గుప్పెట్లో విద్యార్థులు...

**- పాఠశాల తరగతి గదిలో స్లాబ్ పెచ్చులు ఊడుపడుతున్న సంఘటన..**

**ఎలమంచిలి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**





పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో స్లాబ్ పెచ్చులు ఊడి ఒక్కసారిగా సీలింగ్ ఫ్యాన్ పై పడటంతో రెక్కలు పొంగిపోయాయని అదే విద్యార్థుల మీద పడితే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని పాఠశాల సిబ్బంది వాపోతున్నారు. తరగతి గదిలో పెచ్చులు ఊడి పడుతున్న సంఘటనలు జరుగుతున్న అక్కడే విద్యార్థులను పెట్టి విద్యను బోధించడం విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్లాబ్ పెచ్చులు పడుతున్న సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయగా ఎస్ ఎస్ ఏ డిప్యూటీ ఈ ఈ శనివారం పాఠశాలలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పాఠశాలలోని దాదాపు అన్ని గదులు స్లాబులు ఇదే విధంగా శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎప్పుడు ఏ గదిలో పెచ్చులు ఊడి పడతాయో అని అంటూ విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ఉన్నతి అధికారులు వెంటనే స్పందించి తరగతి గదులను నిర్మించాలని కోరుతున్నారు.

## అగ్ని ప్రమాదంలో 16 ఎకరాల జీడి మామిడి తోట దగ్ధం..

**ఎలమంచిలి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కొక్కిరాపల్లి శివారు రెల్లి కాలనీ సమీపంలో జీడి మామిడి తోటలో శనివారం ఒక్కసారిగా భారీగా మంటలు చెల్లరేగాయి. అగ్ని ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించిన అప్రమత్తమైన సిబ్బంది సగనా స్థలానికి చేరుకుని గ్రామ జ్యోతి యువకుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ అగ్ని ప్రమాద కారణంగా సుమారు 16 ఎకరాల జీడి మామిడి తోట దట్టమయింది.

## నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాల పార్కింగ్ చేయాలి

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త)**



నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలుపుదల చేయాలని ట్రాఫిక్ సిఐ ఎం వెంకటనారాయణ వాహనదారులకు సూచించారు. శనివారం తుమ్మపాల సంతకు విచ్చేసిన వాహనదారులు అయిన వ్యాన్, మోటార్ సైకిల్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను రహదారులపై ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా, నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని సూచించారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులు, లేదా సరుకులు తీసుకెళ్లరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం అతివేగంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా కాపాడాలని వాహనదారులకు సూచించారు

## జాతీయ టైక్వాండో పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



టైక్వాండో పురుషుల విభాగం నుంచి మార్చి 16 నుంచి 20వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం జలంధర్లో నిర్వహించే పోటీల్లో నక్కపల్లి డిగ్రీ కళాశాల చెందిన రెండో సంవత్సరం విద్యార్థి గొన్న బత్తుల మోహన్ గణేష్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపకులు అభినందించారు. విశాఖపట్నంలో 19వ తేదీన నిర్వహించిన అండర్ 87 కేటగిరిలో పురుషుల విభాగం నుంచి జాతీయస్థాయి పోటీలకు మోహన్ కృష్ణ ఎంపికయ్యారు.

## ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించండి. ఎంపిడిఓ మీనా కుమారి

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 21 వార్త )**



మండలంలో పలు పంచాయతీలో( సచివాలయం) శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రమైన ఎస్ రాయవరం మేజర్ గ్రామ పంచాయతీ (సచివాలయం) లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ పి. మీనా కుమారి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలని ఆమె సూచించారు. ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ. పంచాయతీ కార్యదర్శి కర్రి శ్రీనివాసరావు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలి :జేసి

**అనకాపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**



ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారానే చెత్త లేని వాతావరణాన్ని సాధ్యం చేయగలమని జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ అన్నారు. శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, పరిసరాలు పరిశుభ్రం చేసే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని, ప్రజల సహకారంతో అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం అధికారులతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, అనకాపల్లి ఎంపీడీఓ పి.ఆశాజ్యోతి, టి ఎల్ పి ఓ మూర్తి , అనకాపల్లి డిప్యూటీ ఎంపీడీఓ రాము, పంచాయతీ అభివృద్ధి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ తరగతులు పరిశీలన.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం హెచ్.ఎమ్. కాంప్లెక్స్ చైర్మన్ పతివాడ విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశాలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్, మండల విద్యాశాఖ అదనపు అధికారి రుత్తల నాగన్న దొర, నోడల్ హెచ్ ఎం వేమగిరి నూకరాజు తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. వేంపాడు, గొడిచర్ల ,చిన్న దొడ్డి గళ్ళు ఉన్నత పాఠశాలలో కూడా హెచ్ఎం వి. బాలాజీ, సత్యారావు, వరలక్ష్మి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. నక్కపల్లి హైస్కూల్లో ఉన్న తరగతులలో నోడల్ హెచ్ ఎం వేమగిరి నూకరాజు మాట్లాడుతూ పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు మండలంలో శతశాతం ఫలితాలు సాధించాలన్నారు. రిసోర్స్ పర్సన్‌లతో వెనుకబడిన విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్చించాలన్నారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన డివైఈవో "అప్పారావు"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలో జానకయ్యపేట ఉన్నత పాఠశాలను శనివారం ఎలమంచిలి డివిజన్ జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఎలా అమలవుతుందో ఆయన పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను ఆయా అంశాలపై పలు ప్రశ్నలు వేయగా సంతృప్తికరమైన సమాధానాలను వారు ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. బషీర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివైఈవో పెన్నాడ అప్పారావు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఇంకనూ 23 రోజులు మాత్రమే పదవ తరగతి విద్యార్థులకు సమయం ఉండడంతో ప్రతి ఉపాధ్యాయుడు వెనుకబడిన విద్యార్థులపై దృష్టి కేంద్రీకరించి మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళలలో హెచ్ఎం బషీర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాత్రివేళ తరగగతులను నిర్వహిస్తున్నామని హెచ్ఎం మాట్లాడగా డివైఈవో పెన్నాడ అప్పారావు ఆయనను అభినందించారు. మంచి ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని అన్నారు.

## నక్కపల్లిలో జూద శిబిరం పై పోలీసుల దాడి

**- నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం.!**

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా నక్కపల్లి ఇన్‌స్పెక్టర్ మురళి నేతృత్వంలో, ఎస్సై సన్నీబాబు వారి సిబ్బంది కలిసి శుక్రవారం రాత్రి మండలంలో లోని పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నక్కపల్లి పట్నంలోని శెట్టిబలిజిపేట శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా జూదం (పేకాట) ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదగాళ్ల వద్ద నుండి నగదు11,460/, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. జూదానికి పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## విద్యార్థులకు పొదుపుపై అవగాహన సదస్సు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త )**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు పొదుపుపై విశాఖ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండి పొదుపు అలవాటు చేసుకోవడం విద్యార్థులకు మంచిదని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే చిన్నతనం నుండి పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీసం ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. బుర్రకథ రూపంలో ప్రతినిధులు పొదుపుపై సూచనలను. సలహాలు. అవగాహనలో రూపంలో తెలియజేశారు. ఈ అవగాహనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి షాదిక్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ఉద్యోగకల్పన దిశగా ఆంధ్రప్రదేశ్

**- విఎంఆర్‌డిఏ అబివృద్ధిని ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి**

**అనకాపల్లి, పిభ్రవరి21; (ప్రభాతవార్త)**



అత్యధిక ఉద్యోగ కల్పన దిశగా ఆంధ్రప్రదేశ్ పురోగమిస్తుందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు.ఎప్పటికప్పుడు అభివృద్ధి ని వి ఎం ఆర్ డి ఎ సమన్యాయం చేసుకోవడం ద్వారా ప్రభుత్వ లౌక్యం నెరవేరుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఎల్ ఇ ఏ అసోసియేట్స్ సౌత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు గాను ప్రజల యొక్క అభిప్రాయాలను సేకరణ లో బాగంగా మొదటి సమావేశం శనివారం స్తానికంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్టీఎంఏ కమిషనర్ తేజ్ భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తీసుకురావాలనుకుంటున్నారో వీరికి సమన్వయ పరుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్.. 2047 స్వర్ణాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అలాగే దేశ ప్రధాని ప్రపంచ దేశాల్లోనే నెంబర్ వన్ దేశంగా తీసుకురావాలని త్రిమూర్తుల సంకల్పంతో ఈ రాష్ట్రాన్ని ఎకనామిక్ జోన్ గా ప్రకటించబడిన విశాఖ ని తీర్చిదిద్దాలని ఆలోచనలతో 13 లక్షల కోట్ల రూపాయలతో ఒప్పందాలు జరిగాయని, దేశం మొత్తం మీద అత్యధిక 25 ఒప్పందాలు మన రాష్ట్రంలో జరిగాయని, కాకినాడలో గ్రీన్ అమోనియా అచ్యుతాపురంలో గ్రీన్ హైడ్రోజన్, నక్కపల్లిలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి అత్యధిక ఉద్యోగ కల్పన దిశగా ముందుకు వెళ్తున్నారు అని అన్నారు. ఈ సంస్థ ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయం చేసుకుంటూ అందరి దగ్గర అభిప్రాయాలు తీసుకుంటూ అభివృద్ధి చేయాలని, టూరిజం, వాటర్ బాడీస్, రిక్రియేషన్ సెంటర్స్, పార్కులు అభివృద్ధి చేస్తూ స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమలకు సరిపడా స్కిల్స్ అభివృద్ధి పరుస్తూ, పరిశ్రమలకు తగినంత వాతావరణం కలిగిస్తూ, కోస్టల్ పై ఉన్న ఫిషరీస్ సంబంధించిన మెలకువలను అభివృద్ధి పరుస్తూ, వాతావరణ పరిశోధన చేసి వాతావరణ కాలుష్యం లేకుండా చేసే విధంగా కార్యక్రమాలు చేయాలని సూచనలు చేసి అభిప్రాయం తెలియపరిచారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం: అనకాపల్లి జిల్లా పోలీసుల శ్రమదానం

**అనకాపల్లి, ఫిబ్రవరి 21: (ప్రభాతవార్త)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, ఫిబ్రవరి నెల థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నివారణ మరియు అవగాహనపై అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం శ్రమదానం నిర్వహించారు.అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. కార్యాలయ గదులు, రికార్డు రూమ్‌లు పార్కింగ్ ప్రదేశాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, పర్యావరణ హితంగా నిర్మూలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది భూమికి, మానవ ఆరోగ్యానికి పెను ముప్పు. ఈ నెల థీమ్ ప్రకారం, ప్రతి పోలీస్ స్టేషన్ కార్యాలయం ప్లాస్టిక్ రహితంగా మారాలి. ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో కూడా పోలీస్ శాఖ ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నేతల బుద్ధులు మారాలి

**- వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్**

**అనకాపల్లి ఫిబ్రవరి 21 ;(ప్రభాతవార్త)**



శాసన మండలి లో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు బజారు రౌడీల మాదిరిగా కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల చూపిన వ్యవహారాన్ని శాసన మండలి సభ్యులు తీరును ఎండగడుతూ స్వామివారికి జరిగిన అపచారాన్ని తొలగిపోవాలని కోరుతూ శనివారం అంజియ్య కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రేజేటి చక్రవర్తి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగ జగదీష్ మాట్లాడుతూ జగన్ రెడ్డికి, బొత్స సత్యనారాయణ కు , వైసీపీ నాయకులకు సరియైన బుద్ధుని ప్రసాదించాలని అన్నారు. హిందూ దేవుళ్ళ పై రాజకీయం చేసినవారికి స్వామివారిని అవమానించిన వారికి భూమ్మీద లేకుండా పోయారని, మీ బుద్ధులు మారకపోతే అదే పరిస్థితి స్వామి వారు కల్పిస్తారని నాగ జగదీష్ అన్నారు. బొత్స కు నాగ జగదీష్ హితువు పలికారు. ఈ కార్యక్రమంలో భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, గొల్ల వీధి రామాలయం చైర్మన్ బోడి వెంకటరావు కాండ్రేగుల ముకుంద బొబ్బిలి గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల విషయంలో సత్వర చర్యలు చేపట్టండి

**- డివిఎంసి మెంబెర్స్ విజ్ఞప్తి**

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)**



ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో వేగవంతమైన విచారణ ద్వారా బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు శనివారం డి.ఎస్.పి శ్రావణి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు విషయంలో బాధితులకు తగిన భరోసా కల్పించి వారికి న్యాయం జరుగుతుందనే భరోసా కలిగించే విధంగా సిబ్బందికి సూచనలు ఇవ్వాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలలో యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, అందుచేత వారు అసాంఘిక కార్యక్రమాలకు కూడా ఆకర్షితుల అవుతున్నారని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటువంటి ప్రాంతాలలో చట్టాల పట్ల అవగాహన కలిగే విధంగా యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు . ప్రభుత్వం వారు ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి ఆ ప్రాంతంలో ఉన్న పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు బొడ్డేడ అప్పారావు , సూదికొండ మాణిక్యాలరావు, గాతాడ సహదేవుడు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 2/22/2026 1:12 AM Page 1






## సబ్సిడీపై పాడి గేదెలు పంపిణీ



**రంపచోడవరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
పోలవరం జిల్లాలోని మహిళలు పాడి పరిశ్రమ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సబ్సిడీపై పాడి గేదెలు పంపిణీ చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని గంగవరం, రాజవొమ్మంగి, అడ్డ తీగల మండలాల్లోని 180 మంది మహిళలకు మూడు కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో ఒక్కొక్క మహిళా లబ్ధిదారునికి రెండు పాడి గేదలు చొప్పున 90 శాతం సబ్సిడీపై మహిళా మణులకు పాడి గేదెల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పాడి గేదెల మంజూరు చేసిన మహిళా మణులకు మూడు నెలల పాటు గేదెలకు పశుగ్రాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఒక్కొక్క గోకులం షెడ్డు కు 22 లక్షల రూపాయల వ్యయంతో 3 కోట్ల 96 లక్షల రూపాయల వ్యయంతో గంగవరం మండలంలోని 7 గోకులం షెడ్లు, రాజవొమ్మంగి మండలంలో 6 గోకులం షెడ్లు, అడ్డతీగల మండలంలో 5 గోకులం షెడ్లు మొత్తం మూడు మండలాల్లో 18 గోకులం షెడ్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గోకులం షెడ్లు నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలోని మహిళలు పాడి పరిశ్రమ ద్వారా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మహిళలకు ఏర్పాటుచేసిన పాడి గేదెలకు ఇన్సూరెన్స్, మూడు నెలల పాటు పశుగ్రాసం, గోకులం షెడ్లలో ఏవిధంగా పాడి గేదెలను పెంచుతున్నది ఎప్పటికప్పుడు పరివేక్షించాలని రంపచోడవరం ఎపిఓ జనరల్ డిఎన్వి రమణను, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలి

**రంపచోడవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతి స్కూల్ నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (ససా) కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైనా ముసురుమిల్లి ఎంపీటీసీ వంశి కుంజం. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ప్రజలందరు తగ్గించాలని వాటి వాడకం వలన భూమికి చాలా నష్టం కలుగుతుందని ప్లాస్టిక్ వాడకం ప్రజలు అందరూ తగ్గించాలని తెలిపారు. పంచాయతి కిరాణా షాపు లో ప్లాస్టిక్ వాడకం తగ్గించేలా పంచాయతి అధికారులు చూడాలని, ముందుగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి అన్నారు. అనంతరం చెత్త సేకరణ షెడ్ ను పరిశీలించి తడిచెత్త పొడిచెత్త సేకరణ చేసి షెడ్ లో తీసుకోవచ్చి డంపింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి పంచాయతి కార్యదర్శి కామరాజు,సచివాలయ సిబ్బంది,టీచర్స్,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

## డిజిటల్ యుగంలో శ్రేష్ట భారత్ నుండి వికసిత్ భారత్ 2047 వైపు అడుగులు

### - అంశంపై చింతూరు డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

**చింతూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**




చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం మరియు అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్ఛిథార్ శిక్ష అభియాన్(శిలీ గిలీబీతి) ఆర్థిక సహకారంతో డిజిటల్ యుగంలో శ్రేష్ట భారత్ నుండి వికసిత్ భారత్ 2047 వైపు అడుగులు అనే అంశంపై శనివారం జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం మాట్లాడుతూ డిజిటల్ యుగంలో అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడం ద్వారా 2047నాటికి వికసిత్ భారత్ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ అటానమస్ కళాశాల వాణిజ్య శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డా. జె. పాండురంగారావు, విశాఖపట్నం ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ నుండి విజిటింగ్ ప్రొఫెసర్ డా. ఆర్ఎస్ఆర్ కె. కిరణ్ కుమార్, సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అసోసియేట్ ప్రొఫెసర్ డా. డి. వి. నాగేశ్వరరావు, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అర్థశాస్త్ర విభాగధిపతి కె.అవిలాహ్ ముఖ్య వక్తలుగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర,మహిళా శక్తితో 2047 నాటికి ఇండియా అభివృద్ధి చెందిన దేశం కాగలదని,దానిని సాధించే దిశలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, కృత్రిమ మేధస్సును అందరూ అర్థం చేసుకొని అందిపుచ్చుకుంటేనే సమ్మిళిత అభివృద్ధి సాధ్యం అవుతుందని, వికసిత్ భారత్ 2047 సాధనలో వ్యవసాయ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వికసిత్ భారత్ 2047కి హరిత పరిశ్రమలు ఆవిర్భా విస్తాయని క్లుప్తంగా వివరించారు. అనంతరం ముఖ్య వక్తలను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువ ఫ్లవర్ ప్లాంట్ లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ నిర్ణయం విద్యార్థుల కళ్ళలో ఆనందం

### - ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు

**ముంచంగి పుట్టు ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)**
విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 1200 ఓట్లు విడుదల చేసిన సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జూనియర్ కళాశాల లో ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు ..కిల్లో సన్యాసమ్మ సంధ్య ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలపై ప్రత్యేక సమావేశాన్ని కళాశాల విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు మండల నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం 4 వేల కోట్లు బకాయిలు పెడితే దానిని నారా లోకేష్ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో దఫదఫాలుగా చెల్లిస్తున్నారన్నారాని. తాజాగా రూ.1200 కోట్లు బకాయిలను చెల్లించి విద్యార్థులకు పెద్దన్నగా నిలిచారన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించి విద్యార్థులకు అండగా నీలిచిన ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌కి మండల నాయకులు ధన్యవాద ములు తెలిపారు. ఇప్పటివరకు రూ.2,986 వేల కోట్లను ఫీజు రియంబర్స్మెంట్ కూటమి ప్రభుత్వం చెల్లించిందని, విద్యా వ్యవస్థలో మార్పులు కోసం నారా లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని వారన్నారు. నారా లోకేష్ ఎన్నికల సమయంలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించి విద్యార్థులకు అండగా ఉంటానని, ఇచ్చిన మాటకు కట్టుబడి దాపాదపలుగా చెల్లించి ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నరన్నారు. ముంచంగిపుట్టు మండలం లో కళాశాలలో, ఆశ్రమ పాఠశాలలో నూతన భవనాలు మంజూరు చేసి, విద్యార్థులకు ఎటువంటి వసతి ఆహారం సమస్యలు లేకుండా, చూస్తున్నారని, గిరిజన ప్రాం తనికి కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముంచంగి పుట్టు అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య, మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనై జషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, అసెంబ్లీ వైస్ ప్రెసి డెంట్ నిలకంతం పాత్రో,మండల సంయుక్త,మండల సెల్ కార్యదర్శి ,క్లస్టర్ ఇంచార్జ మజ్జి చిన్ని బాబు, మాకవరం పంచాయతీ కార్యదర్శి నాయకం గోపాల్, పిసా అధ్యక్షులు పాలసీ సిద్ధూ, యూని ట్ కో కన్వీనర్ వనుగు రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ కొండసీమ సింహాచలం,బూత్ ఇంచార్జ సిద్దు, పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ చైర్మన్

**రంపచోడవరం ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి గుర్తేడు మండలంలో విస్తృత పర్యటన నిర్వహించి గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గూడెంకొత్తవీధి మండలం ధారకొండ గ్రామంలోని శ్రీ దారలమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకుని, అనంతరం స్థానిక గిరిజన పాఠశాలను, ఇర్లవాడ, మారేడుమిల్లి మండలం బొడ్లంక ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. పాఠశాల పరిశుభ్రత, భోజన మెనూ, వసతి సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులు మరియు ప్రధానోపాధ్యాయులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యా పరిస్థితులు, వసతి, భోజన సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. బాత్‌రూములు పాడైపోవడం, డైనింగ్ హాల్ పూర్తిగా దెబ్బతినడం, నీటి కుళాయిలు మరియు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిని గమనించారు. ఈ సమస్యలను తక్షణమే





పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులను పరామర్శించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని, సికిల్ సెల్ (రక్తహీనత) బాధితుల సంఖ్యపై స్థానిక వైద్యాధికారులతో చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల అధికారులకు సూచించారు. విద్య, వైద్యం, సచివాలయ సేవలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం పూర్తి బాధ్యతతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంటానని చైర్మన్ హామీ ఇచ్చారు.

## అల్లూరి జిల్లా రిజిస్టర్‌గా సిహెచ్ నరసింహ మూర్తి బాధ్యతలు స్వీకరణ

**పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త**



అల్లురిశీతారామరాజు జిల్లా రిజిస్టర్ గా సిహెచ్ నరసింహ మూర్తి పాడేరు జిల్లా కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. నరసింహామూర్తి అనకాపల్లి జిల్లా నక్కపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో గ్రేడ్1 రిజిస్టర్ గా విధులు నిర్వర్తిస్తూ అల్లూరి జిల్లా రిజిస్టర్ గా పదోన్నతిపై వచ్చారు.జిల్లా రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన నరసింహ మూర్తికి పాడేరు సబ్ రిజిస్టర్ కాళ్ళ రమేష్,రంపచోడవరం సబ్ రిజిస్టర్ దురు ఉపేంద్ర,జూనియర్ అసిస్టెంట్స్ ఏం.ఉమా శంకరీ,ఆఫీస్ సబార్డినేట్ ప్రసాద్ పులబోకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత బలోపేతం

### - జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ లాలం భాస్కర్ రావు

**పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు కీలక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ లాలం భాస్కర్ రావు ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ ప్రాజెక్ట్ పరిధిలో కొత్తగా ఎంపికైన గ్రామాల్లో రైతుల నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 8 మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఫీల్డ్ స్థాయిలో రైతులను ఎలా నమోదు చేయాలి,"కృషి మ్యాపర్" యాప్‌లో వారి వివరాలను ఏ విధంగా నమోదు చేయాలనే అంశాలపై సమగ్రంగా వివరించారు. రైతుల భూవివరాలు, పంట వివరాలు, సాగు విధానం వంటి సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం మట్టినమూనాల సేకరణపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. రబీ సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదవుతుండటంతో రైతులు భూమిని ఖాళీగా వదిలేస్తున్నారని, ఇలా చేయడం వల్ల సూర్యరశ్మి నేరుగా నేలపై పడటం ద్వారా నేలలో ఉన్న సూక్ష్మజీవులు నశించి, భూమి సారాన్ని కోల్పోయి ఆర్గానిక్ శాతం తగ్గిపోతుందని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా భూమిని కప్పి ఉంచే విధంగా విత్తన గుళికలు తయారు చేసి చల్లితే, తగిన వర్షపాతం నమోదైనప్పుడు అవి మొలకెత్తి భూమి సారాన్ని కాపాడుతాయని తెలిపారు. విత్తన గుళికలను ఏ విధంగా తయారు చేయాలి, వాటిని ఎప్పుడు మరియు ఎలా వాడాలి అనే అంశాలను ప్రదర్శన ద్వారా వివరించారు. అలాగే ఈక్రాప్ డేటాను సకాలంలో, సరైన విధంగా నమోదు చేయడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. పంటల వివరాలు, సాగు విస్తీర్ణం, రైతుల సమాచారం వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రణాళికాబద్ధ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

## బాక్సైట్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు ప్రకటించాలి

### - నూరు శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పెట్టాలి

**పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ కి ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు వివిధ గిరిజన సమస్యలపై వినతి పత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం అందజేశారు. బాక్సైట్ తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకం అరకుచింతపల్లి అటవీ ప్రాంతంలోని 6 బ్లాకులు (చింతపల్లి, సప్పర్ల, అనంతగిరి, గుర్తేడు, గూడెం, కాటంరాజ్ కొండలు)లో సుమారు 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయని, ఏపీఎండీసీ పేరిట లీజులు మంజూరు చేసి మైనింగ్ పునఃప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది ఆదివాసీల హక్కులు, పర్యావరణాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. గతంలో (2005 07) జిందాల్, రస్ అల్ ఖైమా (ఆనాక్) ఒప్పందాలలో సీఏజీ నివేదికలో బయటపడిన లోపాలు (బాక్సైట్ విలువ తక్కువ చేయడం, ఆదివాసీ హక్కుల ఉల్లంఘనలు)ను గుర్తు చేస్తూ, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006, పెసా యాక్ట్ ప్రకారం గ్రామసభల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశాము. అడవుల నాశనం, నీటి కాలుష్యం, ఆదివాసీల జీవనోపాధి (కాఫీ, వ్యవసాయం, అటవీ ఉత్పత్తులు) నాశనం అవుతాయని వివరించారు.అటవీ, పర్యావరణ అనుమతులు కూడా రద్దు చేయాలని కోరారు.గిరిజన సలహా మండలి (టీఏసీ)లో బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. ఆదివాసీ ప్రజా సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన ఏ ప్రయత్నాలనైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఆదివాసీలకు 100 రిజర్వేషన్లు - తక్షణ అమలు చేయాలి.. 2025 మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు భర్తీ చేయడం వల్ల ఆదివాసీ యువత తీవ్ర ఆందోళన, నిరాశ వ్యక్తం చేస్తోంది. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ పి.అప్పలనరస, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధా కృష్ణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వంతాల నాగేశ్వరరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన్న, ఆదివాసీ మిత్ర డైరెక్టర్ కాకర్ల మన్మధరావు, మూలనివాస్ జిల్లా అధ్యక్షులు కర్ణా వై. కుమార్, ఆదివాసీ నిరుద్యోగ సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ, శీనీ। జిల్లా కార్యదర్శి కొర్రా కార్తీక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌బి పోతురాజు, ఆదివాసీ మాతృ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సీదరి జగన్, స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు జి.బాను సి.హెచ్. రావు, చిన్నరావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిట్టిబ్బాయి ఆధ్వర్యంలో భాషా విభాగాల అధ్యాపకులు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు తెలుగు శాఖ అధిపతి డాక్టర్ రసూల్ మాతృభాష ప్రాముఖ్యత అన్య భాషల ప్రభావం గూర్చి విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసం చేసారు.ఐ క్యు ఎ సి క్వాఆర్డినేటర్ మరియు ఆంగ్ల శాఖ అధికారి పి.కోటేశ్వరరావు మాతృభాష పరిరక్షణ గురించి ఉపన్యాసం ఇచ్చారు. కార్యక్రమంలో ఆంగ్ల శాఖ అధ్యాపకురాలు కె. నిర్మలాదేవి, మాతృభాష మాట్లాడడంలో ఉన్న సౌలభ్యాన్ని గూర్చి మాట్లాడారు. తెలుగు శాఖ అధ్యాపకులు అయినా ఎం.రాధా కుమారి మాతృభాషా దినోత్సవం ప్రాముఖ్యత గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర శాఖ అధ్యాపకులు టి.సుమిత్ర,చరిత్ర అధ్యాపకులు ఈ.వి. జయలక్ష్మీ,హిందీఅధ్యాపకులు యు.వారిజ ప్రాంతీయ భాషలనుగూర్చి విద్యార్థులఉద్దేశించి మాట్లాడారు.

## గ్రామాల్లో సమస్యలు తీర్చటానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**



గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయని, సమస్యలు తీర్చటానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని, ఎంపిపి కారం.లక్ష్మి అధికారులకు సురకలు వేశారు. విధుల పట్ల నిర్లక్షం ప్రదర్శిస్తున్న అధికారుల పనితీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం వి.ఆర్.పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఎంపిపి లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.
సమావేశంలో సర్పంచ్ లు గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను ఏకరువు పెట్టారు. కీలకమైన పలు శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవటంతో, వారి తీరుపై సర్పంచ్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, లో ఓల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందుకు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలం సమీపిస్తున్నా చాలా గ్రామాల్లో తాగునీటి సౌకర్యం మెరుగుపడలేదని, పైపులైన్ల మరమ్మతులు చేపట్టడం లేదని సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సకాలంలో చెల్లింపులు జరగటం లేదన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని వారు ఆరోపించారు. సర్పంచ్ ల ఆరోపణలపై ఎంపిపి లక్ష్మి స్పందించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం సంభందిత శాఖల అధికారులు తమ తమ శాఖలవారీగా నివేదికలు సిద్ధం చేయాలన్నారు. తదుపరి సమావేశం నాటికి పెండింగ్ సమస్యలపై స్పష్టమైన పురోగతి సాధించాలన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ఇమ్మానుయేల్, ఎంపిటిసిలు పూనెం.ప్రతీఫ్ కుమార్, బంధం.విజయలక్ష్మి, వాళ్ళ.వెంకటేశ్వరరెడ్డి, వడ్డణపు.శారద, సర్పంచ్ లు పులి.సంతోష్ కుమార్, పూనెం.సరోజిని, వెట్టి.లక్ష్మి, కారం.బుచ్చమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవుడితో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

### - వైసిపి తీరుపై టిడిపి అరకు ఇంచార్జ్ సియ్యారి దొన్ను దొర

**అరకు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



దేవుడితో వైసిపి నీచ రాజకీయాలు చేస్తుందని ఇది సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. అరకు లోయలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డికి వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి లేదని హిందుత్వ భావాలు అంటే కనీసం లెక్క లేదన్నారు. దేవదేవుని కూడా నీచ రాజకీయాలకు వాడుకునే స్థితికి వైసిపి దిగింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్లో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ఫోటోలను చెప్పులు వేసుకుని నినాదాలు చేస్తూ రాజకీయాలు చేసే నీచానికి వైసీపీ నేతలు దిగారు అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను బూతులు వెకిలి చేష్టలను కేంద్రాలుగా మార్చి ఇప్పుడు ఏకంగా దేవుడు ఫోటోలతో దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారన్నారు. హిందూమత విశ్వాసాల పట్ల తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలు సంస్కృతి పట్ల జగన్మోహన్ రెడ్డికి తొలినుంచి చిన్న చూపేనన్నారు. పవిత్రమైన దేవుడు ప్రసాదాన్ని జంతువులు కొవ్వు ప్రమాద రసాయనాలతో కల్తీ చేశారని అన్నారు. శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్ తో రాజీ చేసుకొని అతను ఆస్తులను టిటిడి పేరిట రాయించి దొంగలకు పెద్దన్నగా జగన్ నిలిచారన్నారు. శ్రీవారి ఆలయంలో శ్రీవారి నామస్మరణ తప్ప మరేది వినిపించకూడదని అటువంటి పవిత్ర ప్రదేశంలో జగన్మోహన్ రెడ్డి పిన్ని చేత జగన్ రెడ్డి రక్షక గోవిందా అని పొడిగించుకొని శ్రీవారిని అవమానించి కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. టీటీడీ ఆస్తులను రాజకీయ అవసరాలకు గత ఎన్నికలు ఉపయోగించుకున్నారని ఎన్నికల ప్రచారాల్లో కరపత్రంగా లక్షలాది లడ్డూలను వైసీపీ నాయకులు పంచారన్నారు. టీటీడీ నిధులను దారిమల్లించి తిరుపతి నగరపాలక సంస్థ పేరుట కోట్లాది రూపాయలు దోచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలోఎంపిటిసి కిలో కుమార్, మాజీ సూపర్ ఎంపిటిసి వంతల వెంకట్రావు, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బురిడీ కొమ్ములు నాయుడు, బస్కి పంచాయితీ సీనియర్ నాయకుడు సమర్ది లైచోన్, చిన్నలగుడు పంచాయతీ అధ్యక్షుడు పాంగి భగత్, క్లస్టర్ ఇంచార్జి కిలో మోహన్ దాస్, టిడిపి నాయకుడు సాగర రామారావు, గొల్లూరి దయానిది, టిడిపి నాయకుడు, కిల్లో నాగేంద్ర బాబు, పీసా అధ్యక్షుడు పాంగి రవి. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం


**అడ్డతీగల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



స్థానిక అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, విజయంతంగా నిర్వహించబడింది. హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పండ సతీష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులతో పాటు సిబ్బంది అందరూ చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శ్రమదానం ప్రాముఖ్యతను వివరిస్తూ, పరిసరాల శుభ్రత వ్యాధుల నివారణకు తొలి మెట్టు అని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ హర్ష మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని, తాను కూడా ప్రతిరోజూ కొంత సమయాన్ని పరిసరాల పరిశుభ్రత కోసం కేటాయిస్తానని, ఇతరుల్లో అవగాహన కల్పిస్తానని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి కౌన్సిలర్ నారే వాసు, వైద్యులు మరియు సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. నిత్యం శుభ్రత పాటించడం ద్వారా అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చని వాసు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో పాటు వసంత, ఊహ, దేవుడు, లక్ష్మి, శాంతి, సునీత, రమణారెడ్డి, శివ, వెంకట లక్ష్మి మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**రంపచోడవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పోలవరం జిల్లా రంపచోడవరం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి ఫుట్ బాల్ కు ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న అగ్నిహోత్రి, ఎనిమిదో తరగతి చదువుతున్న చంద్రకళ కాకినాడ రాష్ట్ర స్థాయిలో పాల్గొని తమ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రాజుబాబు తెలిపారు. ఈనెల 23 నుండి కేరళలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక తమ స్కూల్ విద్యార్థులు ఎంపిక అవడం పై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

ong-12_ong-12.qxd 2/22/2026 1:12 AM Page 1



## తిరుమల గుడికి అప్రతిష్ట తీసుకొస్తున్న వైసీపీ పార్టీకి పుట్టగతులు ఉండవు

**అనకాపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త)**



ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానానికి గత వైసిపి సర్కారు అప్రతిష్ట తీసుకొచ్చిందని, భవిష్యత్తులో ఆ పార్టీ పూర్తిగా ఉనికిని కోల్పోతుందని కూటమి రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు స్పష్టం చేశారు. సీఎం రమేష్ క్యాంప కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు లు మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలకు రాని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి శాసనమండలిలో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్సీల తో తప్పుడు ఆరోపణలు విమర్శలు చేసి ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూడటం సిగ్గుచేటు అన్నారు. జగన్ సర్కారు హయాంలో తిరుపతిలో అన్యమత ప్రచారం జరిగిందని, లడ్డుల్లో కల్తీ జరిగిందని, శ్రీవారి తలనీలాలను సైతం విదేశాలకు అమ్ముకున్నారని వారు ఆరోపించారు. వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో సతీసమేతంగా ఏనాడైనా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని ప్రశ్నించారు. తిరుపతికి ప్రతిష్టకు భంగం కలిగించే ఎన్ని చర్యలు చేపట్టారని ఫలితంగా ఘోర పరాజయం మూల్యం చెల్లించుకున్నారని వారు ఆరోపించారు. అయినప్పటికీ వారిలో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు . వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ గల్లంత కావడం తధ్యమని వారు అవహేళన చేశారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పీల గోవింద, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, స్టేట్ రోడ్ల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్ఐ విభీషణరావు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 21 ప్రభాత వార్త)**



రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా వాహన చోదకులు అందరూ రోడ్డు ప్రమాణ భద్రతలు పాటించాలని శనివారం ధర్మవరం జాతీయ రహదారిపై పలు వాహనాలను ఎస్ ఐ విభీషణరావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఆయన వాహన దారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాణ భద్రత పాటించిన వారి వాహనదారులపై ఎం వి యాక్ట్ ప్రకారం చలానాలు వేశామన్నారు.

## త్రాగునీటి సమస్యలు

**(రాంబిల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త)**



సుమారు 5000 పై చిలుకు జనాభా ఉన్న మండలంలో దిమిలిలో తామరచర్ల వీధిలో వారం రోజులుగా మంచినీటి పథకం నుండి త్రాగునీరు అందక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ వీధిలో సుమారు 2500 జనాభాకు ఈ పథకమే ఆధారమని అన్నారు, ట్యాంకు నుంచి కుళాయిలకు నీరందించే ఎయిర్ వాల్వులు దెబ్బతిన్నంతో ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు మహిళలు వాపోయారు, ప్రత్యామ్నాయంగా చేతి బోర్లు లేకపోవడంతో వారం రోజులుగా తాగునీటి కష్టాలు పడుతున్నామన్నారు, ఈ విషయమై ఆర్ డబ్ల్యు ఎస్ ఏ. ఈ కమల వికాస్ వద్ద ప్రస్తావించగా ట్యాంక్ నుండి కుళాయిలకు సరఫరా అయ్యే పైపులు వాల్వులు దెబ్బతింటే పంచాయితీలే మరమ్మత్తులు చేయించుకోవాలని చెప్పారు, అయితే గ్రామస్తులు పడుతున్న తాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శనివారం మరమ్మతులు చేపట్టామన్నారు, త్రాగునీరు అందించే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధించండి.. ఆరోగ్యాన్ని కాపాడండి

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 21 ప్రభాత వార్త)**



పెట్టుగోళ్లపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో భాగంగా శనివారం స్పెషల్ ఆఫీసర్ వెలుగు కె. జి.శివ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ నిషేధించండి. ఆరుబయట మలమూత్రాలు విసర్జించరాదని. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని. ఉదయాన్నే పంచాయతీ సిబ్బంది తెచ్చే స్వచ్ఛ రథంలో వీటిని వేయాలని. పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన అన్నారు.. అదే విధంగా ప్లాస్టిక్ వాడితే వచ్చే అనారోగ్యాలు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి. అల్లు నరసింహమూర్తి. సచివాలయం సిబ్బంది, క్లస్టర్ సిసి తాతీలు. విఓఏ. గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్షలకు అంతా సిద్ధం... 23 నుండి పరీక్షలు ప్రారంభం

**ఎలమంచిలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

ఈనెల 23 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రథమ సంవత్సరం 427 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 365 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీలో పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతున్నాయని, పరీక్షా కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

### టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా "అయినంపూడి".. సత్కరించిన హోంమంత్రి "అనిత"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని వేంపాడుకు చెందిన ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు లను నియమించారు. పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అప్పలరాజును ఎంపిక చేస్తూ సత్కరించారు. పార్టీని బలోపేతం చేసే విషయంలో కష్టపడి పని చేయాలని అప్పలరాజుకి మంత్రి అనిత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఏసిఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు ,పార్టీ నాయకులు కల్లేపల్లి వెంకటపతి రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ్ల శివరామకృష్ణ రాజు, అయినంపూడి రవిరాజు, శ్రీను (బాబులు రాజు) ,శ్రీను రాజు, అయినంపూడి శ్రీను (పాలు ), పల్లా రాంబాబు, నాగరాజు, గింజాల శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## మంచి ఫలితాలు సాధించాలి : ప్రిన్సిపాల్ "ఉషారాణి "

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి ,ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆశీస్సులతో ముందడుగు వేయాలని ప్రిన్సిపాల్ ఉషారాణి సూచించారు. కళాశాల ప్రాంగణంలో శనివారం ఎస్ఎంసి కమిటీ సభ్యులతో పరీక్షల విషయంలో విద్యార్థులు ఏ విధంగా వ్యవహరించాలని విషయంపై మాట్లాడారు. అనంతరం ఎస్ఎంసి సభ్యులు పోలినాటి వీరబాబు, రమణలు కలిసి పరీక్షలు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉన్నారు.

## మాతృభాష తల్లిపాల వంటిది

**నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు**

**నర్సీపట్నం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**



మాతృభాష తల్లిపాల వంటిదని, పరభాష పోత పాల వంటిదని నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు అన్నారు. శనివారం కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక మాతృభాషలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష అనేది ఒక జాతి సంస్కృతి సాంప్రదాయాలు విలువలకు ప్రతిబింబమని, మాతృభాషను కాపాడడం అంటే స్థానిక సంస్కృతిని కాపాడటం అని తెలిపారు. ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదని, కానీ మాతృభాషను మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం.ధర్మారావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడిందే పాడరా... పాచి పళ్ళ దాసరా...!

**- అధికారుల గైరాజల తీరుపై మండల సర్వసభ్య సమావేశం ఆగ్రహం**

**కొయ్యూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పాడిందే పాడరా... పాచిపళ్ళ దాసరా..! అన్న చందంగా కొంతమంది మండల అధికారుల తీరు ఉందని, మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి గైరాజరయ్యేందుకు ఎన్నో సాకులు చెబుతున్నారని ఎంపీపీ బడుగు రమేష్ బాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు, తాసిల్దార్ మురళి బాబు, కార్యాలయ ఏవో బాలమురళి కృష్ణ, ఏవో శివరాం ప్రసాద్, సిడిపిఓ దేవమని, వైద్యాధికారి స్నేహలతారెడ్డి, వెలుగు ఏపీఎం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, విద్యుత్ శాఖ ఏయి తదితర కొంతమంది అధికారులు హాజరవగా, అటవీశాఖ, హార్టికల్చర్, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, తదితర కొన్ని శాఖల అధికారులు ఏవో సాకులు చెప్పి గైరాజరయ్యారని ఆయన విచారం వ్యక్తం చేశారు. అధికారులే హాజరవకపోతే ఇక ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై ఎవరితో చర్చిస్తారని ఆయన ప్రశ్నించారు. కొంతమంది కూటమినేతల ఒత్తిడి మేరకే, కొంతమంది అధికారులు గైరాజరవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై నిరసన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని నిర్వహించినప్పటికీ అభివృద్ధిపై చర్చను బహిష్కరిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. అటుపై కార్యాలయం బయట ప్రజా ప్రతినిధులతో బైఠాయించి, అధికారుల తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భవిష్యత్తులో తాము పదవులు దిగిపోయినప్పటికీ, అధికారులు మాత్రం ప్రజాక్షేత్రంలో ప్రజలకు జవాబుదారీతనంతోనే పనిచేయడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీటీసీలు బిడిజన అప్పారావు, పిల్ల గంగాభవాని, సర్పంచులు దడాల రమేష్, రీమల శ్రీను, జంపా రాజకుమారి, పాటి నూక రత్నం తదితర ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం పై ఇంటింటా ప్రచారం సాగాలి..

**- శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



సనాతనధర్మంపై ప్రతీ ఇంటా ప్రచారం సాగాలని విజయవాడ అష్టక్షరీ పీఠం శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. దానధర్మ చారిటబుల్ ట్రస్టు కేంద్ర కమిటీ సభ్యులు సూర్య ఆధ్వర్యంలో మన్యంలో ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం రాజవొమ్మంగి మండలంలో మొదటగా జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని సందర్శించారు. గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, పెద్దలు ఆధ్వరంలో జలధారను వారధిగా పోసి ఆలయంలోకి ఆహ్వానించారు. పురోహితులు సాంబశివరావు పూజలను చేశారు. స్వామిజీకి వూర కామేశ్వరరావు హారతులను ఇచ్చారు. ఆలయ విశిష్టతను కాళ్ళకూరి రాంబాబు స్వామిజీకి తెలిపారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ మహాశివరాత్రి అయిన తరువాత ఈశివాలయాన్ని దర్శిం చుకొనే అదృష్టాన్ని పరమేశ్వరుడు కలిగిందన్నారు. ఎంతో మహిమ గల అత్యంత పురాతన ఆలయమన్నారు. దైవదర్శనానికి బొట్టు తప్పనిసరి అని తెలిపారు. దైవానికి అనుసంధానం చేసేది బొట్టు అని వివరించారు. కష్టపడితేనే ఫలితం అనడానికి ఈ ఆలయ గృహలో పూజ విధానమే నిదర్శమన్నారు. సనాతనధర్మం విలువను తెలుసు కోవాలన్నారు. బేధాలు ఏమిలేదన్నారు. నరుడు, నారాయణుడు ఒక్కటే అని వివరించారు. జీర్ణమైన దేవాలయాల్లో దీప, దూప నైవేద్యాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు పట్ల దార్మిక సంస్థల సేవా ప్రతినిధి డి. వి. డి. ప్రసాద్, సూర్య, దానధర్మ ట్రస్ట్ మండల కన్వీనర్ తాము సూరిబాబు లను స్వామిజీ అభినందించారు. సర్పంచ్ మురళీకృష్ణ ను దేవుని వస్త్రంతో సత్కరించారు. అనంతరం మండలంలో నెల్లిమెట్ల, నెల్లిమెట్ల కాలనీ, లబ్బర్తి, లాగరాయి, కింద్ర, కిర్రాబు, బోయపాడు గ్రామాల్లో ఆలయాలను సందర్శించి అధ్యాత్మికను వివరించారు. రాజవొమ్మంగి మండలంలో 30దేవాలయలకు ప్రతి నెలా పూజ సామాగ్రి ని ఇస్తామని దానధర్మ ధర్మ ట్రస్ట్ ప్రకటించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, డి. వి. డి. ప్రసాద్, తాము సూరిబాబు, సమరసత సేవా పొండే షన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి, వూర వీర్రాజు, వూర పాపారావు, సింగిరెడ్డి రవి, కాళ్ళకూరి రాంబాబు, కొప్పిసెట్టి దుర్గబాబు, కొంగర నాగు, చిత్రా మహేశ్వరరావు, గంటా లీలా కృష్ణ, కోసూరి పండబ్బాయి, బీమిరెడ్డి సత్యనారాయణ గోము వెంకటరమణ, చోడి శివకృష్ణ, పడాల కాటంరెడ్డి, పూసం మల్లుదొర, వివిధ గ్రామాల అర్చకులు పాల్గొన్నారు.

## గత స్నేహం.. కదిలించిన హృదయం..!

**మృతిచెందిన పూర్వ స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం**

**కొయ్యూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



గత స్నేహం కారణంగా కరిగిన హృదయాలు, తన స్నేహితుడి మరణం తో దినస్థితిలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకున్న సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మండలంలోని నడిం పాలెం పంచాయతీ నడింపాలెం గ్రామానికి చెందిన తూబెరి బాలరాజు ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ మేరకు ఈనెల 22న ఆదివారం గ్రామంలో ఆయన పెద్దకర్మ నిర్వహించనున్నారు. దీనిపై స్పందించిన ఆయన పూర్వ విద్యార్థి దశ స్నేహితులు జుర్రా రమేష్ కుమార్, కాకర దారమల్లేష్, శ్యామల శ్రీరామ్ సాగర్, నడిగెట్ల సతీష్, జగతి శంకర రావు, బోండ్ల శ్రీధర్, సోమేల నూకరాజు శనివారం గ్రామానికి మృతుడు తుబెరి బాలరాజు భార్యా పిల్లలను ఓదార్చి, తమకు తోచిన ఆర్థిక సాయం చేసి తమ వంతు స్నేహ గుణాన్ని చాటుకు న్నారు. దీనితో పూర్వ విద్యార్థుల ఉదారతా భావాన్ని పలువురు కొనియాడుతున్నారు.

## యు.చీడిపాలెం క్లస్టర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**కొయ్యురు, ఫిబ్రవరి 21 ప్రభాతవా ర్త**



మండల విద్యాశాఖ అధికారి 1 ఎల్. రాంబాబు శనివారం మండలంలోని యు.చీడిపాలెం క్లస్టర్ స్కూల్ని సందర్శించారు. క్లస్టర్ మీటింగ్ కి వచ్చిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో స్థానిక పాఠశాల క్లస్టర్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణ, కొయ్యురు ఎంఈఓ 1 రాంబాబు సమావేశమై క్లస్టర్ తరగతుల నిర్వహణ, కార్యాచరణ పై సంతృప్తిని వ్యక్తం చేసారు.ఇతర సమస్యలపై చర్చించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఎంఈఓ సందర్శన పట్ల క్లస్టర్ హెడ్ మాస్టర్ పి . కృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ. క్లస్టర్ విషయాల్లో కొన్ని సహాయసహకారాల్ని ఎప్పటి లాగే పూర్తిస్తాయిలో అందించాలని కోరారు .ఈ సమావేశంలో స్థానిక పాఠశాల సీనియర్ సహాయకులు కేఎల్ఎన్ రావు,మరియు పాఠశాల డిప్యూటీ వార్డెన్ కె .రాము, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

**నర్సీపట్నం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శనివారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని చింతపల్లి రోడ్డులో గంజాయి అక్రమ రవాణాపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా, ఎవరైనా గంజాయిని అక్రమంగా రవాణా చేసినా లేదా అలాంటి కార్యకలాపాలకు సహకరించినా, వారి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త )**



మండల కేంద్రంలో ఉన్న నక్కపల్లి బాలురు ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల ఇళ్లకు రాత్రి సమయాల్లో ఉపాధ్యాయులు వెళ్తున్నారు. విద్యార్థులు పరీక్షలు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారు అనేది వారి తల్లిదండ్రులు అడిగి తెలుసుకుని విద్యార్థులతో మాట్లాడుతున్నారు. శనివారం రాత్రి మండలంలోని ఎన్. నరసాపురం, బుచ్చి రాజుపేట,రాజయ్యపేట గ్రామాల లో తెలుగు ఉపాధ్యాయులు టి. వి. రమణ, ఎం. సత్యనారాయణ లు సందర్శించారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులు ను బాగా చదివించాలని పలు సూచనలు చేశారు పరీక్షలలో ఉతీర్ణత సాదించాలని ఆశీర్వదించారు.

## ఉక్కురుభ భీమలింగేశ్వర స్వామి క్షేత్రాన్ని సందర్శించనున్న రాజ్యం గురువు

**హుకుంపేట, ఫిబ్రవరి 21,ప్రభాత వార్త:**



హుకుంపేట మండలం తడిగిరి పంచాయతీ ఉక్కురు భ గ్రామంలో పూర్వం స్వయంభు వీ గావెలసిన శ్రీ శ్రీ భీమలింగేశ్వర స్వామివారి దేవాలయాన్ని ఈనెల 27వ తేదీ శుక్రవారం ప్రముఖ ఉపాసకులు శ్రీ వీ పి ఎస్ ఆర్ మూర్తి రాజం గురువు( శ్రీ పైడి దుర్గ పీఠం) సందర్శించనున్నారని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు లకే చిట్టిబాబు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక అభ్యర్థన మేరకు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆయన ఈ క్షేత్రాన్ని చేరుకుంటారని. ఆయన ఈఆలయాన్ని తొలిసారిగా సందర్శిస్తున్న నేపద్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామనిఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తడిగిరి పంచాయతీ పరిసరా గ్రామపంచాయతీ ప్రజలు భక్తులు శ్రేయోభిలాషులు మరియు ఈ ప్రాంత ఉద్యోగులు ఆరోజు మధ్యాహ్నం కార్యక్రమానికి రావాలని కమిటీ కోరింది. స్వామివారి కృపతో పాటు వారు ఆశీస్సులు పొందాలని అలాగే భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## కాంగ్రెస్ దశ్చర్యపై పాడేరులో తీవ్ర స్థాయి నిరసన

**- నరేంద్ర మోడీని ఎదుర్కోలేక కుట్రలు :బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి**

**పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త**



ఢిల్లీ కృత్రిమ మేధస్సు లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన రభసపై అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శనివారం పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద బీజేవైఎం అల్లూరి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు గోపాల్ పాత్రుడు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ దుస్సహసాన్ని ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు దేశ ప్రతిష్టను విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ముందు నిలవలేక ఇలాంటి దుస్సాహసాలకు పాల్పడడాన్ని తాముగా తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఢిల్లీ వేదికగా కొత్త ఆవిష్కరణలకు ఊతమిస్తున్న ఇండియా ఇంపాక్ట్ సమిట్ మద్దతు తెలపాల్సింది పోయి భారతదేశంపై దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చల్లా రామకృష్ణ, పెనుమాక రవికుమార్,కెజియా రాణి,మహేష్, కొండబాబు, యువమోర్చ నేతలు పాల్గొన్నారు.

## వారపుసంతలో తూనిక కొలతల శాఖ అధికారులు దాడులు

**- 12 మందిపై కేసులు నమోదు**

**హుకుంపేట, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**



మండల కేంద్రంలో జరుగు వారపుసంతలో గిరిజనుల కు తప్పుడు తూనికలతో మోసం చేస్తూ అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని తూనికల కొలతల శాఖ విశాఖ సిటీ అసిస్టెంట్ కంట్రోలర్ పిడిఎఫ్ అప్పలరాజు శనివారం తెలిపారు. వారపు సంతలో ప్రత్యేక తనిఖీ నిర్వహించగా తప్పుడు తూనికలకు పాల్పడుతున్న 12 మందిపై కేసులు నమోదు చేశామని అలాగే అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై మరియు స్టాంపుచేయని ఐదు కాటాలపై కూడా కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తప్పుడు తూనికలతో గిరిజనులు శ్రమను దోచుకుంటున్న వ్యాపారస్తులపై జరిమానాల విధించడమే కాకుండా వారిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు . అలాగే తూనికలు తూస్తున్న కాటాలకు స్టాంపు తప్పనిసరిగా ఉండాలని లేకాక ప్రతి సంవత్సరం విధిగా తూనికలు కొలతల కాటాలకు తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక తూనికల కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్ఎం రాధాకృష్ణ గాజువాక ఇన్స్పెక్టర్ కే, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రి పారిశుధ్యం పై చైర్మన్ దొన్నుదొర ఆరా

**- స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా ఆసుపత్రి సందర్శన**


**అరకులోయ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



ఆసుపత్రిల్లో పారిశుధ్య నిర్వహణ ఏ మాదిరిగా ఉందన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు శనివారం టిడిపి పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ .. సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పరిశీలన చేశారు. దీనిలో భాగంగా అరకులోయ ప్రభుత్వ ఆసుపత్రి ని చైర్మన్ దొన్నుదొర రోగుల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంటుంది? వైద్యులు తీరుపైనా,పారిశుధ్య కార్మికుల పనితీరుపైనా రోగులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఇది మాత్రమే కాకుండా మందులు సరఫరా పైన వైద్యులు అందిస్తున్న సేవలు పైన ఆరా తీస్తూ ఆసుపత్రి మొత్తం కలియతిరిగి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అనంతరం చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ అరకు ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ సంతృప్తికరంగా ఉందని వెల్లడించారు. వైద్య నిమిత్తం ఆస్పత్రిలో ఉండే రోగుల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే వారి ఆరోగ్యంగా ఉండి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది పారిశుధ్య సిబ్బంది చాలా చక్కగా తమ పరిసరాలను కాపాడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, ఏ ఎం సి చైర్మన్ బొరి బొరి బోరి లక్ష్మి, సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఎంపీటీసీ ఎల్ బి భీమరాజు, మాజీ అధ్యక్షురాలు వంతల ద్రౌపతి, టిడిపి సీనియర్ నాయకురాలు నూకరత్నం ఋషి సుస్మిత, అరకు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బురిడీ కొమ్ములు నాయుడు, మాజీ ఎంపిటిసి కిలో కుమార్, ఏఎంసి డైరెక్టర్ సోనాయి గంగ క్లస్టర్ ఇంచార్జి కొర్ర శేఖర్, క్లస్టర్ ఇన్చార్జి కిలో మోహన్ దాస్, బూత్ ఇన్చార్జి పాడి మినోతి, మాజీ సూపర్ ఎంపిటిసి వంతల వెంకటరావు, బస్కి టిడిపి సీనియర్ నాయకుడు సమర్డి లైచోన్, పెద్దలబడు పంచాయితీ అధ్యక్షుడు బోయి దామోదర్, మండల కార్యనిర్వాక కార్యదర్శి మరియు వార్డ్ నెంబర్ కిల్లో నాగరాజు, చిన్న లబుడు అధ్యక్షుడు పాంగి భగత్, సీనియర్ నాయకుడు అడ్డకట్ల సుబ్బారావు, బస్కి పంచాయితీ పీసా అధ్యక్షుడు పాంగి రవి, సాగర పంచాయతీ అధ్యక్షుడు కొర్ర బాబురావు, కొర్ర బాబురావు, టిడిపి నాయకుడు సాగర రామారావు, గొల్లూరి దయానిది, కిల్లో నాగేంద్రబాబు క్లస్టర్ ఇంచార్జి కొర్ర నాగరాజు, కూటమి నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

## క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు: 10వ తరగతి ఉత్తమ ఫలితాలే లక్ష్యం

**అడ్డతీగల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



అడ్డతీగల మండల పరిధిలోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలు ఆశ్రమ హై స్కూల్ డి. భీమవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డతీగల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపల్లి పాఠశాలల్లో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, మండలంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు ఈ సమావేశాలకు హాజరుకావడం ఆనందదాయకమని తెలిపారు. మొత్తం 303 మంది ఉపాధ్యాయులలో 280 మంది పాల్గొనడం శిక్షణ పట్ల ఉన్న ఆసక్తిని సూచిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు సులభ పద్ధతుల్లో, అర్థవంతంగా బోధించే విధానాలపై ఈ సమావేశాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఎఫ్. ఏ ,ఎస్ ఏ పరీక్షల విధానంలో వచ్చిన మార్పులను ఉపాధ్యాయులు సమగ్రంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరంలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు.సమావేశం లో ప్రధానోపాధ్యాయుడు పల్లాల బాలు రెడ్డి, సిఆర్పీలు వాసు, కె. అబ్బా యి రెడ్డి, బాలరాజు, తేజు రావు, నూకరాజు, అడపా రామారావు, బాల రవణమ్మ పాల్గొన్నారు.

## ఎంపీపీ, అధికారులచే స్వచ్ఛ రథం ప్రారంభం

**కొయ్యూరు ఫిబ్రవరి 21 ప్రభాత వార్త**



శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల స్వచ్ఛ రథాన్ని ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు, తహసిల్దార్ మురళి బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ స్వచ్ఛ రథాన్ని మండలంలోని 33 పంచాయతీలలో ఒక షెడ్యూల్ వారీగా నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఏవో బాలమురళీకృష్ణ, మర్రివాడ ఎంపీటీసీ పిల్లా గంగాభవాని, పలువురు మండల అధికారులు, కార్యదర్శిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సంపూర్ణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : ఎంపీడీవో త్రినాథ్



కవిటి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)
సంపూర్ణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కవిటి ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల పరిషత్ కామ శ్రీ చింతామణి ఆలయ రోడ్డు సమీప ప్రాంతాల్లో పారిశుధ్య పనుల ను చేపట్టారు. ఎంపీడీవో త్రినాథ్ మాట్లాడుతూ గ్రామాల్లో యువత యువజన సంఘాలు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ముక్తకంఠంతో అన్నారు. అలానే పలువురు కార్మికులతో పారిశుద్యం యొక్క ప్రతిజ్ఞ చేపట్టారు. ఏవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో మోహన్‌రావుతో పాటు పలువురు సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణిలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

కవిటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో శనివారం ఉదయం పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిందు మాధవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మాతృభాషపై పట్టు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన తెలుగు అక్షర ఆకృతి అందరిని ఆకట్టుకుంది. పాఠశాల ఏవో రాణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారతీయులందరూ మన మాతృభాషపై మక్కువ కలిగి మన భాషను అభివృద్ధిలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మారిన సంతబొమ్మాళి మండల సమావేశం

### సభ్యుల హాజరు అంతంత మాత్రం.. కానరాని అధికారుల హాజరు.. కోరం లేక రెండు గంటలు ఆలస్యం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
మండలంలోని సమస్యలు పరిష్కారం వేదికగా మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న మండల స్థాయి సమావేశాలు మొక్కుబడిగా మారుతున్నాయి. గ్రామ స్థాయిలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటికి పరిష్కార మార్గాలు దొరుకుతాయని నిర్వహిస్తున్న ఈ సమావేశాలు రానురాను ప్రాధాన్యత కోల్పోతున్నాయి. ముఖ్యంగా పాల్గొనవలసిన ఎంపీటీసీ సభ్యులు హాజరు అంతంత మాత్రంగా మారుతుంది. అదికూడా సమయ పాలన లేకుండా పోతుంది. 20 ఎంపీటీసీ సభ్యులున్న సంతబొమ్మాళి మండలంలో కోరం కోసం దాదాపు 2గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుంటే వారు ఈ సమావేశాలకు ఇస్తున్న ప్రాధాన్యత కనబడుతుంది. స్వయంగా ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు సభ్యులకు ఫోన్ ద్వారా పిలిచినా పలువురు ఎంపీటీసీ సభ్యులు పట్టించుకొనే పరిస్థితి కనబడటం లేదు. ఇదిలా ఉండగా ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్య శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు హాజరు కావడం లేదు. కింది స్థాయి సిబ్బందిని పంపి చేతులు దులుపుకుంటున్నారు. అలాగే పలు శాఖల అధికారులు అసలు హాజరు కావడం లేదు. రహదారులు భవనాలు శాఖ అధికారులు గత మూడు సమావేశాలు నుంచి హాజరైన పాపాన పోలేదు. గత సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు కోసం జిల్లా కలెక్టర్‌కు తీర్మానం చేసి పంపించినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో అధికారులు హాజరులో మార్పు కనబడక పోగా మరికొన్ని శాఖలు అధికారులు కూడా సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశం మొక్కుబడిగా జరిగింది. విద్యుత్, హౌసింగ్, విద్య, వైద్య ఆరోగ్య, గ్రామీణ ఉపాధి, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఐసిడిఎస్, రెవిన్యూ శాఖలకు సంబంధించి వారి ప్రగతిని వివరించి చర్చ జరిగింది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశాలు ఇలా అర్ధాంతంగా ముగిస్తుండడంతో ప్రజలకు ఒరిగేది ఏమిటి అని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వైస్ ఎంపీపీ పొందల తులసమ్మ, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, ఎంఈఓ జలుమూరు చిన్నవాడు, పలువురు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఎల్లమ్మతల్లి ఉత్సవాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)
మండలం చిన్నసాన గ్రామంలో వెలసి ఉన్న ఎల్లమ్మతల్లి ఉత్సవాలు ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బోనేల ఎల్లయ్య తెలిపారు. మొదటి రెండు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. మూడవరోజు మంగలవారం ఉదయం నుంచి అమ్మతల్లికి చల్లదనం కోసం గ్రామ ప్రజలు అంతా ఘటాలతో బయలుదేరి అమ్మవారిని చల్లదనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కావున పరిసర ప్రాంత ప్రజలంతా అధిక సంఖ్యలో హజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆయన కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

కంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కంచిలి మండలం బూరగాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు వర్ణమాల అక్షరములను హరిత పత్రంలపై అభివర్ణిస్తూ బాలగేయాలు పాడి విద్యార్థులకు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిని గౌరవించేందుకు మదర్స్ డే ఉన్నట్లుగా మాతృభాషను గౌరవించేందుకు కూడా ఒకరోజు ఉందని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాషా దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలని అన్నారు. దీని వెనుక భాషాభిమానుల ప్రాణత్యాగం ఉందని ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు అన్నారు. భారతదేశ స్వాతంత్రాన్ని పొందిన తదనంతరం మాతృభాష అభిమానులు గిడుగు రామ్మూర్తి కృషితో భాష వ్యాప్తి చెందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ భాష తెలుగును గౌరవించే విధంగా ప్రతి విద్యార్థి అందమైన దస్తూరిని అలవర్చుకోవాలని ఉపాధ్యాయుల కోరారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు హర్షిత స్నేహ దిల్లేశ్వరి మోక్ష రూప హాసిని దేవి అర్చనలు తయారు చేసిన పూల జాడీలు ఆకర్షించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చలపతి, చంద్రశేఖర్ నిరంజన్ ఖడంగా, రోజా రాణి కాంతారావు, గణేష్, సోమేష్‌లు పాల్గొన్నారు.

## లోకేష్ దృష్టికి ఏరియా ఆసుపత్రి సమస్యలు : టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి



సీతంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
సీతంపేట ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో పరిశుభ్రత ప్రమాణాలు గురించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పోస్ట్ ఆపరేటివ్ వార్డుని పరిశీలించి బాలింతలతో ఆసుపత్రిలో అందుతున్న సౌకర్యాల సంతృప్తి వ్యక్తం చేశారు. బయో మెడికల్ వ్యర్ధాలను 4 కేటగిరీలుగా సేకరిస్తారని ఇవి పసుపు, ఎరుపు, తెలుపు, నీలం రంగు డబ్బాలలో సేకరించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఆక్సిజన్ ప్లాంట్ ఉంది, ఆక్సిజన్ పైప్ లైన్ వేయాలని ఆసుపత్రిలో ఎక్స్ రే ప్లాంట్‌లో మూడు షిఫ్ట్‌లలో ముగ్గురు టెక్నీషియన్‌లు నియమించాలని ఆసుపత్రిలో చర్మ వ్యాధి, కంటి డాక్టర్‌లను నియమించాలని ఆసుపత్రికి డేటా ఎంట్రీ ఆపరేటర్ అవుట్ సోర్సింగ్‌లో కల్పించాలి. ఆసుపత్రిలోని పాత ఓపి భవనాన్ని పునరుద్ధరణ చేసి ఎమర్జెన్సీ వార్డ్‌గా వాడుకలోనికి తీసుకురావాలి. వీటన్నిటిని పరిష్కరించడానికి లోకేష్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి బిడ్డిక జయలక్ష్మి, ఏఎంసి డైరెక్టర్ సవర మంగయ్య, సవర భాస్కరరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాదుల సర్వేను పకడ్బందీగా చేపట్టండి

వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఎస్‌హెచ్‌జి సభ్యుల జీవనోపాదుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డిపిఎం ఐపి సిహెచ్ రామ్మోహన్ అన్నారు. శనివారం మండలంలోని విక్రమపురం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన సర్వేను నిర్వహించాలని ఆయన అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ఏపీఎంను అడిగి తెలుసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎపిఎం కె.రాము, ఎస్ హెచ్ జి సి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాజాంలో దేవుడి పేరుతో వసూళ్లు



రాజాం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
రాజాం పట్టణంలో దేవుడు పేరు చెప్పుకొని దందాలకు పాల్పడుతున్నారు. ఈ పాల్పడిన వ్యక్తి ఓ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది. పట్టణంలో ఉన్న హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్, చిరు వ్యాపారులు నుండి దేవుడికి చందా ఇవ్వమని దందాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## దండుగోపాలపురంలో మాతృ భాషా దినోత్సవం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
మండలంలోని దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ఉపాధ్యాయులు రాము, మురళీధర్ రాజు ఆధ్వర్యంలో తెలుగుతల్లి చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న పూలమాలంకృ తులు చేయగా ఉపాధ్యాయులు విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గంగన్న మాట్లాడుతూ మాతృభాష మానవ హక్కు అని, మాతృభాష అనేది కేవలం మాట్లాడుకునే సాధనం కాదు అది మన అస్తిత్వానికి పునాది, సంస్కృతికి ప్రాణవాయువు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శతకావదానము నిర్వహించి వేమన, సుమతి, కుమార, భాస్కర, కాళహస్తీశ్వర, తెలుగుబాల మొదలగు శతకంలోని పద్యాలను విద్యార్థులతో ఆలపించి వారికి బహుమతుల్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు లక్ష్మీ నారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీ, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్పు లక్ష్మణమూర్తి, బడే నారాయణ రావు, మార్కండేయులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



ప్రపంచంలో భారతదేశం మాత్రమే ఉత్తమైన, ఉత్కృష్టమైన దేశమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠరావు అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం వివిధ భాషలు, వివిధ సంస్కృతులు, వేషధారణలు, ఆచార వ్యవహారాలు, పండుగలు, ఆహారపు అలవాట్లు, సాంప్రదాయాలు కలిగి ఉన్నను భారతీయులంతా ఒక్కటేనని చాటి చెబుతూ, ఒక్కతాటిపై నిలబడడం భారతీయులకే చెల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో దేశభక్తిని చాటుతూ పలు నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్న భాషలను, ఆయా రాష్ట్రాల వేషధారణలతో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. వారి ముఖ్యమైన ఆహారపు అలవాట్ల గురించి చర్చించారు. పాఠశాలలో సాధారణ విద్యతో పాటు బెంగాలీ, పంజాబీ భాషలను పరిచయం చేసే లిపిని కూడా విద్యార్థులకు నేర్పుతున్నారు. 6,7 తరగతుల విద్యార్థులకు బెంగాలీ, 8, 9 తరగతుల విద్యార్థులకు పంజాబీ నేర్పుతున్నారు. ప్రతి రోజూ ఒక కొత్త పదం బోర్డుపై రాసి వాటిని పిల్లలచే చదివిస్తున్నారు. దీని ద్వారా భారతీయ భాషలన్నింటినీ గౌరవించాలనే దృక్పథం అలవడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, ఎన్ని రామారావు, రోజా, శేఖరబాబు, రామారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో క్లాత్ వేస్టేజ్ బ్యాగ్స్ ట్రైనింగ్ యూనిట్ పరిశీలించిన ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)



విజయవాడలోని హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్‌టైల్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న క్లాత్ వేస్టేజ్ నుండి బ్యాగులు తయారు చేసే యూనిట్‌ను ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ తయారవుతున్న ఉత్పత్తులను పరిశీలించి, వ్యర్థ వస్త్రాలను వినియోగించి పర్యావరణ హితమైన బ్యాగులు తయారు చేసే విధానంపై అధికారులతో ఎమ్మెల్యే రవికుమార్ సమగ్రంగా చర్చించారు. అలాగే, ఆ యూనిట్‌లో మహిళలకు అందిస్తున్న శిక్షణ విధానం, తయారీ ప్రక్రియ, మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలకు తక్కువ పెట్టుబడితో, స్వయం ఉపాధి సాధించే అవకాశాలు ఈ యూనిట్ ద్వారా ఎలా కల్పిస్తున్నారో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మహిళా సోదరీమణుల కోసం మరిన్ని ఉపాధి అవకాశాలు సృష్టించాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్లాత్ వేస్టేజ్ నుండి బ్యాగుల తయారీ యూనిట్‌ను ఆముదాలవలసలో ప్రారంభించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల స్థానిక మహిళలకు ఉపాధి లభించడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో సంబంధిత శాఖలతో చర్చించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి యూనిట్ స్థాపనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా రాజాం పోలిపల్లి పైడితల్లమ్మ జాతర

### బిజెపి మండల అధ్యక్షులు రంజిత్



రాజాం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త
విజయనగరం జిల్లా రాజాం లో శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి 100వ జాతర మహోత్సవా ఘనంగా నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల నాయకులు జొన్నాడ. రంజిత్ అలాగే ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దేవత శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి 100వ జాతర మహోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కృషితో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిందని తెలిపారు. అదే విధంగా అమ్మవారి జాతర మహోత్సవానికి 50 లక్షలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని చూపించారు. ఈ మహోత్సవ జాతరలో రాజాం పట్టణమంతా విద్యుత్ దీపాలంకరణతో విరజిల్లుతుందని తెలిపారు. అలాగే యాత్రకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు అధికారులు చేపట్టారని తెలిపారు. ఈ విధంగా అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌తో పాటు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా బాడీ బిల్డింగ్ సెక్రెటరీ కారు గణేష్ అలాగే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక విపత్తులపై అప్రమత్తతకు మాక్ డ్రిల్

రణస్థలం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
పరిశ్రమల్లో ప్రమాదం సంభవించినప్పుడు ప్రతి క్షణం అత్యంత విలువైనదని, ముఖ్యంగా క్లోరిన్ వంటి విషవాయువుల లీకేజీ సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించడమే ప్రథమ లక్ష్యం కావాలని పరిశ్రమల సంయుక్త తనిఖీ అధికారి శివశంకర్, ఉప ముఖ్య తనిఖీ అధికారి బి.రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం శ్రేయాస్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో సరగడపేట గ్రామంలో నిర్వహించిన భారీ ఆఫ్‌సైట్ మాక్ డ్రిల్‌లో ఆయన పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విపత్తు సమయాల్లో ప్రజల భాగస్వామ్యం, ముందస్తు అవగాహన ఉంటేనే భారీ ప్రాణనష్టాన్ని నివారించగలమని, పారిశ్రామిక భద్రతే ధ్యేయంగా నిర్వహించినమాక్‌డ్రిల్ విజయవంతం కావడం పట్ల యంత్రాంగాన్ని వారు అభినందించారు.

## మాతృభాషపై అవగాహన పెరగాలి : ప్రిన్సిపాల్ బిందు మాధవి



కవిటి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)
మాతృభాషపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకొని పట్టు బిగించాలని అంటూ శ్రీ కళ్యాణి విద్యా సంస్థల ప్రిన్సిపాల్ బిందు మాధవి అన్నారు. జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా కళ్యాణ విద్యా సంస్థలందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులందరూ మాతృ భాషపై మొక్కువ కలిగి ఉన్నారని మన భాష అభివృద్ధిలో అందరూ ముందు ఉండాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు మాతృభాష దినోత్సవ ఆకృతిని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కవిటి ప్రభుత్వ హై స్కూల్‌లో...

అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ సందర్భంగా కవిటి ప్రభుత్వ హై స్కూల్ యందు గిడుగు రామమూర్తి పంతులు విగ్రహానికి కవిటి ఎంఈఓ ధనుంజయ మజ్జి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం పూలమాలతో విగ్రహానికి ఆవిష్కరించారు. మండలంలోని తెలుగు భాష ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూలుకు ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు



జలుమూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మండలంలోని కరవంజి మోడల్ స్కూల్ 2026-27 విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 12 ఉదయం 10 గంటల నుంచి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘు పాత్రుని శివకుమార్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తున్నట్లున్నారు. ప్రవేశ అర్హతలు ఓ బి సి కులానికి చెందిన విద్యార్థులు 1-9-2014 నుండి 31-8-2016, ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2012 నుండి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలి. సంబంధిత జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2024-25, 2025-26 విద్యా సంవత్సరంలో నిరవధికముగా చదివి ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ, ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి. దరఖాస్తు చేయడానికి పరీక్ష రుసుము ఓసి, బిసి విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 125 రూపాయలు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పై ప్రవేశ పరీక్షలో అర్హత సాధించడానికి ఓసి, బిసి విద్యార్థులు 35 మార్కులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 30 మార్కులు పొంది వుండాలి. ప్రవేశములు ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం కల్పించబడును. దరఖాస్తులకు చివరి తేదీ 24-02-2026 నుండి 31-3-2026 వరకు స్వీకరించబడును. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ ఏపీ మోడల్ స్కూల్ కరవంజి 9440322964, 6304483169 వారిని సంప్రదించవలెను.

## చిత్రం చెప్పిన కథ



కంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
విద్యార్థికి చిత్రాన్ని చూపించి మాతృభాషలో సందర్భాన్ని అడుగుతూ హిందీలో తర్జుమా చేసి చెప్పే ప్రయత్నం ప్రతి ఉపాధ్యాయుడు చేయాలని ఈ సందర్భంగా పాఠశాల సముదాయంలో చర్చించడం జరిగింది. కంచిలి మండలం మండల కేంద్రంలో ప్రతినెల జరుగు పాఠశాల సముదాయంలో హిందీ ఉపాధ్యాయులు తమ తమ అభిప్రాయాలను సేకరిస్తూ విద్యార్థికి అభివృద్ధి దిశలో నడిపించే విధంగా ఉపాధ్యాయ ప్రయత్నం చేయాలని పాఠశాల కాంప్లెక్స్ ఛైర్మన్ ఎస్.చాణక్య అన్నారు. మండలంలో గల ప్రధానోపాధ్యాయులు పాల్గొని సందర్శించారు. ఖడంగా తయారు చేసిన శిక్షణ సామాగ్రి ఉపాధ్యాయులకు ఆకట్టుకున్నది. ఉపాధ్యాయులు ఎస్.వెంకట్రావు, రమణ, తిరుమల, శారద, రాజేశ్వరి పాడి పాల్గొన్నారు.

## 23నుంచి అంగన్వాడీల సమస్యలపై రిలే నిరాహార దీక్షలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల డిమాండ్లు నెరవేరుస్తూ న్యాయం చేయకపోతే ఈ నెల 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు చేస్తామని అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం పీఓ ఎం.రాజేశ్వరికి డిమాండ్ నోటీసు అందజేశారు. కనీస వేతనం 26వేలకు పెంచాలని, గ్రాట్యూటీ, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ అందజేయాలని, సంక్షేమ పథకాలు అందించాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలని మే నెలలో వేసవి సెలవులు ఇవ్వాలని, ప్రీస్కూళ్ల బలోపేతం చేయాలని, మెనూ పెంచాలని, మినీ వర్కర్లకు సడలింపు ఇచ్చి పదోన్నతి కల్పించాలని కోరారు. మార్చి 2న విజయవాడలో డిమాండ్ల సాధనకై మహాధర్నా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ, మోహిని, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ వద్ద 6 కిలోల గంజాయితో ఒడిశాకు చెందిన బిక్రం ఉతాన సింగ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తుండగా శ్రీకాకుళం యాంటీ డ్రగ్స్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ సిబ్బంది గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి పురుషోత్తపురం చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేశారు. ఒరిస్సా నుంచి గంజాయి, కల్తీ మద్యం రవాణా కాకుండా చూడాలని, పెండింగ్ కేసుల్లో చార్జీషీట్ వేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో ఎస్సీలకు బడ్జెట్‌లో పెద్దపీట

### టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతల సింహాచలం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వంలో ఎస్సీలకు ఈ బడ్జెట్ లో పెద్ద పీట వేయడం జరిగిందని కోటబొమ్మాళి మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల సింహాచలం అన్నారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్సీ సంక్షేమానికి 20,644 కోట్లు కేటాయించడం హర్షనీయమని శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వం లో దిగ్విజయంగా దూసుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్.సిల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా గత బడ్జెట్ కంటే ఈసారి అదనంగా కేటాయించిన 363 కోట్లతో కలిపి 20,644 కోట్లు కేటాయించడం ఎస్సీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకి ఇది నిదర్శనమని అన్నారు. ఇందుకు దళిత ప్రజానీకం తరుపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పునరుద్ధరించడం శుభపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కోసం 361.45 కోట్లు కేటాయించడంతో దళిత యువత ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నాలుగు మండలాల్లో వున్న దళితుల పట్ల, దళిత వాడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ దళిత సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలోని దళిత వాడలు మరింత అభివృద్ధి చెందే దిశగా వెళ్తున్నాయన్నారు. దళిత ప్రజల సంక్షేమానికి మంత్రి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
ఫిబ్రవరి 23 నుంచి జరగబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.హేమసుందరరావు తెలియ జేసారు. ఇంటర్మీడియట్ బోర్డు వారి ఆదేశాలు మేరకు సిసి కెమెరాలు అమర్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమకు కేటాయించిన పరిక్షా కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించడం జరగదని ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

## కొత్తపేట హైస్కూల్‌కు మైక్ సెట్ వితరణ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం భావనపాడు పంచాయతీ పరిధిలో గల కొత్తపేట హైస్కూల్‌కు వాడపేట గ్రామానికి చెందిన సూరాడ జానకిరావు ధనలక్ష్మి దంపతులు 15 వేల రూపాయలు విలువ చేసే బ్లూటూత్ మైక్ సెట్‌ను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ఇదే హైస్కూల్ జానకిరావు కుమార్తె సంజన 9వ తరగతి చదువుతుంది. ఇటీవల నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో హైస్కూల్‌కు మైక్ సెట్ కొరత ఉందని, ప్రధానోపాధ్యాయులు జనార్ధనరావు చెప్పడంతో దీనికి స్పందిస్తూ మైక్ సెట్ కొనుగోలు చేసి ఇవ్వడానికి జానకిరావు ముందుకొచ్చారు. ఈ మేరకు శనివారం పాఠశాలకు గ్రామ పెద్దలు సమక్షంలో అందజేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఆ దంపతులకు అభినందనలు తెలిపారు.

## ఐదు దేశాల పర్యటనకు లాడ ఎస్.జి.టి ఉపాధ్యాయుడు ఎంపిక

సీతంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



ఐదు దేశాల్లో పర్యటనకు దోనుబయి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న లాడ ఎస్జిటి ఉపాధ్యాయుడు ఏ.దుర్గారావు ఎంపికైనట్లు సీఎంఓ చల్ల చిరంజీవిలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సుకుమార్ శనివారం తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ కమిషనర్ కె.విజయరామ రాజు ఆదేశాల మేరకు ఐదు దేశాలైన ఫిన్‌ల్యాండ్, సింగపూర్, లండన్, స్విడ్జర్లాండ్, జపాన్ దేశాలలో మార్చి 18 నుంచి జూన్ 5వ తేదీ వరకు దుర్గారావు పర్యటించనున్నారు. రాష్ట్ర రిసోర్స్‌పర్సన్‌గా ఎంపిక కావడంతో ఈయనకు ఈ అవకాశం దక్కిందని హెచ్‌ఎం తెలిపారు. దోనుబాయి స్కూల్ కాంప్లెక్స్‌కి ఈ అరుదైన అవకాశం తగ్గడంతో హెచ్‌ఎం సుకుమార్ లాడ పాఠశాల ఉపాధ్యాయుడు దుర్గారావును స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శనివారం దుశ్శాలువతో సత్కరించారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల 5వ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చెప్పారు. బి.ఏ ఒరియాలో రవీంద్రబెహరా, 8.54, బిఎస్సీ బాటనీలో గార సంయుక్త 8.50, శృతి నాయక్ 8.38, ఫిజిక్స్‌లో సూరు అనూష8.37, బికాంలో సారంగి రేణుక 8.46, పూజా బిసాయి 8.35 గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు చెప్పారు. అధ్యాపకులు దుర్యోధన, సంతోష్‌కుమార్, సీతమ్మ, రాజేంద్ర, త్రిపాఠి, రాధా బృందాలను, దేవరాజు, ఈశ్వరరావు, లోకేష్‌లు అభినందనలు తెలియజేశారు.

# కేకు రుచులు

**ఏ సందర్భం అయినా కేక్ కావాలి. కట్ చేయాలి, ఒకరికొకరు తినిపించుకోవాలి. కానీ దానిలోనేమో బోలెడన్ని కెలోరీలు, చక్కెరలు, అందుకే ఈసారి ఒంటికి మంచి చేసే ఈ పసందైనా కేక్స్‌ను ఇంట్లోనే తయారుచేద్దామా!**


## క్యారెట్‌తో..



కావాల్సినవి: క్యారెట్ తురుము కప్పు, పాలు పావుకప్పు, బేకింగ్ సోడా అరచెంచా నూనె లేదా నెయ్యి అరకప్పు, చక్కెర అరకప్పు, పెరుగు చెంచా. తయారీ: ఒక పాత్రలో క్యారెట్ తురుము, చక్కెర, పాలు, నెయ్యి, పెరుగు వేసి బాగా కలిపి గిలకొట్టాలి. కేక్ ట్రేకి నూనె రాసి పక్కకు పెట్టిన మిశ్రమాన్ని అందులో వేసి సర్దాలి. కుక్కర్ తీసుకుని అందులో అడు గున కొద్దిగా నీళ్లు, ఉప్పు వేసుకుని స్టాండ్ పెట్టి కేక్ ట్రేను పెట్టాలి. 2 విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. క్యారెట్ స్థానంలో బీట్రూట్ ఉపయోగించి బీట్రూట్ కేక్ కూడా చేయొచ్చు.

## రాగి బెల్లం

కావాల్సినవి: రాగిపిండి కప్పు, గోధుమపిండి అరకప్పు, బెల్లం తురుము అరకు లు పావుకప్పు, నూనె లేదా నెయ్యి అరకప్పు, బేకింగ్ సోడా అర చెంచా, పెరుగు 2 చెంచాలు, కోకోపౌడర్ పావుకప్పు, ఉప్పు చిటికెడు, వెనీలా ఎసెన్స్ చెంచా, బేకింగ్ పౌడర్ చెంచా. తయారీ రాగిపిండిని జల్లెడ పట్టాలి. అందులో గోధుమపిండి, పెరుగు, పాలు, బెల్లం, బేకింగ్ పౌడర్, సోడా, వెనీలా ఎసెన్స్, కోకోపౌడర్, నెయ్యి వేసి బాగా గిలకొట్టాలి. తర్వాత కేక్ పాన్ లేదా అడుగున సమానంగా ఉన్న పాత్ర తీసుకుని నూనె రాసుకుని పిండి చల్లాలి (లేదా బటర్ పేపర్ పెట్టాలి). మిశ్రమాన్ని అందులో సమానంగా సర్దాలి. మరో వెడల్పాటి పాత్రను తీసుకుని అడుగున ఉప్పు వేసి కొన్ని నీళ్లు పోసి స్టాండ్ పెట్టి వేడయ్యాక కలిపి పెట్టిన మిశ్రమం గిన్నెను ఉంచి 20 నిమిషాలు ఆవిరి మీద ఉడికించాలి.





## కోకోనట్ కాజు

కావాల్సినవి: బొంబాయి రవ్వ పావుకప్పు, తురిమిన పచ్చికొబ్బరి పావుకప్పు, కొబ్బరిపాలు 5 చెంచాలు, ఉప్పు చిటికెడు, బేకింగ్ పౌడర్ 3 చెంచాలు, బేకింగ్ సోడా అరచెంచా, యాలకుల పొడి అరచెంచా, నెయ్యి కప్పు, చక్కెర కప్పు, జీడిపప్పులు గుప్పెడు. తయారీ: ఒక పాత్రలో రవ్వ, కొద్దిగా కొబ్బరి తురుము, ఉప్పు, బేకింగ్ పౌడర్, సోడా కొబ్బరిపాలు, యాలకుల పొడి, నెయ్యి, చక్కెర వేసి మొత్తం కలపాలి. తర్వాత ఓ పాన్‌లో కొబ్బరి తురుము వేసి 2 నిమిషాలపాటు వేయించి తీసి అదే పాన్‌లో జీడిపప్పులను కాసేపు వేయించి పక్కకు పెట్టుకోవాలి. కేక్ టినికి నూనె రాసి బటర్ పేపర్ పెట్టి కలిపిన మిశ్రమాన్ని వేసి జీడిపప్పులను గార్నిష్ వేసుకోవాలి.

## బాలామృతం

కావాల్సినవి: బాలామృతం పిండి కప్పు, చక్కెర అరకప్పు, పాలు పావుకప్పు, నెయ్యి పావుకప్పు, బేకింగ్ సోడా అరచెంచా, గుడ్లు 2, నూనె పావుకప్పు. తయారీ: మిక్సీలో బాలామృతం, చక్కెర వేసి మెత్తగా ఆడించాలి. తర్వాత ఒక పాత్రలో మిక్సీ పట్టిన పిండి, గుడ్ల సొన, నెయ్యి, బేకింగ్ సోడా, పాలు వేసి బాగా గిలకొట్టాలి. కాస్త జారుగా కలపాలి. కేక్ పాన్ తీసుకుని నూనె రాసి, అందులో ఈ మిశ్రమాన్ని వేసి స్ప్రెడ్ చేయాలి. ఒక పాత్ర తీసుకుని అడుగున ఉప్పు, కొద్దిగా నీళ్లు పోసి స్టాండ్ పెట్టి వేడయ్యాక కలిపి పెట్టిన మిశ్రమం గిన్నెను ఉంచి 25 నిమిషాలు ఉడికించాలి.



# ఆర్కిటెక్చర్‌తో కొత్త పరిష్కారాలు చూపిస్తూ..

**ఆర్కిటెక్చర్‌లో కొత్త పరిష్కారాలు చూపిస్తూ.. భవన నిర్మాణం అంటే సిమెంట్, స్టీల్ మాత్రమే కాదు... ఇల్లు అంటే నాలుగు గోడల మధ్య బతకడం అంతకన్నా కాదు... మనిషికీ, మనసుకీ భద్రత ఇచ్చే స్థలం. ప్రకృతితో మనిషిని కలిపే వేదిక కానీ నేటి నిర్మాణ రంగంలో ప్రకృతితో అనుబంధాన్ని కోల్పోతున్నాం. ఈ పరిస్థితిని మార్చేందుకే సస్టైయినబుల్ ఆర్కిటెక్చర్‌తో కొత్త పరిష్కారాలు చూపిస్తున్నారు సాత్విక తాడూరు. ఆమె లింక్ ఎకో గ్రీన్ వ్యవస్థాపకురాలు. ఆమె గూర్చి తెలుసుకుందాం..**




నాన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ కావడంతో ఏటా కొత్త మారుతూ ఉండాల్సి వచ్చింది. అలా హరియాణా, జమ్మూకాశ్మీర్, గ్వాలియర్, బాపట్ల... ఇలా పలు చోట్ల నా చదువు సాగింది. చిన్నప్పుడు అమ్మానాన్నలు నన్ను తరచూ విహారయాత్రలకు తీసుకెళ్లేవారు. అలా నేను ఎక్కువ చారిత్రక ప్రదేశాలు తిరిగేదాన్ని. ముఖ్యంగా పురాతన గుడులు, గుహ లు, కోట్లు ఆసక్తిగా చుట్టొచ్చేదాన్ని రాయితో చెక్కిన విగ్రహాలు, గోడల మీద కథలు చెప్పే శిల్పాలు, నిర్మాణాలు. ఇవన్నీ వందల ఏళ్లుగా నిలిచిపోయాయి. కానీ, ఇప్పుడు కడుతున్న ఇళ్లు ఎందుకు అలా లేవు? అన్న ప్రశ్నలే నాలో ఆర్కిటెక్చర్ పట్ల ఆసక్తి రేకెత్తించాయి. దీనికోసం ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకు సాధించి విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో చేరారు. కానీ, అక్కడ నేర్చుకున్నది సిమెంట్, స్టీల్, గాజుతో కూడిన మోడరన్ బిల్డింగ్స్ గురించి మాత్రమే. పురాతన సాంకేతికత, నిర్మాణ శైలి, మెటీరియల్స్, ప్రకృతికి అనుగుణమైన డిజైన్లు.... ఇలా వీటికి సంబంధించిన విషయాలేవీ పాఠ్యాంశాల్లో కనిపించలేదు. 2015లో నా చదువు పూర్తయింది. అదే సమయంలో నేపాల్‌లో ఘోర భూకంపం వచ్చింది. ఊళ్లకు ఊళ్లే నేలమట్టం అయ్యాయి. ఎన్నో జీవితాలు రోడ్డునపడ్డాయి. ఈ వార్తల్ని చూసిన నేను అక్కడికి వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చా. ముఖ్యంగా డిస్ట్రక్షన్ తర్వాత రీకనస్ట్రక్షన్ ఎలా జరుగుతుంది? ఒక ఆర్కిటెక్ట్ సమాజానికి నేను ఏమి చేయగలను? అనుకుంటూనే ఆ దేశంలో అడుగుపెట్టా. పునరావాస పనుల్లో నిమగ్నమైన కాన్షియస్ ఇంపాక్ట్ అనే అంతర్జాతీయ ఎన్జీవోతో కలిసి పనిచేయడం ప్రారంభించింది. టెంట్లలో నివసిస్తూ, మా వంట మేమే చేసుకుంటూ గడిపేశాం. 80 శాతం మట్టి 20 శాతం ఇసుక కొద్దిగా సున్నం లేదా సిమెంట్ వాడి... బట్టీల్లో కాల్చకుండా 60 రోజుల పాటు ఎండలో ఆరబెట్టి రెడ్ బ్రిక్స్ కంటే నాణ్యమైన భారీ ఇటుకల్ని తయారుచేశాం. కాబట్టి పిల్లర్స్ లేకుండానే మూడంతస్తుల నిర్మాణం చేయొచ్చు. అలా భూకంప ప్రభావిత ప్రాంతంలో ఇరవై ఇళ్లు, ఓ స్కూల్, మహిళా సహకార సంఘ భవనం నిర్మించాం. స్థానిక మేస్త్రీలకు ఈ టెక్నాలజీ నేర్పించాం.

**భారత్‌లోనూ....** భారత్‌కు తిరిగివచ్చాక గుజరాత్‌లోని హున్నార్‌శాల ఫౌండేషన్‌లో చేరింది. ఇక్కడ ఆర్కిటెక్చర్‌కు కొత్త అర్థం దొరికింది. భవనాలు కాదు ముందు మనుషులే ముఖ్యం అనిపించింది. మహారాష్ట్ర అహ్మద్‌నగర్ సమీపంలో జరిగిన స్లమ్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో 150 కుటుంబాలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఇళ్లను డిజైన్ చేశాం. ఇదో గొప్ప అనుభవం. కోవిడ్ సమయంలో అమ్మానాన్నల దగ్గరకు హైదరాబాద్ తిరిగొచ్చా. ఇక్కడే ఉండాలనుకోవడంతో పాటు సైకాలజీలో మాస్టర్స్ చేయాలనే నిర్ణయించుకున్నా. మనిషి భావోద్వేగాలు అర్థం కాకుండా ఇల్లు డిజైన్ చేయడం సాధ్యం కాదు అనే నమ్మకమే ఇందుకు కారణం. ఆతర్వాతే.. లింక్ ఎక్ గ్రీన్ పేరుతో సంస్థను ఆరంబిచా. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నమూనా ఇళ్లను నిర్మించాం. సస్టైనబిలిటీని ఖరీదైన ట్రెండ్‌గా కాకుండా వసరమైన మార్గంగా చూపించాలనుకుంటున్నా.

# పిల్లల గురించి అధికంగా ప్రార్థించాల్సిందే..

'నీ కాలమునకు ముందుగా నీవేల చనిపోవుదువు?' (ప్రసంగి 7:17), 'నీతిమంతులు నశించుట చూచి యెవరును దానిని మనస్సున పెట్టరు, భక్తులైనవారు తీసికొనిపోబడుచున్నారు. కీడు చూడకుండా వారు విశ్రాంతిలో ప్రవేశించుచున్నారు' (యెషయా 57:1). పైరెండు వాక్యాలను మనం గమనిస్తే..మొదటి వాక్యం మన కాలానికి ముందే మనం చనిపోకూడదు. అంటే ఆత్మహత్య చేసుకోకూడదు. దేవుడు మనల్ని పుట్టించాడు అంటే మనపట్ల ఒక ప్రత్యేకమైన ఉద్దేశం ఉంటుంది. నిరాశలు, కృంగుబాటులు, నిర్వేదనలు మనల్ని ఆవరిస్తాయి. ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సమస్యలు మనల్ని ఉప్పెనలా ముంచెత్తుతాయి. బతకాలనే ఆశ ఏమాత్రం ఉండదు. మరణాపేక్షతతో అదే ఆలోచనలతో ఉంటారు. అయినా దేవుడిపై మనం భారాన్ని వేయాలి. ఆయన సన్నిధిలో ప్రార్థించాలి. దేవుడు పరిష్కరించలేని సమస్యలు అంటూ ఏవీ లేవు. ఆయనకు సమస్తం సాధ్యమే. కాకపోతే మనం కాస్త ఒపిక, గుండె దిట్టచేసుకునే విధానాన్ని అలవాటు చేసుకోవాలి.



ప్రభువుకే మనం విన్నవించుకుని, ఆయనపై విశ్వాసాన్ని ఉంచాలి. నేటికాలంలో ప్రత్యేకంగా యువత ఎంతో ఒత్తిడిలో పయనిస్తున్నది. వారిచుట్టూ కెరీర్‌పరంగా, గాడ్జెట్లపరంగా వారిని నిత్యం టెన్షన్లకు గురిచేస్తున్నాయి. పైగా వారిలో ఆవేశం అధికంగా ఉంటుంది. కాబట్టి మన పిల్లల గురించి మనం ఎంతో ప్రార్థించాల్సిన అవసరం ఉంది. సాతాను యవ్వనస్తులను టార్గెట్ చేసుకుని, వారిని నిత్యనరకంలోకి లాగుతున్నాడు. నిజంగా మనం మన పిల్లల్ని కాపాడుకోవడం ఒక సవాలుతో కూడిన పని. కానీ మనకు యేసుక్రీస్తు అండగా ఉన్నాడు. ప్రార్థన అనే కంచె మన పిల్లలకు వేయాల్సిన అవసరం ఉంది. అందుకే మన ఆధ్యాత్మిక జీవితంలో నిత్యం ఆత్మపరిశీలన చేసుకుంటూ, దేవుడిపై విశ్వాసంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# దోమల్ని తరిమే నూనెలివి

ఆహార వ్యర్థాలు, తేమ, నిలిచిన నీరు, గాలి ప్రసరణ సరిగా లేకపోవడం ఇలా ఎన్నో కారణాల వల్ల బొద్దింకలు, పురుగులు ఇంట్లో చేరుతుంటాయి. వీటిని సహజంగా సులువుగా తరిమేయాలంటే.. 1.పావుకప్పు ఆవనూనెలో, ఐదారు పుదీనా ఆకులు వేసి మరగనివ్వాలి. ఆ మిశ్రమాన్ని వడకట్టి ఓసాలో పోసుకోవాలి. ఇప్పుడు గ్లాసు నీళ్లలో అరచెంచా ఈ నూనెను కలిపి వంటగది మూలల్లో స్ప్రే చేయండి. కొన్ని రోజులు ఇలా చేస్తే బొద్దింకలు దరిచేరవు.

2.వేప నూనె సహజ క్రిమి సంహారిణిగా పనిచేస్తుంది. పావులీటరు నీటిలో చెంచా వేపనూనె, అరచెంచ వంట సోడ కలపాలి. దాన్ని అవసరమైన చోట స్ప్రే చేయండి. పావుగంట తర్వాత దోమలే కాదు... చిన్న చిన్న పురుగులు కూడా పోతాయి. ఇక, బొద్దింకలు పోవాలంటే.

. నిమ్మ చెక్కపై కాస్తవేప నూనె అద్ది... సింకుల కింద, మురికి నీళ్ల గొట్టాలు, తలుపు మూలల్లో పెడితే సరి. వాటికి అడ్డుకట్ట వేయొచ్చు.

3. నిమ్మగడ్డి నూనె ఘాటైన వాసనకు బొద్దింకలు పరారవుతాయి. లీటరు నీటిలో కాస్త బేకింగ్ సోడా, నాలుగైదు చుక్కల నిమ్మగడ్డి నూనెను కలిపి... వంటింటి గట్టు, గోడలు తుడవండి. మూలల్లో స్ప్రే చేయండి.



# తేనెతో ఇలా చేశారా ?

అందానికి తేనెని వాడటం కొత్త విషయమేమీ కాదు కదూ! చాలావరకూ ఫేస్ ప్యాక్ వాడుతూనే ఉంటారు. కానీ సబ్బు, ఫేస్‌వష్‌లకు బదులుగా క్లెన్సర్గా వాడారా? ఇది క్లెన్సింగ్లో చాలా బాగా ఉపయోగ పడుతుందట. కాబట్టే, సోషల్ మీడియాలో 'హనీ క్లెన్సర్' ట్రెండ్ నడుస్తోంది. అంటే ఏమీ లేదు... సబ్బు, ఫేస్‌వాష్ స్థానంలో ముఖం శుభ్రతకు దీన్ని వాడటమే. ముఖాన్ని నీటితో కడిగి, ఓ స్పూను తేనెను పట్టించి కొన్ని సెకన్లపాటు మర్దన చేయాలి. ఆపై గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. తరవాత నచ్చిన మాయిశ్చరైజర్ రాస్తే సరి. తేనెకి సహజ క్లెన్సర్గా పేరు. పైగా ఇది మురికిని పోగొట్టడమే కాదు... మిగిలిన ఫేస్‌లల్ల చర్మాన్ని పొడిబాం నీయదు. అంతేకాదు, తేమని అందిస్తూనే తాజాగానూ ఉంచుతుంది. ఆటాన్ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలెక్కువ. దీనితో మొటిమలు, ఎరుపుదనం వంటివాటిని దూరంగా ఉంచుతుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టే, అమ్మాయిలు తెగ ప్రయత్నిస్తున్నారు. అయితే సహజ తేనేనా కాదా అన్నది చూసుకోవాలి. ఓసారి ప్రయత్నించి చూడండి మరి.




తెర

# నెత్తుటి క్లబ్బులో విధ్వంసం



వరస ఫ్లాపులతో సతమతమవుతున్న విశ్వక్ సేన్ తిరిగి దర్శకత్వంలోకి వచ్చేశాడు. ఫలక్ నుమా దాస్, దాస్ కా ధమ్కీ తర్వాత కల్ట్‌తో మెగా ఫోన్ పట్టుకున్నాడు. కథ స్క్రీన్ ప్లే కూడా సమకూర్చుకుని మాటలు మాత్రం తరుణ్ భాస్కర్‌కి ఇవ్వడం విశేషం. టాలీవుడ్ మొదటి స్లాషర్ మూవీగా దీని గురించి విశ్వక్ ప్రత్యేకంగా ప్రమోషన్ చేస్తున్నాడు. చిన్నపిల్లలు, సున్నిత మనస్కులు దూరంగా ఉండమంటూ ముందే హింట్ ఇవ్వడం ద్వారా కంటెంట్ ఏ స్థాయిలో ఉందో అవగాహన కలిగిస్తున్నాడు. మొత్తానికి మూడు నిమిషాలకు దగ్గరగా ఉన్న టీజర్ లాంచ్ ఇవాళ హైదరాబాద్ పీసీఎక్స్ స్క్రీన్‌లో ఘనంగా జరిగింది. కథను దాచలేదు. గోవాలో కల్ట్ పేరుతో ఈవెంట్ జరుగుతుంది. దాంట్లో పాల్గొనే వాళ్ళు ఒక విలాసవంతమైన భవంతిలోకి అడుగు పెట్టాలి. ఇష్టమొచ్చినట్టు ఎంజాయ్ చేయొచ్చు. జీమూమ్బా అనే యానిమేషన్ క్యారెక్టర్ వచ్చి మీకు గేమ్స్ పెడతామని చెప్పి ఊరిస్తుంది. వందల్లో వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా సరేనంటారు. ఎలిమినేట్ అయినవాళ్లకు చాలా దారుణమైన మరణశిక్ష ఉంటుంది. ఎటువైపు నుంచి కత్తి వస్తుందో అర్థం చేసుకునే లోపే తల, శరీర భాగాలు తెగిపడి ఉంటాయి. బయటికి వెళ్లే ఛాన్స్ ఉండదు. అప్పుడు వస్తాడు అసలు నిర్వాహకుడు (విశ్వక్ సేన్). ఇదంతా ఏంటి అనేది సినిమాలో చూడాలి. వయొలెన్స్ ని పీక్స్‌కు తీసుకెళ్ళిపోయిన విశ్వక్ సేన్ ఈసారి ప్యూర్ అడల్ట్స్ కంటెంట్ ఎంచుకున్నాడు. బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ స్క్విడ్ గేమ్ ని స్ఫూర్తిగా తీసుకున్న వైనం కొన్ని సీన్స్ లో కనిపిస్తోంది. రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ దానికి తగ్గట్టే ఉంది.

# 47 ఏళ్ల తర్వాత...



గత నలభై ఏడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సిల్వర్ స్క్రీన్ కాంబినేషన్ ఎట్టకేలకు ప్రారంభం కాబోతోంది. రజనీకాంత్, కమల్ హాసన్ హీరోలుగా నెల్సన్ దర్శకత్వంలో రూపొందబోయే భారీ ప్యాన్ ఇండియా మూవీ అనౌన్స్ మెంట్ ఇవాళ వీడియో రూపంలో వచ్చేసింది. ఏదో మొక్కుబడిగా నాలుగు కట్స్, రెండు ఫోటోలు వేయడం లాంటివి కాకుండా ప్రత్యేకంగా షూటింగ్ చేసి మరీ క్లిప్ వదిలారు. సూట్లు, బూట్లు, వాచీలు ఎంచుకోవడం దగ్గరి నుంచి ఒకే కారులో ఇద్దరు ప్రయాణించే దాకా నెల్సన్, అనిరుధ్ రవిచందర్ కలిసి చేసిన మేజిక్ మాములుగా లేదు. ఆహా ఏమీ కనువిందు అనుకునేలా ప్రెజెంట్ చేశారు. బ్యాక్ గ్రౌండ్ చూస్తుంటే ఇది రెట్రో వింటేజ్ స్టైల్ లో రూపొందే గ్యాంగ్ స్టర్ డ్రామాలా కనిపిస్తోంది. సెటప్ కూడా ఎనభై తొంభై దశకం నాటిదనే క్లూస్ ఇచ్చారు.

# యశ్ డ్యూయల్ రోల్



కన్నడ రాకింగ్ స్టార్ యశ్‌ను గడ్డం లేకుండా చూశారా? అదీ ఈ మధ్య కాలంలో!? కన్నడ ప్రేక్షకులు అయితే చూసే ఉంటారు. కానీ పాన్ ఇండియా ప్రేక్షకులకు గడ్డం లేని యశ్ గుర్తుకు వచ్చే అవకాశాలు చాలా అంటే చాలా తక్కువ. కేజీఎఫ్‌తో ఆయన నేషనల్ లెవల్ స్టార్‌డమ్ వచ్చింది. అందులో రాకీ భాయ్ పాత్రలో ఫుల్ గడ్డంతో కనిపించారు. ఆ తర్వాత ఆయన హీరోగా యాక్ట్ చేస్తున్న సినిమా టాక్సిక్. అందులోనూ గడ్డంతో ఉన్నారు. కానీ, ఇప్పుడు మరో లుక్ రిలీజ్ చేశారు. అదీ గడ్డం లేకుండా! టాక్సిక్ సినిమాలో యశ్ డ్యూయల్ రోల్ చేస్తున్నారు. రాయ పాత్రలో ఆయన లుక్ ఎప్పుడో రిలీజ్ చేశారు. టాక్సిక్ టీజర్ ఎండింగ్ చూశారా? గడ్డం లేకుండా చాలా సన్నగా కనిపించారు యశ్. అది మరొక లుక్. అంటే... ఈ మూవీలో ఆయన డ్యూయల్ రోల్ చేస్తున్నారన్నమాట. గడ్డం లేని యశ్ లుక్ శనివారం రిలీజ్ చేశారు. ఆ క్యారెక్టర్ పేరు టికెట్ అని తెలిపారు. అది చూశాక చాలా మందికి యానిమల్ గుర్తుకు వస్తోంది.

# భిన్నమైన పాత్రలలో



బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్‌కు ఈ సమ్మర్ ఎంతో స్పెషల్‌గా ఉండబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధం. ఈ వేసవి విడుదలకు సిద్ధమవుతున్నాయి. భిన్నమైన కథా నేపథ్యాలతో తెరకెక్కిన ఈ రెండు చిత్రాల్లో నభా డిఫరెంట్ రోల్స్‌లో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. నాగబంధం చిత్రంలో పార్వతి క్యారెక్టర్‌లో, స్వయంభు చిత్రంలో సుందరవల్లి అనే యువరాణి పాత్రలో ఆమె నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో ఆమె సాలిడ్ లైనప్ చేసుకుందని చెప్పుకోవచ్చు. స్వయంభు, నాగబంధం చిత్రాల్లోని కంటెంట్ ఆడియెన్స్‌కు రీచ్ అయితే నభా నటేష్ హీరోయిన్‌గా మరో స్థాయికి వెళ్ళడం ఖాయం. ఈ రెండు చిత్రాల విజయాల పట్ల, తన క్యారెక్టర్స్‌కు రాబోయే రెస్పాన్స్ పట్ల నభా నటేష్ కాన్ఫిడెంట్‌గా ఉంది. ఇప్పటికే స్వయంభు, నాగబంధం చిత్రాల టీజర్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. విశేషం ఏమంటే తెలుగులో నభా నటేశ్, నిధి అగర్వాల్ ఇస్మార్ట్ శంకర్ మూవీలో కలిసి నటించారు. వీరిద్దరికీ తెలుగులో అది మూడో చిత్రం. ఆ తర్వాత ఇద్దరూ పెద్ద విజయాలను అందుకోలేదు. అయితే... నిధి అగర్వాల్ నటించిన రెండు పాన్ ఇండియా మూవీస్ హరిహర వీరమల్లు, ది రాజా సాబ్ ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. కానీ ఈ రెండు సినిమాలు సక్సెస్ సాధించలేదు. ఇప్పుడు అలానే నభా నటేశ్ నటించిన రెండు పాన్ ఇండియా సినిమాలు స్వయంభు, నాగబంధం ఒక దాని వెనుక ఒకటి వస్తున్నాయి. మరి నభా నటేశ్ అయినా... ఈ సినిమాలతో విజయాన్ని అందుకుంటుందేమో చూడాలి. ఇందులో స్వయంభు ఏప్రిల్ 10న విడుదల కానుంది.

# త్రిగుణ్, పదినే కుమార్ జంటగా ఆకర్షిత



త్రిగుణ్ హీరోగా సూరిశెట్టి కిశోర్ తెరకెక్కిస్తున్న సినిమా ఆకర్షిత. ఈ సినిమా ద్వారా తమిళ నటి పదినే కుమార్ తెలుగులోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తోంది. శనవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో మొదలైంది. ఈ సినిమాలో రాజ్ కుమార్ కసిరెడ్డి, అదుర్స్ రఘు, సత్యం రాజేశ్, రవివర్మ, ప్రియ ఇతర ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. కోరె సందీప్ యాదవ్, శ్రీకాంత్ బట్టు సంయుక్తంగా ఆకర్షిత సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ సినిమాటో గ్రాఫర్ షేక్ హజారత్ (వలి) కెమెరామెన్‌గా పని చేయనున్నారు. శనివారం జరిగిన పూజా కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి వేణు స్వామి , ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్, సి. కళ్యాణ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# రీల్ లైఫ్‌లోనూ రియల్ లైఫ్ భార్యాభర్తలు



జ్యోతి పూర్వజ్, పూర్వజ్ లీడ్ రోల్స్ చేస్తున్న సినిమా కిల్లర్. ఈ సినిమాను పూర్వజ్ డైరెక్ట్ చేయడంతో పాటు ఎ. పద్మనాభ రెడ్డితో కలిసి నిర్మించారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుంది. సైఫై, థ్రిల్లర్ జానర్స్ కలిపి ఈ సినిమాను రూపొందించారు. కాంబినేషన్స్ వెరైటీగా ఉన్నాయి. బాగా ఎగ్జిక్యూట్ చేశారు. పూర్వజ్ నాకు చాలా కాలంగా తెలుసు. అప్పుడప్పుడు కలుస్తుంటాడు. ఈ సినిమాకు సంబంధించిన సీక్వెన్స్ కొన్ని చూపించాడు. చాలా బాగున్నాయి. జ్యోతిగారిని ఎన్నో సీరియల్స్‌లో చూశాం. ఇప్పుడు ఈ మూవీలో ఆమె ట్రాన్స్‌ఫర్మేషన్ షాకింగ్‌గా ఉంది. యాక్షన్ సీన్స్‌లో బాగా చేశారు. రియల్ లైఫ్‌లో భార్యాభర్తలు ఈ రీల్ లైఫ్‌లో ఎలా చేశారు? అనేది ఆసక్తికరంగా ఉంది అని అన్నారు. హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మాట్లాడుతూ, ఎంతో బిజీగా ఉన్నా మా మూవీ టీజర్‌ను అభిమానంతో అనిల్ రావిపూడి రిలీజ్ చేశారు. చిన్న సినిమాలను ఎంకరేజ్ చేయడంలో ఆయన ముందుంటారు. కెరీర్‌లో పీక్ స్టేజ్‌లో ఉన్న ఈ టైమ్‌లో కూడా చిన్న చిత్రాలకు సపోర్ట్ చేస్తున్న ఆయన పెద్ద మనసుకు థ్యాంక్స్ అని అన్నారు. డైరెక్టర్ పూర్వజ్ మాట్లాడుతూ, అనిల్ చాలా హెక్టిక్ వర్క్‌లో ఉన్నారు. నేను ఆయనతో మాట్లాడినప్పుడు మీరు ఫ్రీగా ఉన్నప్పుడు టీజర్ రిలీజ్ చేద్దాం సార్ అన్నాను. కానీ ఆయన మనం పాజిటివిటీ స్ప్రెడ్ చేయాలి. కొత్త వాళ్లకు మన వంతు ప్రోత్సాహం ఇవ్వాలి అంటూ టీజర్ రిలీజ్ చేశారు. అనిల్ పాజిటివిటీ మా టీమ్‌కు కూడా రావాలి. ఆయనకు మా టీమ్ అందరి తరపున థ్యాంక్స్ చెబుతున్నాను. అతి త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తాంఖి అని అన్నారు.

## సరస్వతి అవసరమైతే
# కాళీగా మారుతుంది



డిఫరెంట్ రోల్స్‌తో తనకంటూ స్పెషల్ క్రేజ్ సంపాదించుకున్న నటి వరలక్ష్మి శరత్ కుమార్. హై కాన్సెప్ట్ థ్రిల్లర్ సరస్వతి మూవీతో ఆమె డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు.

కేవలం డైరెక్షన్ మాత్రమే కాకుండా ఇందులో కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. స్కూలుకు వెళ్లిన తన కూతురు మిస్సింగ్ కావడంతో పోలీసులకు కంప్లైంట్ చేస్తుంది ఓ మహిళ. ఇదే టైంలో మరో మహిళ కూడా స్కూలులో తన పాప కోసం వెతుకుతుంటుంది. అసలు ఆ పాప ఎవరు? ఎలా మిస్ అయ్యింది? పాప కోసం వెతుకుతున్న ఆ తల్లులు ఎవరు? వారికి ఏమైనా మానసిక సమస్య ఉందా? అనేది తెలియాలంటే మూవీ చూడాల్సిందే. సరస్వతి అనే అమ్మాయి మిస్సింగ్ కేసు చుట్టూ ఈ మూవీ సాగుతుందని ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. ఈ కేసు గెలవడం చాలా కష్టమని లాయర్ చెప్పడం, ఆడదానికి పుట్టావా.. అడవి జంతువుకు పుట్టావా? అని ప్రియమణి చెప్పిన డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.

ఈ మూవీకి వరలక్ష్మి శరత్ కుమారే దర్శకత్వం వహించగా... తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి నిర్మించారు. తమ ఫస్ట్ ప్రొడక్షన్ బ్యానర్ ఖిదోస డైరెస్ఖి ప్రారంభించి ఫస్ట్ మూవీ ఖిసరస్వతిఖిని నిర్మించారు.

వరలక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తుండగా... సమంత కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రకాష్ రాజ్, నాజర్, ప్రియమణి, రావు రమేష్, రాధిక, కిషోర్ కుమార్, జీవా, శ్రీకాంత్ అయ్యర్, సప్తగిరి, మైమ్ గోపి, హరేష్ పరేడే, తులసి, రఘుబాబు, దేవిశ్రీ ప్రసాద్, వెంకట్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

# స్వలింగ ప్రేమికులుగా ..?



బాలీవుడ్ ఇండస్ట్రీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ కాక్‌టెయిల్ 2. 2012లో దీపికా పదుకోన్, డయానా, సైఫ్ అలీ ఖాన్ నటించిన రోమ్ కామ్ కాక్‌టెయిల్. హోమీ అదాజానియా దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా కాక్ టెయిల్ 2 రానుంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటించనున్న ఈ సినిమాలో కృతి సనన్, రష్మిక నటించనున్నారు. ఇదో ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. అయితే, రష్మిక, కృతి రోల్స్‌పై బాలీవుడ్ మీడియాలో తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతోంది. సినిమాలో రష్మిక, కృతి స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నారనే టాక్ వినిపిస్తోంది. అంటే లెస్బియన్ రోల్స్ చేయనున్నట్లు సమాచారం. బాలీవుడ్ మూవీస్‌లో ఈ పాయింట్ టచ్ చేయడం అప్పుడప్పుడూ సహజమే. కానీ ఇద్దరు స్టార్ హీరోయిన్స్ ఆ రోల్స్ చేస్తున్నారా? అనేదే ఇప్పుడు చర్చ. రష్మిక ఈ రోల్ చేయడానికి ఒప్పుకున్నారా? అనేది కూడా సస్పెన్స్. వీరి పాత్రల గురించి ఎలాంటి అనౌన్స్‌మెంట్ రాకపోయినా ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. మరి త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.



## మాతృ భాషని కాపాడుకోవాలి

**కురుపాం హైస్కూల్‌లో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం**

కురుపాం, ఫిబ్రవరి21ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా ఉన్న భాషా వైవిధ్యాన్ని కాపాడటం, మాతృభాషను పరిరక్షించడం, కనుమరుగవుతున్న చిన్న భాషలను కాపాడుకోవడం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావు అన్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించె అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శంకర రావు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల వేసి వందనం చేసారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## రారండోయ్ జాతర చూద్దాం..

**చీపురుపల్లిలో నేటి నుండి కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర**

చీపురుపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కోరికలుతీర్చే కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి తల్లిగా. ఉత్తరాంధ్ర ఇలవేల్పు దైవంగా భక్తులు కొలుచు కుంటున్న చీపురుపల్లి శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈనెల 22, 23, 24, తేదీలలో జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ పాలకవర్గం ఏర్పాట్లను పూర్తి చేశారు. మూడు రోజులపాటు జరగనున్న జాతర ఉత్సవాలకు సుమారు 6 లక్షల మంది భక్తులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్వీకుల కథనం మేరకు విజయనగరం గజపతిరాజుల పాలన కాలంలో గజపతిరాజు వంశీ యులు చీపురుపల్లి ప్రాంతంలో రాజసంచారం చేసే సమయంలో చీపురుపల్లి పట్టణ మధ్య ప్రాంతం కోట దుర్గ గుడి ప్రాంతంలో రాజవంశీయులు నిద్రిస్తున్న సమయంలో అమ్మవారి దర్శనం ఇచ్చినట్లు పూర్వీకుల కథనం. ఆ సమయంలో చీపురుపల్లి నుండి లావేరు వెళ్లే రోడ్డు శివారులో తాను దర్శనం ఉన్నట్లు అమ్మవారు రాజుకు కలలోకి కనిపించి చెప్పారని, అదేవిధంగా స్థానికంగా ఓ మహిళకు కూడా అమ్మవారు కలలో కని పించారని, పూర్వీకుల కథనం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గుడి ఉన్న ప్రాంతంలో తవ్వకాలు జరపగా అమ్మ వారి ప్రతిరూపం బయటపడడంతో అప్పటినుండి అక్కడ అమ్మవారిని పూజిస్తూ చీపురుపల్లి గ్రామ దేవతగా కులుస్తున్నట్లు పూర్వీకులు కథలుగా చెప్పుకుంటున్నారు. నాటినుండి ఆ ఆలయ మార్గంలో ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ అమ్మవారి పూజలు జరుపుతూ ఉండేవారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా నాటి నుండి ప్రసిద్ధిగాంచిన కనకమహాలక్ష్మి అమ్మవారిని నేటికీ విజయనగరం విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు దర్శించుకుంటూ ముక్కులు చెల్లించు కుంటున్నారు. ప్రత్యేకించి నూతన మోటార్ వాహనాలు కొనుగోలు చేసిన వారు అమ్మవారి ఆలయం వద్ద తొలి పూజలు నిర్వహించిన తర్వాతే వారి వ్యాపారాలను కొనసాగిస్తూ నమ్మకంగా అమ్మవారిని కొలుచు కుంటారు. దేవాదాయ శాఖ పరిధిలో అమ్మవారి జాతర ఉత్సవాలను మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పాలకవర్గం ప్రతినిధులు ఉత్సవ నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. చీపురుపల్లి పట్టణ ప్రధాన రహదారితోపాటు అమ్మవారి జాతర నిర్వహించే లావేరు రోడ్డు ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణలు భారీ ఆర్చిలా నిర్మాణం పూర్తి చేశారు. జాతర ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఫిబ్రవరి 22న అమ్మవారికి సాంప్రదాయ ప్రకారం నేత్రోత్సవం, పాలధార ఉత్సవంతో పాటు అమ్మవారి ఘటాలు ప్రభలతో నృత్య గీతా వాయిద్యాలు,మంగళ దునులతో భారీ ఊరేగింపుగా శోభా యాత్రను నిర్వహించనున్నారు. జాతర రెండవ రోజైన 23న ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చివరి రోజైన 24 తేదీన ఘటోత్సములతో భారీ ఊరేగింపు శోభయాత్ర తో పాటు మూడు రోజులపాటు కనువిందు కొరకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అదే విధముగా సుమారు 550 మంది పోలీస్ బందోబస్తుతో జాతరలో ఇటువంటి అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా డిఎస్పి రాఘవుల సారధ్యంలో పోలీస్ బందోబస్తును నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా చీపురుపల్లి నుండి శ్రీకాకుళం పోవు ప్రధాన రహదారి పైన జాతర నిర్వహిస్తుండడంతో మూడు రోజులు పాటు భారీ వాహనాలను నిలుపుదల చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీకాకుళం నుండి వచ్చే భారీ వాహనాలు నాగం పట వద్ద నిలుపుదల చేసి గురాన్నపేట రావివలస మీదుగా చీపురుపల్లి పట్టా పట్టణానికి చేరుకోవ దానికి ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా జాతరలో ఆకతాయిలు తాగుబోతులు జేబు దొంగల పని పట్టడానికి సుమారు 30 డ్రోన్ కెమెరాలను సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జాతరలో ఇటువంటి అవంచని సంఘటనలు జరగకుండా అగ్నిమాపక శాఖ పంచాయతీరాజ్ సిబ్బంది ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసుకొని సేవలను అందజేయనున్నారు. పారిశుధ్య నిర్వహణతో పాటు ముందస్తు జాగ్రత్తగా వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. చివరి రోజున భారీగా బాణా బాణాసంచా సామాగ్రిని ప్రదర్శించనున్నారు.

## బాల్య వివాహం చట్ట వ్యతిరేకం

బొబ్బిలి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని సిడిపిఓ విజయ లక్ష్మి అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు స్కూల్లో నాలుగో వార్డు 28 29 వార్డులకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు పిల్లలతో పొట్టి శ్రీరాములు స్కూల్లో బాల్య వివాహాలు నిర్మూలన చేయాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ ఇచ్చినా దేశాల మేరకు బాల్యవివాహాలు తరపకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె అవగాహన కల్పించారు. బాల్యవాహాలు వల్ల అనేక నష్టాలు జరిగే అవకాశం ఉందని ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని ఆమె తెలియజేశారు. సూపర్వైజర్ రమాకుమారి అంగన్వాడి కార్యకర్తలు ఆయాలతో పాటు మున్సిపల్ స్కూల్ హెడ్మాస్టర్ జగదీష్ ఎమ్మెస్‌కె అనూష అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవుళ్లను రాజకీయాలకు వాడుకునే నీచ సంస్కృతి కూటమిది..

చీపురుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కోట్లాదిమంది భక్తులు నిత్యం కొలిచే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సైతం నీచ రాజకీయాల కోసం వాడుకునే సంస్కృతి కూటమి పాలకులు చేస్తున్నారని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు, మీసాల వరహాలనాయుడు, ఆరోపించారు. శనివారం చీపురుపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు విశ్వాసాలను నమ్మకాలను దెబ్బతీసే విధంగా సీనియర్ నేత అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ఆరోపణలు సబబు కాదని వారు అన్నారు. తిరుపతి లడ్డులో అనేక రకాల కొవ్వు పదార్థా లు కలిసే అంటూ హిందువుల మనోభావాలను ఆయన దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. సి.బి.ఐ క్లీన్ చీట్ ఇచ్చిన తర్వాత కూడా అనుభవం గల నాయకులు ఇటువంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్చరిం చారు. హిందూ సాంప్రదాయాలను, హిందూ విలువలను కాపాడవలసిన పాలకులు దిగజారుడు రాజకీయాల కోసం దేవుళ్లను వాడుకోవడం సబబు కాదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుపతికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక జీవోలను కూడా జారీ చేశారని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా తిరుపతిలో లడ్డు వ్యవహారానికి సంబంధించి మరో నాయకుడు పొంతనలేని ఆరోపణ చేయడం మానుకోవాలని సూచించారు. చీపురుపల్లి నియోజకవర్గానికి, రాష్ట్ర రాజకీయాలకు పేరు గాంచిన మాజీ మంత్రి ప్రస్తుత శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ పైన దిగజారుడు ఆరోపణ చేస్తున్న జబర్దస్త్ నటుడు కిరాక్ ఆర్‌పి నోట్‌ని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అభిమానులుగా కిరాక్ ఆర్పి ఎక్కడికి వెళ్లినా అడ్డుకొని తగిన శాస్తి జరుపుతామని హెచ్చరించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కూటమి పాలకులకు వెంకటేశ్వర స్వామి తగిన శాస్తి త్వరలోనే చేస్తారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి నాయుడు, మండల పార్టీ నాయకులు మీసాల వరహాల నాయుడు, పతివాడ రాజారావు, విద్యా కమిటీ చైర్మన్ గవిడి సురేష్, రౌతు పైడిరాజు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులను మన బిడ్డలుగా భావించుకోవాలి : జనసేన ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట, 21ఫిబ్రవరి, ప్రభాతవార్త

అంగన్వాడీ చిన్నారులను మన బిడ్డలుగా భావించుకోవాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని మూల బొడ్డవర అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. చిన్నారులకు మంచి బోధనతో పాటు మోనూ కూడా సక్రమంగా అందించాలని కేంద్ర పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేంద్ర కార్యకర్తకు వబ్బిన సూచించారు. కేంద్రలో ఉన్న పలు సమస్యలను కార్యకర్త ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంభందిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## ఎం.డి.ఏ శతశాతం విజయవంతం కావాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



కీటక జనిత వ్యాధుల నిరోధక సామూహిక మాత్ర లను మింగించే (ఎం.డి.ఏ) కార్యక్రమాన్ని శత శాతం విజయ వంతం చేయాలని ఆ విభాగం కేంద్ర కన్సల్టెంట్ లక్ష్మణ్ సూచించారు. ఈనెల 10వ తేదీ నుండి జరుగుతున్న ఎండిఏ మాత్రల మింగించే కార్యక్రమం అమలు తీరును పరిశీలించేందుకు శనివారం జిల్లా మలేరియా అధికారి సింహాచలంతో కలిసి ఆయన గుర్ల మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని గుర్ల, మండలంలోని తెట్టంగి గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఆయన సమావేశం అయ్యారు. గత 12 రోజులుగా దశలవారీగా జరుగుతున్న కార్యక్రమం సతశాతం లక్ష్యసాధన జరిగాలా ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయా లని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన గడువు ఈనెల 27వ తేదీ లాగా అందరికీ మాత్రల పంపిణీ కార్యక్రమం జరగాలని, ఈ విషయంలో వైద్యులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. లక్ష సాధన దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల ప్రజలతో కూడా వీధి పర్యటనలో మాట్లాడారు. కీటక జనిత వ్యాధులు శాఖకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సింహాచలం తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ మనోజ్, గుర్ల పీహెచ్సీ ఆరోగ్య పర్యవేక్షకుడు గణపతి,ఎన్ ఎఫ్ సి పి యూనిట్ పర్యవేక్షకుడు కే వెంకటరావు, ఐ సీలు ఆరిపాక బాబు విశ్వేశ్వర రావు, ఎస్. శ్రీనివాసరావు, పీహెచ్సీల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అండ్ డ్రగ్స్ అక్రమరవాణా నేరం : టౌన్ సీఐ

సాలూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మాదకద్రవ్యాలు అక్రమరవాణా అలాగే సేవించడం చట్ట విరుద్ధమని పట్టణ సీఐ అప్పలనాయుడు స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో డ్రగ్స్ అండ్ గంజాయి అక్రమరవాణా నిరోధక కార్యక్ర మం నిర్వహించి ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, కండక్టర్లు అలాగే సిబ్బంది ఇంకా ప్రయానికులకు అవగాహన కల్పించారు. టౌన్ సిఐ అప్పలనాయుడు, ఎంవిఐ ప్రసాద్, డిపో మేనేజర్ ఆచారి మాట్లాడుతు గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేసిన చట్టపరంగా చర్యలు తీసు కుంటామన్నారు. అలాగే ఎవరైనా అనుమానాస్పదంగా లగేజీతో ప్రయాణం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని క్లారిటీ ఇచ్చారు.అంతేకాకుండా మాదకద్రవ్యాలు వినియోగం వలన జరిగే అనార్ధల గురించి క్షుణ్ణంగా వివరించారు.పోలీస్ ఆర్టీవో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యానికి పటిష్ట ఏర్పాట్లు.. ఎడిషనల్ ఎస్పి పి.సౌమ్యలత..

చీపురుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఈనెల 22 23 24 తేదీలలో చీపురుపల్లిలో జరగనున్న శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి జాతర ఏర్పాట్లు పోలీస్ శాఖ నుండి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని విజయనగరం జిల్లా ఎడిషన్ ఎస్పి పి.సౌమ్యలత అన్నారు. శనివారం చీపురు పల్లిలో జరుగుతున్న జాతర ఉత్సవాలను ఆమె పరిశీలించారు. ప్రత్యేకించి జాతర నిర్వాహకులకు సూచనలు చేశారు. పోలీస్ శాఖ తరపున బందోబస్తులు ఏర్పాటు చేశామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందస్తుగా కనకమాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో జాతర నిర్వహణలో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని. సూచించారు. జాతరలో ట్రాఫిక్ నిబంధనలు, ఆకతాయుల అల్లర్లు లేకుండా చర్యలు తీసుకోవా లని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి వాహనాల మళ్లింపు పైన ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జాతర నిర్వహణలో అసంఘిక కార్యక్రమాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎడిషనల్ కమిషనర్ కే శిరీష, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆలయ కమిటీ పాలకవర్గం చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, ఎస్సై ఎల్.దామోదర్ రావు, చీపురుపల్లి గరివిడి బుదరావలస ఎస్సైలు సిబ్బందితోపాటు స్థానిక జనసేన నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే మానవాళి మనుగడ సాధ్యం

గరివిడి ఫిబ్రవరి,21 ప్రభాత వార్త



పరిసరాలు పరిశుభ్రతతోనే మానవాళి మనుగడ సాధ్యమని గరివిడి మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.మురళీ కృష్ణ అన్నారు. ప్రతీ ఒక్కరూ దేహ పరిశుభ్రత లాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. కొండ పాలెం(గరివిడి)మేజర్ పంచాయతీలో శనివారం నిర్వహించిన స్వచ్చంద్రా..స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆరోగ్య కర సమాజం కోసం ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కాలువలు పరిశుభ్ర పరిచారు. ర్యాలీ నిర్వహించి ప్రజలను పరిశుభ్రతపై చైతన్య చకితులను చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవి బి సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు, మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, టిడిపి నాయకులు తూట శ్రీను, శీరపు శ్రీను, కాదూరి రామారావు, దుక్క రామకృష్ణ, వైకాపా నాయకులు పి.కుమార్,ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, ఆర్ఐ అచ్యుత రావు, కొండ పాలెం పంచాయతీ కార్యనిర్వాహక అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డుపై వైసిపి క్షమాపణ చెప్పాలి

బొబ్బిలి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తిరుమల లడ్డు విషయంలో వైసీపీ నేతలు తీరుపై బొబ్బిలి ఎమ్మెల్యే కూటమి నాయకులు తీవ్ర అభ్యం తరము వ్యక్తం చేశారు. పవిత్ర తిరుమల స్వామివారి లడ్డు ప్రసాదం విషయంలో వైసీపీ తూచ్ ప్రచారం మంచిది కాదని ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వామి వారి భక్తుల మనో భావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం ప్రవర్తించింది కాక తప్పులను ఎప్పటికీ కప్పిపుచ్చుకునేలా ప్రవర్తిస్తుందంటూ అసహనం వ్యక్తం చేశారు. చెప్పులు తీయకుండా దేవుని ఫోటోలతో నిరసన తెలపడం అత్యంత బాధాకరంగా అభివర్ణించారు. పవిత్రం చేసిన నాయకులు స్వామివారి ఆగ్రహానికి గురికావడం తప్ప దని అన్నారు జనసేన ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి ఫోటోలతో నిరసన తెలపడం వివేకం లేని పని అని అన్నారు. హిందువులుగా పుట్టినవారు భగవంతుడిపై నమ్మకం ఉండాలే తప్ప ఇలా ఇలా దేవునిపై వ్యతిరేక చర్యలు చేపట్టడం ఆయన హిందూ వ్యతిరేక అనటానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. వైసిపి హయాంలో రాముల వారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంతర్వేది నరసింహ స్వామి రథాన్ని దగ్ధం చేయడము చూస్తుం టే జగన్మోహన్ రెడ్డి చేస్తున్న హిందూ వ్యతిరేక ఉద్యమాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి అన్నారు. బిజెపి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేమకోటి గిరిబాబు తిరుమల ప్రసాదం కల్తీ విషయమే విచారణ జరుగు తుంటే మధ్యలో వైసీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తూ అసత్యాలను ప్రజలకు చేరువచేసేలా విఫల యత్నాలు చేస్తున్నారన్నారు. యధా రాజా సదా ప్రజ అన్నట్టుగా వారి నాయకులు ప్రవర్తన ఉందని తీవ్ర స్థాయిలో వైసీపీ ప్రభుత్వంపై కూటమి నాయకులు ధ్వజమెత్తారు. టిడిపి కార్యదర్శి అల్లాడి భాస్కరరావు బిజెపి జిల్లా కార్యదర్శి ముగడ అనిల్ కుమార్ కొట్టేడు సురేష్ వాసిరెడ్డి సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీ.శే. బ్రహ్మానందం మాస్టారు చిరస్మరణీయులు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ఉపాధ్యాయ నాయకులు, నాటక రంగ సీనియర్ కళాకారులు స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం చిరస్మర ణీయు లు అని డిసిసిబి మాజీ వైస్ చైర్మన్, జనసేన పార్టీ నాయ కులు చనమల్లు వెంకటరమణ అన్నారు. స్వర్గీయ బ్రహ్మా నందం మాస్టారి 8వ వర్ధంతి కార్యక్రమం నగర పంచాయతీ లోని జరజాపుపేట గ్రామంలో ఆయన సోదరులు ఆరిపాక శ్రీనివాసరావు, రాముల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాస్టారు చిత్రపటం వద్ద చనమల్లు వెంకటరమణ, నెల్లిమర్ల ఎంఈఓ యుఎస్ఎన్ మూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిమ్స్ హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చనమల్లు మాట్లాడారు. బ్రహ్మానందం మాస్టారు ఉపాధ్యాయ నాయకుడిగా, నైపుణ్యం గల కళాకారుడిగా ఎన్నో అవార్డులు సాధించి గ్రామానికి, ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు పెంచారని ఆయన గుర్తు చేశారు. ఏటా మాస్టారి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎంఈఓ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ బ్రహ్మానందం మాస్టారు ప్రజాదరణ పొంది, చిరస్మరణీ యులుగా నిలిచారని అన్నారు. మాస్టారు వర్ధంతిని పురస్కరించుకొని పలువురు నూతన ఉద్యోగులకు సత్కారాలు చేయడం, మంచి సందేశం ఉన్న నాటిక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఇటీవల నూతనంగా ఉద్యోగాలు సాధించిన 15 మందిని అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. లలిత శ్రీ కళా సమితి కళాకారులు ప్రదర్శించిన "మతమా? మానవత్వమా?" నాటిక అందరిని ఆలోచింపజేసింది. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఏఎంసి డైరెక్టర్ ఎం.ఎం.నాయుడు, గరివిడి ఎంఈఓ పోలుబోతు రామారావు, కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు జనా ప్రసాద్, రేగాన శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎంఈఓ ఈపు విజయకుమార్, గ్రామ పెద్దలు కాళ్ల రాజశేఖర్, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, మద్దిల సూరిబాబు, మద్దిల అప్పన్న, అవనాపు మురళీకృష్ణ, బోలె కృష్ణమూర్తి, ఆరిపాక శ్రీనివాసరావు, పోలుబోతు నారాయణమూర్తి, నామాల తిరుపతిరావు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర రథం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపీపీ

బొబ్బిలి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి మండలం ఆవరణలో స్వచ్ఛ రథం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు ఎంపీపీ ఎస్.లక్ష్మి సంయుక్తంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో డిడిఓ కిరణ్ కుమార్ ఎంపీడీవో రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఈ స్వచ్ఛ రథము తిరిగి పాడైపోయిన వేస్ట్ సామాన్లు ఈ బండి ద్వారా కలెక్షన్ చేసి వాటికి కొంత రుసుము నిత్యవసర సరుకులు అందజేస్తారన్నారు. దీని ఉద్దేశం ప్రతి గ్రామంలో పాడైన వేస్టు సామాన్ ఎల్లముందే ఉంచి పరిశు భ్రత లేకపోవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ బండి మండలంలో అన్ని గ్రామాలకు రోజు ఒక ఊరు తిరుగుతుందని అన్నారు. మండల పరిషత్ సిబ్బంది నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుని కలిసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త ప్రతినిధి



గోవా రాష్ట్ర గవర్నర్, మాన్సాస్ చైర్పర్సన్ పూసపాటి అశోక్ గజపతి రాజుని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అశోక్ బంగ్లాలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## మహిళలు అభివృద్ధికి ఆర్థిక స్వాతంత్రమే నాంది : మన్యం జిల్లా కలెక్టర్ డా.ప్రభాకర్ రెడ్డి

పాచిపెంట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మహిళలు ఉజ్వల భవిష్యత్తుకు వ్యక్తిగతముతో పాటు ఆర్థిక స్వాతంత్రం పునాదిని మన్యం జిల్లా (పార్వతీపురం) జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి విద్యార్థినులకు అవగా హన కల్పించారు. మండలంలో శనివారం పి.కోన వలస గిరిజన గురుకుల బాలికల సంక్షేమ కళాశాలలో విద్యార్థుల కు వ్యక్తిగత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్వాతంత్ర్యంతోనే మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందుతారని విద్యార్థినులకు పిలుపు నిచ్చారు. ఒకరిపై ఆధారపడకుండా తమకు తాము సంపాదించిన డబ్బులతో అవసరాలను తీర్చుకోవడమే ఆర్థిక స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. ఎవరిపై ఆధారపడనప్పుడే అనుకున్నవి సాధించగలరని, విజ్ఞానంతో పాటు సంపాదించుకునేందుకే చదువు ఎంతో దోహదపడుతుందని విద్యార్థులకు ఉద్బోధించారు. డిగ్రీ సాధించేలోగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి, సంపాదనను ఆర్జించాలని, అంతవరకూ వివాహం చేసుకోరాదని హితవు పలికారు. నిత్యం వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండ వచ్చని ఆయన సూచించారు. ఒకవేళ ఎవరైనా అనా రోగ్యంతో లేదా అపరిశుభ్రంగా ఉంటే వారికి సున్నితం గా సంకేతాల ద్వారా తెలియజేసి సరిదిద్దాలని సూచించారు. చదువుతో పాటు శారీరక శ్రమ, నృత్యం వంటి కళల్లో కూడా విద్యార్థినులు చురుగ్గా పాల్గొనాలని, అప్పుడే మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. 16 ఏళ్ల వయసులో ఎల్లప్పుడూ ఉత్సాహంగా, చురుగ్గా కనిపించాలని, నిస్తేజంగా ఉండరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని కోరారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంలో ఎలా మెలగాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యా యులకు, విద్యార్థినులకు సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు ఉద్దేశించిన పోక్సో చట్టంపై విద్యార్థులకు ఉపాధ్యాయులతో వివరించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టడానికి అందుబాటులో ఉన్న పోలీసు సేవలు, భద్రతా యాప్‌లను వినియోగించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, పిల్లలకు అండగా నిలిచే 'వన్ స్టాప్ సెంటర్' సేవలు, 'మిషన్ వాత్సల్య' పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ రవి, డిప్యూటీ ఎంపీడీవో మల్లేశ్వరరావు ఐసిడిఎస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## జంతువులు నుండి మనుషులకు సంక్రమించే వ్యాదుల రక్షణకు యాంటీ రేబిస్ టీకాలు అనివార్యం

గరివిడి ఫిబ్రవరి,21 ప్రభాతవార్త




జంతువులు నుండి మనుషులకు సంక్రమించే వ్యాదుల నుండి రక్షణకు యాంటీ ర్యాబిస్ టీకాలు అనివార్యమని గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారం ,గరివిడి పశువైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక పశువైద్య కళాశాలలో యాంటీ రేబిస్ టీకాల నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పశువైద్య కళాశాల విద్యార్థులకు గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయి ,వైద్య సిబ్బంది యాంటీ రేబిస్ టీకాలు వేసి సూచనలు చేశారు. అసోసియేట్ డీన్ డా.మక్కేన మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధు ల రక్షణకు టీకాలు వేసుకోవాలని ఆయన ప్రజానీకానికి సూచించారు. పశువైద్య కళాశాల విద్యార్థి వ్యవహా రాల అధికారి డా.వైఆర్ అంబేద్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.రవి కుమార్, డా.ప్రకాష్‌కుమార్, ఎన్ఎస్ఎస్‌పిఓలు డా.గంగునాయుడు, డా.స్వాతి, పిహెచ్‌సి వైద్యసిబ్బంది, పశువైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రత పాటిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

దత్తిరాజేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



గ్రామాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని ఎంపీడీవో కిషోర్ కుమార్ అన్నారు దత్త గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య పనులు, భోజరాజపురం తారు రోడ్డు పనులను ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం పంచాయతీలో ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సుధాకర్ ఏవో శివాజీ వెలుగు ఎపిఎం రవణ ఎస్‌బిఎం కోఆర్డినేటర్ గోవింద్ గ్రామ కార్యదర్శి సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవుడు ముసుగులో పాపాలు చేయడం సిగ్గుచేటు :ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త



దేవుడు ముసుగులో పాపాలు చేయడం సిగ్గు చేటని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం లో తిరుమల తిరుపతి శ్రీవెంకటశ్వర స్వామి ఆలయంలోని లడ్డుల తయారీలో జరిగిన అవినీతిపై ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈసందర్భంగా శనివారం మండలంలోని భర్తాపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో వైసీపీ పార్టీ పతనానికి కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి సాక్షమన్నారు.లడ్డూ తయారీలో స్వామినే అవమానించారని అందుకే ఎన్నికల్లో పార్టీ పుట్టగతులు లేకుండా పోయిందని ఆమె తెలిపారు.వైసీపీ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికు ఆపార్టీ శ్రేణులకు మంచి బుద్ధి కలగాలని కోరుతూ స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు, కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తూర్పాటి ఆదిబాబు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర : కమీషనర్

సాలూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం కమీషనర్ టిటి రత్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. శనివారం పెద్ద మార్కెట్ ఇంకా గాంధీపార్క్ వద్ద ఆరోగ్యకర జీవన విధానం అలాగే పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు జీరో లిట్టర్ గవర్నెన్స్ అనే థీమ్ తో పరిశుభ్రమైన చెత్త లేని ప్రదేశాల కోసం అలాగే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించడానికి స్థానిక యాజమాన్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని కమీషనర్ క్లారిటీ ఇచ్చారు. దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,డిఈ ప్రసాద్, ఏఇ అలేక్ స్వామి ఇంకా శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**భూ తాగాదాలకు పరిష్కారం-రాజీ మార్గమే**

గరుగుబిల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పార్వతీపురం, ఫిబ్రవరి 21: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దానికి కఠిన శిక్షలు తప్పవని లోక్ అదాలత్ సభ్యులు మరియు సీనియర్ న్యాయవాది టి. జోగారావు అన్నారు. శనివారం గరుగుబిల్లిలో పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యం లో న్యాయ అవగాహన సదస్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ భూతగాదాలు సమాజ శాంతి భద్రతపై ప్రభావం చూపుతాయని, ప్రజలు చట్టపరమైన రాజీ మార్గాల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, వాటిని అరికట్టడం అందరి సామాజిక బాధ్యతని జోగారావు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాల్య వివాహాలు జరుపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత తమ బాధ్యతగా ప్రజల్లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన పెంపొందించే దిశగా కార్యక్ర మాలు చేపట్టాలని కోరారు. ఈ సదస్సులో గరుగుబిల్లి తాహశీల్దార్ పి. బాల, మండలాభివృద్ధి అధికారి జి. పైడితల్లి, సీనియర్ లాయర్లు పి. మోహన మురళి కుమార్, జి. వెంకటరావు, అడ్వకేట్లు యం. వెంకట రమణ, ఎవిల్ రాజు, బి. పరసయ్య, వి.లక్ష్మి, అప్ హోల్డ్. ఎన్జి.ఓ సంస్థ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

22-2pg10.qxdo/p:22-2pg10.qxd 1/1/02 6:15 AM Page 1



ఆట

# అసలైన క్రికెట్ కిక్!




## నేడు భారత్, సౌతాఫ్రికా మ్యాచ్ *సూపర్8లో ఢీ అంటే ఢీ

### ఒత్తిడిలో టీమిండియా.. పైచేయి మాదే-కన్రాడ్

సొంతగడ్డపై టీమిండియా తీవ్ర ఒత్తిడిలో ఉందని, ఇదే అదనుగా ఆ జట్టు బలహీనతలను ఉపయోగించుకుంటామని సౌతాఫ్రికా కోచ్ షుక్రి కన్రాడ్ అన్నారు. సొంతగడ్డపై ఆడుతున్న భారత్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకే వాళ్లు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోతారన్నాడు. ఒత్తిడిలో బలహీనపడే ఆ జట్టుపై పైచేయి సాధించి గెలుపొందుతామని కన్రాడ్ జోస్యం చెప్పారు.

### వాళ్ల గురించే నా బాధంతా-సూర్య

సౌతాఫ్రికాతో మ్యాచ్‌కు తాము సిద్ధంగా ఉన్నట్లు టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. పరిస్థితులకు అనుగుణంగా తమ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసుకుంటామన్నాడు. ప్రత్యర్థి బౌలింగ్ ఎలా ఉన్నా వ్యూహాలకు తగినట్లు ఆడతామని పేర్కొన్నాడు. అభిషేక్ ఫామ్‌లోకి వస్తాడని, అతన్ని ఎదుర్కొనే ప్రత్యర్థి బౌలర్ల గురించే నా బాధంతా అన్నాడు.

**ఆహ్మదాబాద్:** టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బరిలోకి దిగిన టీమిండియా జోరు మీదుంది.సూపర్8 సమరంలో తన తొలి మ్యాచ్‌ను మరో హాట్ ఫేవరేట్ సౌతాఫ్రికాతో ఆహ్మదాబాద్ వేదికగా నేడు తలపడనుంది. రెండు జట్లు కూడా తమ తమ గ్రూపుల్లో టాప్ ప్లేస్‌లో నిలిచి సూపర్8కు వచ్చాయి.ఆడిన 4 మ్యాచ్‌ల్లోనూ అజేయంగా నిలిచాయి. బిగ్ జట్ల మధ్య జరుగుతున్న సూపర్8 పోరు ఆసక్తి రేపుతోంది.సూపర్8 గ్రూప్-1లో సౌతాఫ్రికా, జింబ్వే, వెస్టిండీస్‌లతో టీమిండియా తలపడుతుంది. ఈసారి టేబుల్ టాపర్స్‌గా ఉన్న జట్లన్నీ ఒకే గ్రూపులో ఉండడంతో టఫ్‌గా మారింది. సొంతగడ్డపై ఆడుతుండడం భారత్‌కు కలిసొచ్చే అంశం.

**అభి కుదిరితే అదుర్స్**

భారత బ్యాటింగ్ చూస్తే చాలా పటిష్టంగా కనిపిస్తున్నా...గ్రూప్ స్టేజ్ తొలి మ్యాచ్‌లోనే డొల్లతనం బయటపడింది. అయితే ఆ తర్వాత పుంజుకుని సూర్యసేన పరుగుల ట్రాక్‌లో పడింది. అయితే డైనమైట్ ఓపెనర్ అభిషేక్ రన్స్ ఖాతా తెరవకపోవడం ఆందోళనపరుస్తోంది.ఆడిన 3మ్యాచ్‌ల్లోనూ గోల్డెన్ డక్ అయ్యారు. అయినా అభిషేక్‌పై టీం మేనేజ్‌మెంట్ నమ్మకంతో ఉంది. ఒక్కసారి అభిషేక్ ట్రాక్‌లో పడితే పరుగుల సునామీనే

**సూపర్ ఫామ్‌లో ఇషాన్**

ఈ మెగాటోర్నీలో ఇషాన్ కిషణ్ అద్భుతంగా రాణిస్తూ మెరుపు ఇన్నింగ్స్‌లు అందిస్తున్నాడు. ఆ తర్వాత వచ్చే హైదరాబాదీ తిలక్ చక్కగా పరుగులు సాధిస్తున్నా భారీ స్కోర్లుగా మలచాల్సి ఉంటుంది. మెగా టోర్నీకి ముందు పేలవఫామ్‌తో కెప్టెన్ సూర్యకుమార్ భయపెట్టినా.. పొట్టి ప్రపంచకప్‌లో పరుగుల ట్రాక్‌లో పడ్డాడు. శివమ్ దూబె స్లాగ్ ఓవర్లలో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడుతూ నమ్మకమైన ఆల్‌రౌండర్‌గా మారాడు.బౌలింగ్‌లోనూ వికెట్లు అందిస్తున్నాడు.బిగ్ హిట్టర్ రింకూ సింగ్...ఆస్థాయి ఇన్నింగ్ బాకీ పడ్డాడు. ఆల్‌రౌండర్లు హార్దిక్, అక్షర్ రూపంలో బ్యాటింగ్ చివరి వరకు బలంగా ఉంది. దక్షిణాఫ్రికాపై బ్యాటింగ్ హిట్టయితే భారీ స్కోరుకు తిరుగుండదు.

**బుమ్ బుమ్ బౌలింగ్**

బుమ్రా, హార్దిక్ పాండ్య, అర్షదీప్‌సిగ్ రూపంలో పేస్ అటాక్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ రూపంలో స్పిన్ ద్వయం చక్కగా వికెట్ల వేటలో ఉన్నారు. ముఖ్యంగా నెంబర్ వన్ వరుణ్ చక్రవర్తి.. ప్రతి జట్టును ఇబ్బంది పెడుతున్నఆడు. భారత్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్ దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌ను కట్టడి చేసే భారత్ విజయానికి తిరుగుండదు.

**ఢీ అంటున్న సఫారీలు**

హాట్ ఫేవరెట్లలో ఒక టైన సౌతాఫ్రికా బ్యాటింగ్, బౌలింగ్‌లో పటిష్టంగానే ఉంది. కెప్టెన్ మార్క్రమ్ 4 ఇన్నింగ్స్‌లో 178రన్స్‌చేసి టాప్‌ఫామ్‌లో ఉన్నాడు. రికెల్టన్, డేవిడ్ మిల్లర్ కూడా పరుగులు సాధిస్తున్నారు. ఏబీడీగా పేరొందిన డెవాల్డ్ బ్రెవిస్, క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్ కుదురుకుంటే పరుగుల వరదే. యాన్సన్ కూడా ప్రమాదకర బాట్స్‌మెన్. లోయర్ ఆర్డర్‌లో భారీ షాట్లు కొట్టగల సమర్థుడు. ఇక లుంగిడి ఎంగిడి, కగిసో రబడ, యాన్సన్, కేశమ్ మహారాజ్‌తో కూడిన బౌలింగ్ ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలో ఉంది.

**భారత్‌దే పైచేయి**

భారత్‌దే పైచేయి టీ20ల్లో సౌతాఫ్రికాపై టీమిండియాదే పైచేయిగా ఉంది. మెగా టోర్నీకి ముందు భారత్‌లో పర్యటించిన సౌతాఫ్రికాపై 3-1తో సూర్యసేన నెగ్గింది. అలాగే టీ20 ప్రపంచకప్‌లో భారత్-సౌతాఫ్రికా 7 సార్లు తలపడగా.. టీమిండియా 5సార్లు, సఫారీలు రెండుసార్లు నెగ్గాయి. అహ్మదాబాద్ పిచ్ బ్యాటర్లకు అనుకూలించే అవకాశం ఉంది. భారీ పరుగులు ఖాయం. ఇక డ్యూ కూడా కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.




**భారత జట్టు(అంచనా):** అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శివమ్ దూబే,హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, బుమ్రా, వరుణ్ చక్రవర్తి

**దక్షిణాఫ్రికా జట్టు(అంచనా):**ఎడెన్ మార్క్రమ్(కెప్టెన్), క్వింటన్ డికాక్, ర్యాన్ రికల్టన్,డీవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్,ట్రిస్టన్ స్టబ్స్,మార్కో జన్సన్, కార్బిన్ బాచ్, కగిసో రబడ, కేశవ్ మహారాజ్, లుంగిడి ఎంగిడి.

# మ్యాచ్ వర్షార్పణం

## పాక్, కివీస్‌కు చెరో పాయింట్

**కొలంబో:** టీ20 ప్రపంచకప్ సూపర్ 8 ఆరంభ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచింది.ఒక్క బంతి కూడా పడకుండానే పాకిస్థాన్, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దయ్యింది. టాస్ పడడమే ఆలస్యం ప్రేమదాస స్టేడియాన్ని ముంచెత్తిన వర్షం.. ఎంతకూ తగ్గలేదు. టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్న కాసేపటికే.. చినుకులు షురూ అయ్యాయి. కనీసం ఐదు ఓవర్ల ఆటైనా జరిపించాలనుకున్నా సాధ్యపడలేదు. వర్షం బ్రేకివ్వకపోవడంతో నాలుగు గంటలు వేచి చూసిన అంపైర్లు చివరకు ఆటను రద్దు చేసి ఇరు జట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు.

ప్రపంచకప్ మ్యాచ్‌కు వర్షం అడ్డుపడడం ఇది రెండోసారి. లీగ్ దశ గ్రూప్-బిలోని ఐర్లాండ్ జింబాబ్వే మ్యాచ్ వర్షార్పణం కావడం ఆస్ట్రేలియా కొంపముంచింది. ఈసారి సూపర్ 8లో మొదటి మ్యాచ్‌కే అంతరాయం కలిగించాడు. సూపర్8 ఒక్కో జట్టు మూడు మ్యాచ్‌లు ఆడుతుంది. టాప్2లో నిలిచిన జట్లు సెమీస్ చేరతాయి.

# నేటితో ముగియనున్న వింటర్ ఒలింపిక్స్




క్లాబో విక్టరీ స్టాండ్

## మెడల్స్ టాప్‌లో నార్వే

## 11 స్వర్ణాలతో క్లాబో రికార్డు

**మిలానో:** ఇటలీ అతిథ్యమిచ్చిన వింటర్ ఒలింపిక్స్ నేటితో ముగియనున్నాయి. ఈ రోజు మిలానో వేదికగా ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. 16 క్రీడాంశాలు, 116 విభాగాల్లో జరిగిన ఈ వింటర్ ఒలింపిక్స్‌లో పలు రికార్డులు బద్దలయ్యాయి. నార్వేకు చెందిన జోహన్నెస్ క్లాబో ఆల్‌టైమ్ రికార్డుతో ఏకంగా 11 స్వర్ణాలు గెలుపొందారు. ఈ క్రమంలో ముగ్గురు స్వదేశీయులను అధిగమించారు.

పతకాల పట్టికలో నార్వే దూసుకుపోయింది. మంచు కొండల్లో మెడల్స్ పంట పండించింది. మొత్తం 40 పతకాలతో టాప్ ప్లేస్‌లో నిలిచింది. అందులో 16 స్వర్ణాలు, 11 సిల్వర్, 11 బ్రాంజ్ మెడల్స్ ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా ఈసారి రెండోస్థానంతో సరిపెట్టింది. 11 స్వర్ణాలు, 12 సిల్వర్, 7 బ్రాంజ్ మెడల్స్‌తో సహా మొత్తం 30 పతకాలు సాధించింది. చివరి రోజుకు వచ్చేసరికి అతిథ్య ఇటలీ మూడో స్థానానికి పడిపోయింది. 10 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్, 13 బ్రాంజ్ మెడల్స్‌తో మొత్తం 29 పతకాలతో సరిపెట్టింది.ఫ్రాన్స్ 23 మెడల్స్‌తో, నెదర్లాండ్స్ 18 మెడల్స్‌తో టాప్-5లో నిలిచాయి. నలుగురు అథ్లెట్లతో బరిలోకి దిగిన భారత్ శూన్యహస్తాలతో నిలిచింది.

# భారత్ ఫుట్‌బాల్ జట్టుకు..


## సౌమ్య గుగులోత్ ఎంపిక

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ మహిళల ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే భారత జట్టుకు తెలంగాణకు చెందిన సౌమ్య గుగులోత్ ఎంపికయింది. 26 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య ప్రకటించింది. ఆస్ట్రేలియా వేదికగా వచ్చేనెలలో ఈ టోర్నీ జరగనుంది.

గ్రూప్-సిలో ఉన్న భారత్.. మార్చి 4న పెర్త్‌లో వియత్నాంతోతొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత మార్చి7న జపాన్‌తో, మార్చి 10న చైనీస్ తైపీతో పోటీపడనుంది. ఈటోర్నీలో సెమీ ఫైనల్ చేరే నాలుగు జట్లు 2027 మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధిస్తాయి.

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేనేపల్లికి చెందిన 24 ఏళ్ల సౌమ్య గుగులోత్ మిడ్‌ఫీల్డర్. 2021 నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతోంది. భారత జట్టు విజయాలతో కీలకపాత్ర పోషిస్తోంది. 2024లో ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.

# భళా.. అమ్మాయిలు: ఆసీస్‌పై విక్టరీ




స్మృతి మంధాన ప్లేయర్‌ఆఫ్ ది మ్యాచ్

?˘Œ»ఔj˘?: ఆస్ట్రేలియా గడ్డపై భారత అమ్మాయిలు భళా అనిపించారు. అడిలైడ్‌లో జరిగిన మూడో టీ ట్వంటీ మ్యాచ్‌లో 17 పరుగులతో గెలుపొందింది. కంగారూలను దాని సొంతగడ్డపై ఓడించి మూడు టీ20ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది.

ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు టీ20 సిరీస్‌లో పంజా విసిరింది.తొలి పోరులోనే ఆసీస్‌కు షాకిచ్చిన టీమిండియా.. రెండో మ్యాచ్‌ను చేజేతులా వదిలేసింది. అయితే.. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది.ఓపెనర్ స్మృతి మంధాన(82) అంతర్జాతీయ క్రికెట్‌లో 70వ అర్ధ శతకంతో రాణించింది. జెమీమా రోడ్రిగ్స్ (59) విధ్వంసంతో భారత్ నిర్ణీత 20 ఓవర్ల లో 6 వికెట్ల నష్టానికి 176 రన్స్ చేసింది.

భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కంగారూలను భారత బౌలర్లు పేకమేడలా కూల్చారు. అష్లే గార్డ్‌నర్ (57) అర్ధ శతకంతో రాణించినా మిగతా వారు విఫలమయ్యారు. శ్రీచరణి మూడు వికెట్లు, శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లు, అరుందతి రెడ్డి రెండు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించారు. దీంతో ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 9 వికెట్లు 159 పరుగులే చేయగలిగింది. వన్డే వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా భారత విమెన్ టీమ్ విదేశీ పర్యటనలో తొలి సీరస్ గెలుపొందింది.

# 1.5 బిలియన్ డాలర్ల ఐపిఒకు ఎస్బీఐ ఫండ్స్

SBI FUNDS MANAGEMENT LTD.

**ముంబయి, ఫిబ్రవరి 21:** దేశంలోనే అతిపెద్ద అసెట్‌మేనేజర్‌గా ఉన్న ఎస్‌బిఐ ఫండ్స్ ఐపిఒకు వస్తోంది. వచ్చేనెలలోనే స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దరఖాస్తు చేయున్నట్లు ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్‌శెట్టి తెలిపారు. ఎంత మొత్తం మేర ఐపిఒకు రావాలన్నది చెప్పకపోయినా నిపుణుల అంచనాలు మాత్రం 1.5 బిలియన్ డాలర్లమేర నిధులు సేకరిస్తుందని అంచనావేసారు. దేశంలోనే ఒక అసెట్ మేనేజ్‌మెంట్‌కంపెనీ చేపట్టిన అతిపెద్ద ఐపిఒ గా చెపుతున్నారు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఎఎంసి రూ.10వేల కోట్ల ఐపిఒను ఆఫర్‌ఫర్‌సేల్‌రూట్‌లో సేకరించింది. అయితే ఈ సేకరణలో ఐసిఐసిఐ ప్రత్యక్ష భాగస్వామ్యం లేదు. వచ్చే సెప్టెంబరు నాటికి పూర్తి స్థాయిలోఐపిఒకు వచ్చేందుకు సన్నాహాలుచేస్తునానవమని అన్నారు. ఐబిఎ 78వ సర్వసభ్య సమావేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఎస్బీఐ నిర్వహణ ఆస్తులు రూ.12.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. వీటిని ఎస్బీఐ, ఆముండి ఎస్ఎ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. గత ఏడాదే సంయుక్తంగా 10శాతం వాటాను ఐపిఒద్వారా విక్రయించాలని నిర్ణయించారు. అయితే ఇపుడు కేవలం ఆఫర్‌ఫర్‌సేల్‌రూటులో వస్తున్నారు. ఎస్‌బిఐ ఫండ్స్ విలువలు 15 బిలియన్ డాలర్లుగా అం చనా వేసారు. అదే ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎం ప్రస్తుత విలువలు 16.7 బిలియన్ డాలర్లుగా తేల్చారు. ఐపిఒ మార్కెట్ బలహీనంగా ఉన్న కాలంలో గత ఏడాది 1.9 లక్షలకోట్లు రికార్డు ఆఫరింగ్స్ వచ్చాయి. బ్యాంకింగేతర సంస్థ ఆయే ఫైనాన్స్ డేటా అనలిటిక్స్ సంస్థ ఫ్రాక్టల్ అన లిటిక్స్‌కు కూడా డిమాండ్ అంతగా కనిపిం చలేదు. ఎస్‌బిఐ ఫండ్స్ కోటక్ మహీంద్ర కేపి టల్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ కేపిటల్ మార్కె ట్లను లీడ్ మేనేజర్లుగా నియమిం చుకుంది. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెఎం ఫైనాన్షియల్, హెచ్ఎస్‌బిసి హోల్డింగ్స్ జెఫరీస్ ఫైనాన్షిల్‌గ్రూప్ బ్యాంక్ ఆఫ్ అమెరికాలు షేర్ల అమ్మకాన్ని పర్యవేక్షిస్తాయి.

# పక్షం రోజుల్లోనే రూ.33,487కోట్ల ఎఫ్‌పిఐల పెట్టుబడులు

వాణిజ్యం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు దలాల్‌స్ట్రీట్‌లో ఈనెల మొదటి పక్షంలో సుమారు రూ.33,487 కోట్లు పెట్టుబడులుపెట్టారు. 15 విభిన్న రంగాల్లో ఈ పెట్టుబడులున్నాయి. 2025 ఏప్రిల్ రెండో అర్ధభాగం తర్వాత ఇదే భారీస్థాయిలో పెట్టుబడులు వచ్చిన తొలిపక్షంగా చెపుతున్నారు. క్యాపిటల్ గూడ్స్, ఆర్థికసేవలు, ఆయిల్ గ్యాస్ కంపెనీల స్టాక్స్‌లో ఈ పెట్టుబడులున్నాయి భారీ యంత్రపరికరాల తయారీ రంగం అతిపెద్ద లబ్దిదారుగా నిలిచింది. సుమారు రూ.8032 కోట్లు కేవలం ఒక్క పక్షంరోజుల్లోనే సాధించగలిగింది. జనవరిలో 2761 కోట్లుమాత్రమేరాబట్టిన ఈ రంగం ఫిబ్రవరిలో మూడురెట్లు పెంచుకోగలిగింది. భెల్‌లో రూ.4470 కోట్ల వాటా విక్రయం కొంత ఊతం ఇచ్చిందని నిపుణులు అంచనా. ఇండో యుఎస్‌ట్రేడ్‌డీల్ పూర్తికావచ్చినతరుణంలో కేపిటల్‌గూడ్స్‌కు అటు కేంద్రంనుంచి ఇటు ఇన్వెస్టర్లనుంచి మద్దతు పెరుగుతోంది. ఇన్వెస్టర్లు ఇపుడు కేపిటల్‌గూడ్స్, టెక్స్‌టైల్స్, జెమ్స్‌అండ్‌జ్యూయెలరీ రంగాలవైపు దృష్టిపెడుతున్నట్లుకనిపిస్తోంది. ఆర్థికసేవల రంగానికి రూ.6175 కోట్లు వచ్చాయి. అదే జనవరిలో గణనీయంగా వచ్చాయి. 8592 కోట్లు విత్‌డ్రా అయిన జనవరి నెల తర్వాత ఈ రంగం ఫిబ్రవరిలో పెట్టుబడులు రాబట్టు కోగలిగింది. త్రైమాసిక ఫలితాలే ఊతం ఇచ్చాయని నిపుణులు అంచనా. ఆయిల్ అండ్ గ్యాస్ రంగంలోకూడా రూ.4678 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇక ఎఫ్‌పిఐలు 8 కీలక రంగాల్లో రూ.13,800 కోట్లు విత్‌నరడాచేసుకోగా వాటిలో ఒక్క ఐటిరంగంలోనే రూ.10వేల కోట్లవరకూ ఉంది. 2025 సంవత్సరం మొత్తం ఎఫ్‌పిఐలు రూ.75 వేలకోట్లమేర పెట్టుబడులు వెనక్కితీసుకున్నారు. ఎఐ ఆధారిత ఆటోమేషన్ పెరగడమే ఇందుకుకారణం.


# సుప్రీం తీర్పుతో బులియన్ ధరలకు రెక్కలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** అమెరికా సుప్రంకోర్టు చరిత్రాత్మక తీర్పుతో ట్రంప్ విధించిన సుంకాలన్నీ రద్దుకావడంతో బులియన్ మార్కెట్ ప్రకాశించింది. తీర్పు వెలువడిన వెనువెంటనే బులియన్ మార్కెట్‌లో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. వెండిధరలు ఐదుశాం పెరిగి ఔన్స్ ఒక్కింటికి 82.38 డాలర్లుగా నడిచింది. అలాగే బంగారం కూడా 1.41శాతం ర్యాలీ తీసింది. ఔన్స్ ఒక్కింటికి ఐదువేల డాలర్ల మార్కును అధిగమించింది. తీర్పు వెలువడిన వెంటనే గ్లోబల్ మార్కెట్లు ఒక్కసారిగా ఊపందుకున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని మేజర్ కంపెనీల సూచీలన్నీ పెరిగాయి. యూరోపియన్, ఆసియా షేర్లు కూడా ట్రేడింగ్ ప్రారంభంలోనే పెరిగాయి. స్పాట్ మార్కెట్‌లో బంగారంధరలు పదిగ్రా ములపైనా 1900 వరకూ పెరిగింది. గడచిన రెండురోజుల్లో రూ.3వేలకుపైగా పెరిగింది. శనివారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారం రూ. 1,59,280గా నడిచింది. ముందురోజుతో పోలిస్తే రూ.1910కి పెరిగింది. 22 క్యారెట్ల బం గారం ధర కూడా రూ.1750 పెరిగి రూ.1,46లక్షలకు చేరింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్‌పదిగ్రాముల బంగారం రూ.1,60,150కి చేరితే ఢిల్లీలో రూ. 1,59,430గాను ముంబయి కోల్‌కత్తా నగరాల్లో రూ.1,59,280గాను కొనసాగింది. ముంబయిలో ప్రస్తుతం కిలో వెండి గరిష్టంగా రూ.2.57 లక్షలుగా కొనసాగుతోంది. చెన్నైలో మాత్రమే రూ.2.90 లక్షలుగా ఉంది. ఢిల్లీ కోల్‌కత్తా నగరాల్లో కూడా ముంబయి ధరలే కొనసాగాయి.

# ఐదేళ్లలో ఓపెన్ ఎఐ రాబడులు 280 బిలియన్ డాలర్లు

## సంస్థ వార్షిక అంచనా..




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఓపెన్ ఎఐ సంస్థ తన రాబడులు 2030 నాటికి 280 బిలియన్ డాలర్లకు చేరుతుందని ప్రకటించింది. ఎఐ సాఫ్ట్‌వేర్ విక్రయాలు భారీ ఎత్తున పెరగడం వినియోగ దారులు, బిజినెస్ సంస్థలు కూడా ఓపెన్ ఎఐకి ప్రాధాన్యతనివ్వడంతో రాబడులు గణనీయంగా పెరుగుతాయని చెపుతున్నారు. ఓపెన్ ఎఐ సిఎఫ్ఒ సారా ఫ్రయర్ ఇటీవలే తమ కంపెనీ వార్షిక రెవెన్యూ గత ఏడాది 20 బిలియన్ డాలర్లకు చేరిందని, అంతకుముందు ఏడాది కేవలం ఆరుబిలియన్ డాలర్లు మాత్రమే ఉందని చెప్పారు. ఇతర పోటీసంస్థల తరహా లోనే ఓపెన్ ఎఐ మరిన్ని కంపెనీలకు కస్టమర్లకు సేవ లందిస్తోంది. ఎఐ సేవలకు వారిని ఆకర్షితులను చేయడంద్వారా చిప్స్ కాస్ట్, డేటా సెంటర్ల నిర్వ హణ వ్యయం, మరింత ట్యాలెంట్‌హంట్ వ్యయ భారంనుంచి అధిగమించగలుగుతున్నట్లు కూడా చెపుతోంది. ఓపెన్ ఎఐ మౌలికవనరులపై 1.4 లక్షలకోట్ల డాలర్లు వ్యయం చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇన్వెస్టర్లకు కూడా ఇదే చెపుతోంది. 2030నాటికి 600 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తామని చెపుతోంది. తొలిదశ ఫండింగ్‌రౌండ్ కూడా పూర్తిచేసుకుంది. సుమారు 100 బిలియన్ డాలర్లు సమీకరించగలిగినట్లు గ్లోబల్ ఫండింగ్ సంస్థలు చెపుతున్నాయి. కంపెనీ మొత్తం విలువలు 850 బిలియన్ డాలర్లను అధిగమించవచ్చని కూడా తెలుస్తోంది.

# ఎంఎఫ్ఎన్ హోదా ఇస్తే సుంకాలు 3.3శాతం మాత్రమే..




**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** అమెరికా సుప్రీం కోర్టు ఇచ్చినతీర్పును ఖాతరుచేయకుండా ప్లాన్ బి ఉందంటూ ప్రపంచదేశాలపై 10శాతం సుంకాలు విదించిన ట్రంప్ వైఖరితో భారత్ ఇకపై 18 శాతం కాకుండా 10శాతం మాత్రమే సుంకాలు చెల్లించేపరిస్థితి వచ్చింది. ఇప్పటికే భారత్‌కు అమెరికా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాను ఇచ్చింది. దీనివల్ల భారత్‌నుంచి వెళ్లే ఎగుమతులపై అక్కడి దిగుమతి దారులకు సుంకాలు కేవలం 2.8 నుంచి 3.3శాతం మాత్రమే భరించాల్సి వచ్చేది. ఇపుడు ట్యారిఫ్ పుణ్యమా అంటూ 25 నుంచి 100శాతం విధించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎట్టకేలకు సుప్రీం సుంకాలు చెల్లవని, రద్దుచేస్తూ తీర్పు చెప్పడంతో వెనువెంటనే ట్రంప్ మరో కార్యనిర్వాహక ఉత్తర్వును తెచ్చి ప్రపంచం మొత్తంగా 10శాతం సుంకాలు విధించారు. 24నుంచే అమలుకు వస్తాయని ప్రకటించారు. ఇపుడు సుప్రీం సుంకాల రద్దుతో రీఫండ్‌లకోసం దిగుమతి దారులు ఎగబడుతున్న తరుణంలో ట్రంప్‌నకు సుప్రీం షాక్ ఇచ్చింది. ఏప్రిల్‌నుంచే తాత్కాలిక ఇండో యుఎస్ డీల్ అమలుకు వస్తుందని కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ కూడా ప్రకటించారు. ఈక్రమంలో అప్పటివరకూ 18 శాతం సుంకాలన్న అమెరికా ఇపుడు ట్రంప్ కొత్త ఉత్తర్వులతో భారత్‌నుంచి వెళ్లే ఎగుమతులపై అక్కడ దిగుమతిదారులు 10శాతం మాత్రమే సుంకాలు చెల్లించుకోవాల్సి ఉంటుంది.

# టిసిఎస్‌తో కలిసి 100 మెగావాట్ల ఓపెన్ ఎఐ డేటా సెంటర్




**ముంబయి,ఫిబ్రవరి 21:** కృత్రిమమేథ లీడర్‌గా కొనసాగుతున్న ఓపెన్ ఎఐ టాటాగ్రూప్‌తో కలిసి కృత్రిమమేథ మౌలికవనరులను భారత్‌లో పెంచుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది. టిసిఎస్ సుమారు 100 మెగా వాట్ల డేటా సెంటర్‌ను నిర్మిస్తోంది. రానురాను ఈ సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యానికి చేరుతుంది. ఇందుకోసం 35 బిలియన్ డాలర్లు తొలుత అవసరం అవుతాయి. పూర్తయ్యేనాటికి 50 బిలియన్ డాలర్లవరకూ పెట్టుబడులు పెట్టేందుకు రెండు సంస్థలు నిర్ణయించాయి. ఓపెన్ ఎఐ, టిసిఎస్‌లు రెండూ కూడా సమీకృత ఎఐని అభివృద్ధిచేసి వాణిజ్యసంస్థల కార్యకలా పాలకు, కస్టమర్ పరిష్కారాలకు చేరువ చేసేందుకు నిర్ణయించాయి. అంతేకాకుండా ప్రస్తుతం ఏజెంటిక్ ఎఐ వ్యవస్థలను, టూల్స్ ను వృద్ధిచేస్తున్నాయి.

మానవవనరులు తక్కువగా ఉండి కొన్ని నిర్దిష్టమైన పరిశ్రమలకు ఈ సేవలు అందించేందుకు రెండుసంస్థలు నిర్ణయించాయి. ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్ మాన్ ప్రస్తుతం ఎఐ సదస్సుకోసం భారత్‌లోనే ఉన్నారు. వ్యూహాత్మకప్రాజెక్టులతోపాటు భారత సంస్థలతో జట్టుకట్టి పెట్టుబడులను కూడా కుమ్మరించేందుకు సిద్ధం అవుతోంది. ఇపుడు భారత్‌లో టిసిఎస్ ఓపెన్‌ఎఐ ఆధారిత ఆఫర్లు ప్రపంచ వ్యాప్తంగా చేరువచేయాలనిచూస్తోంది. ఎఐ శిక్షణ కార్యాచరణ భారతీయ యువతకు అందించేందుకు టాటాగ్రూప్‌పరిధిలో ముందు ఇవ్వాలనినిర్ణయించింది. ఇందుకోసం ఓపెన్ ఎఐ కూడా ఫండింగ్ సిద్ధంచేసుకుంటున్నది. తొలి విడ తలోనే 100 బిలియన్ డాలర్లు మించిపోవాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.